WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జనవరి 8, 2025 | సంపుటి - 21 | సంచిక 112 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## నేడు విశాఖకు ప్రధాని మోడీ

### నెరవేరబోతున్న రైల్వేజోన్ కల

- నేడు ప్రధాని మోడీ శంకుస్థాపన
- ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం



విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు. 2



2లో..

### నేడు విశాఖకు చేరుకోనున్న సిఎం, డిప్యూటి సిఎం



**విశాఖపట్టణం(నినాదం):** డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు. మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై




# జననాయకుడు

### పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- జననాయకుడు పోర్టల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు

*మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు.* **కుప్పం, (నినాదం):**



వివరాలు 2లో..

ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఫిర్యాదుల స్వీకరణకు 'జననాయకుడు' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు

### బీజీటీలో షమీ ఉంటే లెక్క వేరే ఉండేది

- షమీని ఆసీస్ టూర్ కు తీసుకొస్తే బాగుండేది
- బీసీసీఐపై మాజీ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం



ప్లేయర్ల ఫిట్ నెస్‌పై బీసీసీఐ వ్యవహార ధోరణిని మాజీ కోచ్ రవి శాస్త్రి కడిగిపారేశాడు. ముఖ్యంగా స్టార్ పేసర్ మహ్మద్ షమీ.. గాయం కారణంగా సుదీర్ఘంగా ▸▸తరువాయి2లో

### కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

నిర్మాత దిల్‌రాజ్‌తో కలిసి ఆస్పత్రికి రాక



హైదరాబాద్ : సినీ నటుడు అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి లోపలికి వెళ్లారు. ▸▸ 2లో

### సంక్రాంతి రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు

- రానూపోనూ బుక్ చేసుకుంటే పదిశాతం రాయితీ
- ఎపిఎస్ ఆర్టీసి ప్రకటన

**అమరావతి,(నినాదం):** సంక్రాంతి పండగ దృష్ట్యా అదనపు బస్సులు నడపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర




### వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో ఊరట



బెయిల్ పిటిషన్ విచారణ 20కి వాయిదా

**అమరావతి, (నినాదం):** ఏపీలో సంచలనం సృష్టించిన బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో కాస్త ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి పేర్నినాని వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వివరాలు 2లో..

### ఫార్ములా కార్ కేసులో ఎపిలో లింకులు

మచిలీపట్నంలో ఎసిబి సోదాలు



వివరాలు 2లో..

**అమరావతి, (నినాదం):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఏసీబీ అధికారులు ఫార్ములా ఈ రేసు కేసులో దూకుడు పెంచారు.

### 95కు చేరిన భూకంప మృతులు

భారత్‌లోనూ సరిహద్దు ప్రాంతాల్లో ప్రకంపనలు



**న్యూఢిల్లీ, (నినాదం):** నేపాల్ సరిహద్దుల్లో టిబెట్ సమీపంలో మంగళవారం ఉదయం భూకంపం సంభవించిన ఘటనలో 95 మంది మరణించారు. ▸▸తరువాయి2లో

### పడి లేస్తేనే విజయం సాధ్యం

పాలిటెక్ ఫెస్ట్‌లో మంత్రి లోకేశ్

**విజయవాడ, (నినాదం):** టెక్ ఫెస్ట్ ఇక్కడితో ఆగకూడదు.. జీవితంలో ఏదైనా సాధించడానికి ఎన్నిసార్లు పడినా లేచి నిలబడాలని మంత్రి నారా లోకేష్ తెలిపారు. క్రికెట్, కారు, బిర్యానీ తనకు నచ్చేవని అన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహంతో అద్భుతమైన ఐడియాలు ఇవాళ ఈ ఫెస్ట్‌లో చూశానన్నారు. గ్రామాల్లో కూడా అద్భుతమైన సాంకేతికత ఉందని చెప్పారు. మేడ్ ఇన్ ఇండియా అని ప్రధాని చెప్పిన మాట చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. లబ్బీపేటలోని ఎస్.ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన పాలిటెక్ ఫెస్ట్ 2024-25 కార్యక్రమంలో ▸▸తరువాయి2లో



### గిల్‌ను మూడు ఫార్మాట్లలో ఆడిస్తున్నారు

- గిల్ కంటే చాలామంది నాణ్యమైన ప్లేయర్లు ఉన్నారు
- సూర్య కుమార్‌కు చాన్స్ దొరికితే పాతుకుపోతాడు
- మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ మండిపాటు



2

ఇటీవల ఆస్ట్రేలియా పర్యటన కొంతమంది ఇండియన్ ప్లేయర్లకు చేదు అనుభవాలు మిగిల్చింది. సినియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఘోరంగా విఫలమై జట్టులో చోటును ప్రశ్నార్థకం చేసుకున్నారు. కోహ్లీ ఐదు టెస్టులు ఆడగలిగాడు కానీ, చివరి టెస్టులో రోహిత్ పై వేటు పడిపోయింది. ఇక యువ ఆటగాళ్ల విషయానికొస్తే వన్ డౌన్ బ్యాటర్ శుభమాన్ గిల్ తీవ్రంగా నిరాశపరిచాడు. మూడు టెస్టులు ఆడిన గిల్.. 18 సగటుతో కేవలం 91 పరుగులు మాత్రమే చేశాడు. అతని అత్యధిక స్కోరు కేవలం 31 మాత్రమే కావడం గమనార్హం. ఇక గిల్ లాంటి ప్లేయర్లకు చాలా అవకాశాలు ఇవ్వడంపై మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ మండిపడ్డాడు.

## పెండింగ్‌లో ఆరోగ్యశ్రీ బిల్లులు

### ఆరోగ్య ప్రదేశ్‌ను ఇప్పుడు అనారోగ్య ప్రదేశ్‌గా మార్చేశారు

- నెట్‌వర్క్ ఆస్పత్రులకు 3వేల కోట్ల బకాయిలు
- పేదవారికి వైద్యం అందకుండా చేస్తోన్న కూటమి ప్రభుత్వం
- మాజీ మంత్రి విడదల రజని తీవ్ర వ్యాఖ్యలు

**విజయవాడ, (నినాదం):** ఆరోగ్య ప్రదేశ్‌ను ఇప్పుడు అనారోగ్య ప్రదేశ్‌గా మార్చేశారని కూటమి ప్రభుత్వం పై మాజీ మంత్రి విడదల రజని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు మూడువేల కోట్ల బిల్లులు పెండిరగ్‌లో ఉన్నాయి.. నెట్‌వర్క్ హాస్పిటల్స్ వైద్యాన్ని నిలిపివేసిన పరిస్థితి నెలకొందని రజని తెలిపారు. పేద వారికి అనారోగ్యం వస్తే ఎక్కడికి వెళ్ళాలి.. ఈ ప్రభుత్వం స్పందించాలని అన్నారు.పేద వాడికి కార్పొరేట్ వైద్యం అందాలని ఆశయంతో.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకంను ప్రారంభించారని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ పరిధి పెంచాం.. ఐదు లక్షల నుండి 25 లక్షలకు ఆరోగ్యశ్రీ పరిధిని పెంచామని చెప్పారు. ఒక సీఎంకి ఏ స్థాయి వైద్యం అందుతుందో.. అదే వైద్యం పేదలకు అందాలన్నది వైఎస్ కుటుంబ లక్ష్యం అని విడదల రజని తెలిపారు. పేద వారికి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా.. గత ప్రభుత్వంలో ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించామన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను ఈరోజు అనారోగ్య వివరాలు 2లో..



### అనారోగ్యశ్రీగా ఆరోగ్య శ్రీ

ప్రజల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది షర్మిల ధ్వజం



2లో.

## విశాఖలో మోడీ సభకు భారీగా ఏర్పాట్లు



విశాఖపట్టణం(నినాదం): భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు విశాఖపట్నం సిద్ధం అవుతోంది.. ఇప్పటికే ప్రధాని మోడీ సభా ప్రాంగణాన్ని ఆధీనంలోకి తీసుకుంది.. ఇంజనీరింగ్ గ్రౌండ్ కు 2 కిలోమీటర్ల పరిధిలో స్థానిక ప్రజలకు ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేశారు.. బయట నుండి వచ్చే వ్యక్తులపై నిఘా ఉంచనున్నారు పోలీసులు.. సభా పరిసర ప్రాంతాల్లో నో ప్రయివేట్ డ్రోన్ ఫ్లై విధించారు. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణంలో 5000 మంది పోలీసులు చేరుకుంటు న్నారు. 35 మంది ఐపీఎస్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు.. ఇక, ప్రధాని మోడీ కంటే ముందుగానే విశాఖ చేరుకోనున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ప్రధాని మోడీకి స్వాగతం పలికి.. ఆ తర్వాత రోడ్‌షోలో పాల్గొనబోతున్నారు.. బుధవారం మధ్యాహ్నం 12:55 గంటలకు విశాఖ చేరుకోనున్న సీఎం చంద్రబాబు.. సాయంత్రం 4:15కి ప్రధాని మోడీకి స్వాగతం పలకనున్నారు. సాయంత్రం 4:45 నుంచి ప్రధాని మోడీతో కలిసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రోడ్‌షో..నిర్వహిస్తారు. సా.5:30 గంటల నుంచి ప్రధాని మోడీ బహిరంగసభ ఉంటుంది. అదేరోజు రాత్రి 7:30కి సీఎం చంద్రబాబు వైజాగ్ నుంచి విజయవాడ బయల్దేరనున్నారు.అలాగే మధ్యాహ్నం విశాఖకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మ.12 గంటలకు విశాఖ చేరుకోనున్నారు. చంద్రబాబుతో కలిసి.. ప్రధాని మోడీకి స్వాగతం పలకనున్న పవన్ సా.4:45 నుంచి ప్రధాని మోడీతో కలిసి రోడ్ షోలో పాల్గొనున్నారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్.. సా.5:30 గంటల నుంచి ప్రధాని మోడీ బహిరంగసభలో పాల్గొంటారు. రాత్రి 7:25 గంటలకు విశాఖ నుంచి గన్నవరం బయల్దేరి పవన్ కల్యాణ్ రానున్నారు.

## పార్ములా కార్ కేసులో ఎపిలో లింకులు



ఫార్ములా-ఈ కేసులో పలుచోట్ల ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి సోదాలు చేపట్టారు. ఈ కేసుతో ఆంధ్రప్రదేశ్‌తోనూ లింక్ ఉందని అధికారులు గుర్తించారు. దీంతో ఏసీబీ అధికారులు మంగళవారం ఏపీకి వెళ్లి సోదాలు నిర్వహించారు. పలు కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి కీలక డాంక్యుమెట్లను స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మచిలీపట్నంలో ఏస్ అర్బన్ డెవ లపర్స్ కార్యాలయంలోకి ఏసీబీ అధికారులు ప్రింటర్లు తీసుకువెళ్లారు. పలు డాక్యుమెంట్లను ఏసీబీ బృందం కాపీలు తీసుకుంటున్నారు. మొత్తం 12 మంది ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ కార్ రేస్‌కు సంబంధించి నిధులు ఏ అకౌంట్ నుంచి వచ్చాయనే అంశంపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. సిబ్బందిని అడిగి పలు వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ నుంచి వచ్చిన ఏసీబీ ఉన్నతాధికారుల బృందం తనిఖీలు చేస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఏసీబీ బృందం ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. చలమశెట్టి సునీల్‌కు చెందిన గ్రీన్కో అనుబంధ సంస్థ అని తెలంగాణ పోలీసులు చెబుతున్నారు. చలమశెట్టి సునీల్ జన్మస్థలం కృష్ణా జిల్లా మచిలీపట్నం. సునీల్ తల్లి వెంకటలక్ష్మి గతంలో బందర్ మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. తెలంగాణ నుంచి ఉదయాన్నే ఏసీబీ బృందం అధికారులు వచ్చారు. పై అధికారుల ఆదేశాల మేరకే తాము సోదాలు చేస్తున్నామని తెలంగాణ ఏసీబీ అధికారులు తెలిపారు.

## వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో ఊరట




హైకోర్టులో విచారణ వాయిదా పడిరది. తదుపరి విచారణను ఈనెల 20కి ధర్మాసనం వాయిదా వేసింది. అప్పటి వరకు తొందరపాటు చర్యలు వద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రేషన్ బియ్యం అమ్ముకున్న ఘటనలో ఏ6గా పేర్నినాని ఉండగా, ఏ1గా పేర్నినాని సతీమణి జయసుధ ఉన్నారు. గోడౌన్ మొత్తం కూడా జయసుధ పేరుమీద ఉండటంతో మొదటి నుంచి ఈ కేసులో జయసుధ ఉన్నారు. అయితే ఏ6గా పేర్ని నాని చేర్చారు పోలీసులు. ఈ విషయం తెలిసిన వెంటనే పేర్నినాని హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. నిన్న ఈ కేసుపై విచారణ జరుగగా.. నేటికి వాయిదా వేసింది హైకోర్టు. ఈరోజు మరోసారి పేర్నినాని పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. జనవరి 20 (సోమవారం) వరకు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## పడి లేస్తేనే విజయం సాధ్యం



విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన 24 స్టాల్స్‌ను లోకేష్ సందర్శించారు. ప్రతి స్టాల్ దగ్గర ప్రాజెక్టు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం.. విద్యార్థుల పరిజ్ఞానం అడిగి తెలుసుకుంటూనే వారికి సూచనలిచ్చారు. స్టాల్స్ పెట్టిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇచ్చారు. స్కిల్ డెవలప్మెంట్‌లో భాగంగా ఇలాంటి టెక్ ఫెస్ట్‌లను మరింతగా ప్రోత్సహిస్తామని మంత్రి లోకేష్ నిర్వాహకులతో చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. 2018లో అప్పటి సీఎం చంద్రబాబు ఈ టెక్ ఫెస్ట్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఒకొక్క జిల్లాకి ఒకొక్క ప్రాధాన్యత ఇచ్చాం.. రాష్ట్ర ప్రభుత్వంలోని అనేక శాఖల్లో పైలట్ ప్రాజెక్టులు చేసేలా విద్యార్థుల కోసం జీఓ తెస్తామని తెలిపారు. జీఏడీలో కచ్చితంగా టెక్నాలజీ వినియోగించేలా తాను మాట్లాడతానన్నారు. డేర్ టూ డ్రీమ్, స్ట్రైవ్ టూ అచ్చీవ్ అని చంద్రబాబు చెప్పేవారని మంత్రి లోకేష్ తెలిపారు.

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్ట్‌లను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు. రైల్వే శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. ఏళ్లుగా ఊరిస్తున్న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడిరది. విశాఖ కేంద్రంగా జోన్ కార్యాలయం నిర్మాణానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన విశాఖ కేంద్రంగా వాల్తేర్ డివిజన్ తో కూడిన జోన్ ఏర్పాటు అనేది డిమాండ్. విభజన చట్టం 13వ షెడ్యూల్లో ఇచ్చిన హామీ మేరకు 2019 ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రకటన చేసింది. ప్రస్తుతం ఉన్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో కలిపి జోన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడిరచింది. వాల్తేర్ డివిజన్ ను రెండు భాగాలుగా విభజించి విజయవాడ డివిజన్‌లో విలీనం చేయాలని.. మిగిలిన భాగాన్ని తూర్పు కోస్తా రైల్వేజోన్ పరిధిలోని రాయగడ కేంద్రం కొత్త డివిజన్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ పక్రియలో రాయగడ డివిజన్ రూపుదిద్దుకోగా వాల్తేర్ మనుగడ మీద క్లారిటీ లేదు. జోన్, డివిజన్ కొనసాగించడం ద్వారానే ఆశించిన ప్రయోజనాలు సాధ్యం అంటున్నాయి రైల్వే యూనియన్ లు. మొత్తంగా ఎట్టకేలకు రైల్వేజోన్ కల సాకారం అవుతుండగా.. ప్రధాని మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుండటం రాజకీయ వర్గాల ఆసక్తిని రెట్టింపు చేసింది. విశాఖలోని ముడసర్లోవ దగ్గర రైల్వేకు కేటాయించిన భూముల్లో జోనల్ హెడ్ క్వార్టర్ సముదాయం రూపుదిద్దుకోనుంది. ఇక్కడ రైల్వేశాఖకు 52 ఎకరాల స్థలం ఉండగా, సుమారు పదెకరాల్లో కొత్త భవనాలు వస్తాయి. 149 కోట్లతో 9 అంతస్తుల్లో భవనాలు నిర్మాణం కోసం టెండర్ల పక్రియను ప్రారంభించింది రైల్వేశాఖ. వాస్తవానికి దక్షిణ కోస్తా జోన్ పక్రియ వైసీపీ ప్రభుత్వ హయంలోనే ప్రారంభమైనప్పటికీ భూ కేటాయింపుల్లో జాప్యం జరిగిందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. ముడసర్లోవలో ప్రతిపాదించిన భూములు రిజర్వాయర్ క్యాచ్ మెంట్ ఏరియాకు దగ్గరగా వుండటం, సాగు చేసుకుంటున్న రైతుల నుంచి అభ్యతరాలు రావడం కారణం. కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత జోన్ భూములపై వున్న అడ్డంకులను తొలగించేందుకు చర్యలు చేపట్టింది.

చినగదిలి మండలం ముడసర్లోవలో 52.22 ఎకరాలు కేటాయించింది. గత ఆగస్టులో ఆ భూమిని రైల్వేకు అప్పగిస్తూ ప్రొసీడిరగ్స్ ఇచ్చింది. మ్యుటేషన్ ద్వారా రైల్వేశాఖకు భూమి ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డుల్లోనూ నమోదైంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రైల్వేజోన్ మైల్ స్టోన్ అవుతుందని ప్రభుత్వం చెబుతోంది.. రైల్వే జోన్ కోసం భూముల కేటాయింపులో జాప్యం కారణం అవ్వడం పై అధికార, విపక్షాల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. గత ఏడాది జనవరిలోనే తమ ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందని.. అదే భూముల్లో జోనల్ కార్యాలయం నిర్మాణం చేస్తూ విమర్శలు చేయడం కరెక్ట్ కాదంటోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఈ వ్యవహారం పక్కన పెడితే.. తూర్పు కోస్తా రైల్వే జోన్ లో వాల్తేర్ డివిజన్ ప్రస్థానంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# అనారోగ్యశ్రీగా ఆరోగ్య శ్రీ



**అమరావతి, (నినాదం):** పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఆరోగ్య శ్రీ అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి మానస పుత్రిక ఈ పథకమని తెలిపారు. ప్రాణాలు తీసే జబ్బొచ్చినా సంజీవని లాంటి ఆరోగ్య శ్రీ పథకాన్ని.. కూటమి సర్కార్ అనారోగ్యశ్రీగా మార్చిందని విమర్శించారు. రూ.3వేల కోట్లు బకాయిలు చెల్లించకుండా, వైద్యసేవలు నిలిచే దాకా చూడటం అంటే.. పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రనే ఇదంతా అని ఆరోపించారు. ఆరోగ్య శ్రీ పథకానికి మంగళం పాడి.. ప్రజల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. ఆరోగ్యానికి పెద్దపీట అంటూనే కత్తిపీట వేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేస్తూ.. వదిలించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకానికి బకాయిలు గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టినవి అయినా.. వాటిని చెల్లించే బాధ్యత మీ ప్రభుత్వంపైనే ఉందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు రూ.3వేల కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించి, పథకానికి ఏ లోటూ రాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# పెండింగ్‌లో ఆరోగ్యశ్రీ బిల్లులు



ప్రదేశ్‌గా మార్చేస్తున్నారని విమర్శించారు. కొవిడ్ లాంటి వ్యాధి దాడి చేసినా.. వైఎస్ జగన్ ప్రభుత్వం వెనకడుగు వేయలేదని చెప్పారు. కొవిడ్‌ను కూడా ఆరోగ్యశ్రీ పథకంలోకి తీసుకు వచ్చామన్నారు. 2014 నుండి 19 వరకు అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.5100 కోట్లు ఖర్చు చేసింది.. 2019 నుండి 24 వరకు వైసీపీ ప్రభుత్వం 13,500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నెట్ వర్క్ హాస్పిటల్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య శ్రీ నిర్వహణ కూడా థర్డ్ పార్టీకి అప్పగించాలని చూస్తున్నారు.. ప్రైవేటు ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఆరోగ్య శ్రీ ట్రస్ట్ నిర్వహణ అప్పగిస్తే పేద ప్రజలు ఎక్కడికి వెళ్ళాలని విడదల రజని ప్రశ్నించారు. నిబంధనల పేరుతో పేద ప్రజలను కార్పొరేట్ వైద్యానికి దూరం చేస్తారా..అని విడదల రజని ప్రశ్నించారు. ప్రతి పేదవాడికి ఆరోగ్య భద్రత కల్పించేది ఆరోగ్య శ్రీ పథకం.. అలాంటి ఆరోగ్య శ్రీని థర్డ్ పార్టీ ఊబిలోకి లాగవద్దని సూచించారు. ఆరోగ్య శ్రీని వ్యాపారం చేయవద్దు.. ఇలాంటి చర్యలను వైసీపీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఆరోగ్య ఆసరా ఊసే లేదన్నారు. ఉన్న మెకానిజంని పక్కన పెట్టి.. హైబ్రిడ్ మెకానిజం అని పక్క చూపులు చూడటం ఎందుకు అని విమర్శించారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యం నిధులు ఖర్చు చేస్తే.. ఇప్పటి ప్రభుత్వం ఆ బిల్లులు చెల్లించారా అని అన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడగానే.. ఆరోగ్య శ్రీ పాత బకాయిలు రూ.632 కోట్లు జగనన్న ప్రభుత్వం కట్టిందని విడదల రజని చెప్పారు.

## కుప్పం తెదేపా కార్యాలయంలో జననాయకుడు




ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం‘ అని చంద్రబాబు అన్నారు. స్వర్ణ కుప్పంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం ఐపీ తంబిగాని పల్లి, తంబి గానిపల్లి గ్రామంలో 41.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ ఫ్రూట్ విజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.105.10 కోట్ల వ్యవయంతో ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. 4800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఫ్రూట్ పల్ప్ (మామిడి, టమోటా) తయారీ ద్వారా 50 వేల మంది రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయ తీర్థ చారి.. సీఎంకు వివరించారు.అలాగే శాంతిపురం మండలం ఐపీ తంబి గానిపల్లి, తంబి గానిపల్లి గ్రామం వద్ద 40 ఎకరాలలో ఏసీఐసీ ద్వారా శ్రీజ ప్రొడ్యూసర్ కంపెనీ (పాల పొడి తయారీ)కి భూమిని కేటాయించారు. దాదాపు రూ.233 కోట్లతో 4000 మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రాజెక్టను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే లక్ష మంది మహిళా రైతుల భాగస్వామ్యంగా ఉన్నారని ముఖ్యమంత్రికి సీఈఓ తిమ్మప్ప, చైర్మన్ శ్రీదేవి వివరించారు. ఒకే రోజు 200 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల క్యాటిల్ ఫీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

కుప్పం మున్సిపాలిటీలో అర్బన్ ప్రాజెక్టుల నిర్వహణ, అధికారుల అతిథి గృహాల నిర్మాణం కోసం సమీకృత కాంప్లెక్స్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యవయంతో కమాండ్ కంట్రోల్ రూమ్ (2 అంతస్తులు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీకే పల్లి పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, కుప్పం ఏరియా అభివృద్ధిలో రోడ్డు జంక్షన్లు, వీధి దీపాలను ప్రత్యేక గ్రాంట్లతో రూ.60.20 కోట్ల అంచనా వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు. అలాగే రూ. 110.21 కోట్లతో కుప్పం నియోజకవర్గంలోని 451 డ్రైనేజీ వర్కులను, జీఎస్ హెచ్11- ఎస్‌డీపీ నిధుల ద్వారా చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

### బీజీటీలో షమీ ఉంటే

# లెక్క వేరే ఉండేది

క్రికెట్‌కు దూరంగా ఉండటం ఏంటని ప్రశ్నించాడు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఇన్నాళ్లుగా షమీతో ఏం చేస్తున్నారని అడిగాడు. నిజానికి బోర్డర్- గావస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు తోడుగా షమీ ఉంటే కథ వేరేగా ఉండేదని చాలామంది అభిప్రాయ పడ్డారు. సిరీస్ సగం ముగిసిన తర్వాత షమీని పిలిపించాలని కూడా డిమాండ్లు వెల్లువెత్తాయి. అయితే బీసీసీఐ ధోరణితో ఆటగాళ్ల పునరావాసంపై ప్రశ్నలు రేకెత్తుతున్నాయని శాస్త్రి విమర్శించాడు. ఆటగాళ్ల గాయాల అప్డేట్ పై ఇంత గోప్యం ఎందుకని, ఎప్పటికప్పుడు అప్డేట్ ఇవ్వాలని సూచించాడు. నిజానికి 2023 ప్రపంచ కప్ వన్డే ఫైనల్ తర్వాత చీలమండ గాయంతో షమీ జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఏడాది తనకు శస్త్ర చికిత్స కూడా జరిగింది. అప్పటి నుంచి షమీ కోలుకుంటూనే ఉన్నాడు. జాతీయ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందుతున్నాడు. ఇక ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అయితే ఒక అడుగు ముందుకేసి నాలుగో టెస్టు నుంచి షమీని ఆడిస్తే బాగుండేదని వ్యాఖ్యానించాడు. అప్పటికే జట్టులో బుమ్రా, సిరాజ్ ఉన్నారని వారికి తోడుగా షమీ ఆడేవాడని, రోజుకు కొన్ని ఓవర్లు చొప్పున అతడితో బౌలింగ్ వేస్తే బాగుండేదని, నితీశ్ రెడ్డి రూపంలో బ్యాకప్ పేసర్ కూడా అందుబాటులో ఉన్నాడని గుర్తు చేశాడు. ఈ సిరీస్ లో సిరాజ్ ఎంతో కష్టపడినప్పటికీ, అతనికి లక్కు కలిసి రాలేదని పేర్కొన్నాడు. అదే షమీ కూడా తోడుంటే టీమిండియాకు చాలా హెల్ప్ అయ్యుండేదని, బుమ్రా కూడా మధ్యలో గాయాల బారిన పడకుండా షమీ సలహాలు ఇచ్చేవాడని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా టీమ్ మేనేజ్మెంట్ తప్పుడు ప్రణాళికలకు మూల్యం చెల్లించుకుంది. ఐదు టెస్టుల సిరీస్ ను 1-3తో చేజార్చుకుంది. దీంతో ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది.

### గిల్‌ను మూడు ఫార్మాట్లలో ఆడిస్తున్నారు

ఇన్ని చాన్సులు ఇచ్చినా అతను సద్వినియోగం చేసుకోలేదని మండిపడ్డాడు. గిల్ ను మూడు ఫార్మాట్లలో ఆడిస్తున్నారని, అయితే అతను చాలా ఓవర్ రేటేడ్ అని శ్రీకాంత్ వ్యాఖ్యానించాడు. గిల్ కు దొరికిన అవకాశాలు మరే ఇతర ఆటగాడికి లభించినట్లయితే అద్భుతాలు చేసి ఉండేవారని అభిప్రాయ పడ్డాడు. ఉదాహరణకు సూర్య కుమార్ యాదవ్ కు ఇన్ని చాన్సెస్ దొరికినట్లయితే టెస్టుల్లో పాతుకు పోయి ఉండేవాడని పేర్కొన్నాడు. తను ఒక టెస్టు మాత్రామే ఆడాడని, ఆ తర్వాత తనను పక్కన పెట్టి లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ కు మాత్రమే పరిమితం చేశారని ఆరోపించాడు. <తాను ముందు నుంచి ఇదే విషయాన్ని చెబుతున్నానని, ఇప్పుడది ప్రూవ్ అయిందని పేర్కొన్నాడు. దేశంలో ప్రతిభ గల యువకలకు కొదువ లేదని, ఇప్పటికైనా యువ ప్లేయర్లను ప్రోత్సహించాలని సూచించాడు. మరోవైపు గిల్‌పై ప్రస్తుతమున్న సెలెక్షన్ కమిటీ చాలా నమ్మకముంచింది. గౌతం గంభీర్ కోచ్‌గా పగ్గాలు చేపట్టాకా, లిమిటెడ్ ఓవర్ల క్రికెట్లో వైస్ కెప్టెన్‌గా కూడా నియమించింది. అయితే స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడంలో గిల్ తరచూ విఫలమవుతున్నాడు. తాజా ఆసీస్ పర్యటనలో తొలిసారి వెళ్లిన యశస్వి జైస్వాల్ అదరగొట్టాడు. తనే జట్టు తరపున లీడిరగ్ స్కోరర్‌గా నిలిచాడు. అయితే గిల్ కు గతంలో ఆసీస్ లో ఆడిన అనుభవం ఉన్నప్పటికీ, ఈసారి ఉస్సూరుమనిపించాడు. తన ఆటతీరు ఇలాగే కొనసాగితే ఉద్వాసన ఖాయమని మాజీలు హెచ్చరిస్తున్నారు.

### కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

సుమారు 20 నిమిషాల పాటు ఆస్పత్రిలో ఉన్న అల్లు అర్జున్.. వైద్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడి తండ్రి భాస్కర్‌తోనూ మాట్లాడారు. మరోవైపు ఆస్పత్రి వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోదైన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని లీగల్ టీమ్ చెప్పడంతో శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల అల్లు అర్జున్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. గత నెల 4న 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు సుకుమార్ ఆర్థికసాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి, పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షల చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.

### 95కు చేరిన భూకంప మృతులు

అంతకంతకూ మృతుల సంఖ్యల పెరుగుతోంది. అలాగే భారత్‌లోని పలు ప్రాంతాలు.. బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్‌లో సైతం భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు చైనా మీడియా సంస్థ వెల్లడిరచింది. టిబెట్ రాజధాని లాసాకు దాదాపు 400 కిలోమీటర్ల దూరంలోని షిగాట్సే నగరంలోని టింగ్రి కౌంటీ వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. మంగళవారం ఉదయం ఈ ప్రాంతంలో వరుసగా పలుమార్లు భూకంపం సంభవించిందని తెలిపింది. తొలుత ఉదయం 6.35కు.. ఆ తర్వాత 7.02 గంటలకు 10 కిలోమీటర్లు లోతుగా 4.7 తీవ్రతతో భూకంపం సంభవించిందని పేర్కొంది. ఆ కొద్ది సెకన్లకే అంటే.. 7.07 గంటలకు 30 కిలోమీటర్ల లోతులో మళ్లీ భూమి మరింతగా కంపించిందని.. ఇది 4.9 తీవ్రతతో వచ్చిందని చైనా మీడియా చెప్పింది. హిమాలయ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తోంటాయని గుర్తు చేసింది. అయితే 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతతో భూకంపం ఏర్పడిరదని గుర్తు చేసింది. ఈ ఘటనలో దాదాపు 9 వేల మంది మరణించారని వివరించింది. అలాగే 22 వేల మంది గాయపడ్డారని చెప్పింది. అయితే ఈ భూకంప తీవ్రతకు లక్షలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయని గుర్తు చేసింది.

### సంక్రాంతి రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు

రోడ్డు రవాణా సంస్థ ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. తెలంగాణ సహా ఇతర రాష్ట్రాలకు బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ ఎండీ ప్రకటించారు. జనవరి 8 నుంచి మొదలు 13 వరకూ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు వెల్లడిరచారు. హైదరాబాద్ నుంచి పలు చోట్లకు 2,153 బస్సులు, బెంగళూరు నుంచి 375, విజయవాడ నుంచి 300 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు చెప్పారు. తిరుగు ప్రయాణానికి ఈ నెల 16 నుంచి 20 వరకు 3,200 ప్రత్యేక బస్సులను నడపనున్నామని ఎండీ పేర్కొన్నారు. ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలుండవని, సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తామన్నారు. ఒకేసారి రెండు వైపులా టికెట్లు బుక్ (చేసుకుంటే టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలని.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

# ప్రమాదాల నివారణపై అవగాహన





**హైదరాబాద్, జనవరి 7( నినాదం న్యూస్):** సికింద్రాబాద్ రైల్వే రక్షణ దళం, గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి సహకారంతో.. లాలాపేట్ తార్నాక రైల్వే బ్రిడ్జ్ వద్ద ఆపరేషన్ సమ్మక్క, రాక్ష దాడులు, మరియు రైల్వే ట్రాక్‌లో జరిగే ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు రైల్వే భద్రతపై అవగాహన కల్పించడం మరియు ప్రమాదాలను నివారించడంపై దృష్టి సారించింది. కార్యక్రమం ప్రధాన అంశాలు: ప్రయాణికులను సంబంధించి మరియు ప్రజలను చలనం లో ఉన్న రైళ్లలో ఎక్కడం లేదా దిగడం వంటి ప్రాణాంతక పద్ధతుల ప్రమాదాలపై అవగాహన కల్పించారు. రైల్వే ట్రాక్‌పై అనధికార ప్రవేశం మానేయమని, మరియు భద్రత కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల ఉపయోగించాల్సిందిగా సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా రైల్వే భద్రతా సమస్యల కోసం 139 టోల్-ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే భద్రతకు సంబంధించిన బాధ్యతను అందరూ పంచుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ, ప్రయాణికులందరూ భద్రంగా ప్రయాణం చేయడం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ప్రయాణికుల భద్రతపై అవగాహన పెంపొందించడానికి రైల్వే రక్షణ దళం తీసుకున్న మరొక ముఖ్యమైన అడుగు. రైల్వే ప్రయాణం మరింత భద్రంగా మారడానికి ఈ కార్యక్రమం సహాయపడుతుందని నమ్మకంగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ ఇన్స్పెక్టర్ సరస్వత్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యుకో బ్యాంక్ సన్‌సిటీ బండ్లగూడ జాగీర్‌లో 91వ శాఖ ప్రారంభం




**హైదరాబాద్, జనవరి 7( నినాదం న్యూస్):** ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన యుకో బ్యాంక్ తన 83వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జనవరి 7వ తేదీ 2025 న సన్‌సిటీ బండ్లగూడ జాగీర్‌లో నూతన శాఖను ప్రారంభించింది. ఈ శాఖను ఆర్థిక మంత్రిత్వ శాఖ డిఎఫ్ఎస్ కార్యదర్శి ఎం.నాగరాజు, ఐఏఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యుకో బ్యాంక్ ఎండీ, సీఈఓ అశ్విని కుమార్, హైదరాబాద్ జోన్ జోనల్ మేనేజర్ ఎన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. హైదరాబాద్ జోన్‌లో ఇది 91వ శాఖ అని, వేగంగా అభివృద్ధి చెందుతున్న సన్‌సిటీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించడానికి ఈ శాఖను ప్రారంభించామని తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా హైదర్షాకోట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆహార పదార్థాలు మరియు వైర్‌లెస్ మైక్ సిస్టమ్ పరికరాలను విరాళంగా అందజేసినట్లు వెల్లడించారు. బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా హెల్త్ చెకప్ మరియు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బ్యాంక్ కస్టమర్లు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# చైనా మాంజా షాప్‌లపై టాస్క్‌ఫోర్స్ దాడులు



**నిజామాబాద్ (ప్రతినిధి, జనవరి 7 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చైనా మాంజా అక్రమ విక్రయాలపై టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు వరుస దాడులు కొనసాగుతున్నాయి. స్థానిక పోలీసులు చూసి చూడనట్లు ఉండటంతో ప్రజలు, పక్షుల ప్రాణాలతో చెలగాటమాడే చైనా మాంజా విక్రయాలు జిల్లా కేంద్రంలో బహిరంగంగా సాగుతుంది. నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధూశర్మ ఆదేశాల మేరకు సీసీఎస్, టాస్క్ ఫోర్ ఏసీపీ నాగేంద్ర చారి, టాస్క్ ఫోర్స్ సిఐ అంజయ్య అధ్వర్యంలో రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు కైట్ షాపులపై మంగళవారం సాయంత్రం పోలీస్ సిబ్బంది దాడి చేశారు. చైనా మాంజాను విక్రయిస్తున్న అజం రోడ్డుకు చెందిన ఎండి ఆర్షిఫ్, మాలపల్లికి చెందిన ఎండి హైమద్ ఆలీలను అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుండి రూ.15 వేల విలువైన చైనా మాంజా బబిన్ లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మాంజాను రెండవ టౌన్ పోలీసులకు తదుపరి చర్యలకు అప్పగించారు.

# రైతులు ఆరబెట్టిన పసుపునే మార్కెట్‌కు తీసుకురావాలి

- పసుపు రైతుల అవగాహన ప్రచారయాత్రను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 7 (నినాదం న్యూస్):** పసుపు రైతులు మార్కెట్ యార్డ్ కి ఆరబెట్టిన పసుపును మాత్రమే తీసుకు వచ్చి సహకరించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. పసుపును పూర్తిగా ఎండ బెట్టిన తర్వాతే మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చేలా పసుపు రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించే ప్రచార యాత్రను ప్రారంభించారు. మంగళవారం నిజామాబాద్ నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పసుపు రైతులకు అవగాహన ప్రచార యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రచార యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ.. పసుపు రైతులకు అవగాహన కల్పించేందుకు ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలో రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ ప్రచార యాత్ర వాహనాలు బయలుదేరుతున్నాయి. పచ్చి పసుపు మార్కెట్ యార్డ్ కు తీసుకు రావడం వల్ల సరియైన మద్దతు ధర రైతు నష్టపోయే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. పూర్తిస్థాయిలో సుమారు 15 రోజులు ఆరబెట్టిన తర్వాత పసుపును మార్కెట్ యార్డ్ కు తీసుకు రావడంతో రైతులు అధిక లాభం పొందే అవకాశం ఉందన్నారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ గత పాలకుల హయాంలో పూర్తిగా నిర్వీర్యమైందని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి చైర్మన్ ముప్పాగంగారెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడిసిఎంఎస్ చైర్మన్ బాదావత్ తారాచంద్ నాయక్, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కమలేష్ కిషోర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.మహేష్, మ్యాదర్ శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, మునిపల్లి సాయి రెడ్డి, నర్సగౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపరింటెండెంట్ లాబానం, సిబ్బంది శంకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


बैंक ऑफ़ इंडिया Bank of India BOI

**రికవరీ శాఖ**
10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004, ఫోన్: 8004265659
ఇ-మెయిల్: assetrecovery.telangana@bankofindia.co.in

## SARFAESI యాక్ట్, 2002 & అందులో ఏర్పడిన రూల్స్ క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన

SARFAESI యాక్ట్, 2002 మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద అమ్మకం యొక్క అన్ని అధికారాములను వినియోగించుకొనుచూ మరియు అమ్మకపు యొక్క ఈ నోటీసును జారీ చేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు పూర్తి అధికారములను కలిగి ఉన్నారు. ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీతలు/హామీదారులు/ తనఖాదారులుకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని సెక్యూర్డ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకొని క్రింద తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన దిగువ తెలిపినట్లు బకాయిల వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను **'ఏది ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో మరియు అక్కడ ఏదైతే ఎలా ఉందో అది అలానే'** పద్ధతిపై 27-01-2025న ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

1.ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును/ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీల వారి వ్యయ ప్రయాసల మేరకు లేదా ఇందుకు సంబంధించి ఏదేని థర్డ్ పార్టీతో సాధారణ ప్రజలు/ఆసక్తి గల కొనుగోలుదారులు లావాదేవీలు జరుపుట/ఏదేని వ్యవహరించుట కొరకు బ్యాంక్ వారు బాధ్యులుకారు/బాధ్యత వహించరు/జవాబుదారి కూడా కారు. 3) ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము+ వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను). 4) బ్యాంకుకు తెలియనందున ఏదైన ఎస్ఆర్‌ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే బాధ్యత వహించవలెను. 5) బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తిపన్ను, విద్యుత్, నీరు, సంక్షేమ సంఘం నిర్వహణ బకాయిలు లేదా మరేదైనా ఇతర బకాయిలు మొదలైన ఆస్తిపై ఏదైనా చట్టబద్ధమైన/ప్రభుత్వం/మునిసిపాలిటీ క్లెయిమ్‌ల గురించి కాగోరు బిడ్డర్లు తమంతట తాము తనిఖీ చేసుకుని మరియు సంతృప్తి చెందవలెను. 6) ఇ-వేలం ఆస్తి/లకు సంబంధించి భవిష్యత్తులో ఏవైనా వ్యాజ్యాలు తలెత్తితే, వేలం అటువంటి వ్యాజ్యం యొక్క ఫలితానికి లోబడి ఉంటుందని కాగోరు బిడ్డర్లు గమనించాలి. 7. బిడ్‌ను సమర్పించే ముందు కాగోరు బిడ్డర్లు సరైన/స్వతంత్ర శ్రద్ధ వహించాలి.

**అమ్మకం తేది మరియు సమయం: 27-01-2025 న సమయం: ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు. (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు బహుళ పొడిగింపులతో)**

| క్ర.సం | రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు రావల్సిన బకాయి మొత్తములు |
|---|---|
| 1 | **బ్రాంచ్: బాలానగర్:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు:- 1. శ్రీమతి. మహంకాళి కళ్యాణి అలియాస్ లింగాల కళ్యాణి (రుణగ్రహీత), నెం.డి.నెం.43, బ్లాక్ నెం.2, డిబిఆర్ మిల్స్, మోతీ నగర్ కాలనీ, సికింద్రాబాద్, తెలంగాణ-500080. మరియు: ఫ్లాట్ నెం.202 మరియు 203, సాయి కార్తీక్ ప్యాలెస్, ప్లాట్ నెం. 104 మరియు 105, సై.నెం.277, శ్రీ కాలనీ, రామకృష్ణాపురం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. 2. శ్రీ లింగాల నర్సింగ్ రావు (రుణగ్రహీత-తనఖా), నెం.డి.నెం.43, బ్లాక్ నెం.2, డిబిఆర్ మిల్స్, మోతీ నగర్ కాలనీ, సికింద్రాబాద్, తెలంగాణ 500080. మరియు: ఫ్లాట్ నం.202 మరియు 203, సాయి కార్తీక్ ప్యాలెస్, ప్లాట్ నెం. 104 మరియు 105, సై.నెం.277, శ్రీ కాలనీ, రామకృష్ణాపురం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా. **బకాయి మొత్తం: రూ.10,42,568.90** + 28.09.2023 నుండి నెలవారీ వాయిదాలతో 9.45% వంతున వడ్డీ మరియు టాప్ అప్ లోన్ **రూ.14,58,696.04** + 28.09.2023 నుండి నెలవారీ వాయిదాలతో 9.95% వంతున వడ్డీ మొత్తం కలుపుకొని **రూ.25,01,264.94** మరియు వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 17-12-2023,** స్వాధీనత నోటీసు తేదీ: 20-02-2024 |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మండలం పరిధిలోని రామకృష్ణాపురం, శ్రీ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం.277 క్రింద ప్లాట్ నెం.లు 104 & 105లలోని 37-123/1 పై నిర్మించబడి ఉండి 40.00 చ.గ.లు లేదా 33.44 చ.మీ.ల విస్తీర్ణము గల (410.00 చ.గ.లలోనిది) అవిభాజ్య వాటాతో 856 చ.అ.ల విస్తీర్ణము గల ప్లింత్ ఏరియాతో మున్సిపల్ నెం. 37- 104/4/ఎస్202లో "సాయి కార్తీక్ ప్యాలెస్" రెండవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం.లు 202 & 203 (పూర్వపు ఫ్లాట్ నెం.2 & 3) యొక్క పోర్షన్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.204 (పూర్వపు ఫ్లాట్ నెం.4), దక్షిణం: కారిడార్, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం, ఎస్ఆర్‌ఓ మల్కాజిగిరి సమక్షములో డాక్యుమెంట్ నం.613/2017 తేది: 09.02.2017. ఆస్తి ఐడి: BKID000864000004, గూగుల్ పిన్: 17.480722, 78.536889. |
| | **స్వాధీనత రకము: భౌతికముగా, రిజర్వు ధర: రూ. 27,93,000/-, బయానా: రూ. 2,79,300/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-** |
| 2 | **బ్రాంచ్: బంజారా హిల్స్:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు: 1. శ్రీ మహ్మద్ అఫ్సర్, ఇంటి నెం.2-28/బి, కోమటి కొండాపూర్ గ్రామం, గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర, ఇబ్రహీంపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ-505450. మరియు: ఫ్లాట్ నెం. 101, మొదటి అంతస్తు, సంజన ఇంటర్ లేకెన్, బ్లాక్-5, సర్వే నెం.8, 8/ఎ & 8/ఎ, దూలపల్లి గ్రామం, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-500014. **బకాయి మొత్తం: రూ.16,85,002.82** + 30.04.2023 నుండి నెలవారీ వాయిదాల వంతున వర్తించే వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 01.06.2023, స్వాధీనత నోటీసు తేదీ: 17-10-2023** |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** తెలంగాణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, దూలపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 8, 8/ఎ & 8/ లలోని కామన్ ఏరియా & ఒక కార్ పార్కింగ్ (అందులో ఫ్లాట్ కార్పెట్ ఏరియా 637.55 చ.అ.లు, కామన్ ఏరియా & ఒక కార్ పార్కింగ్ ఏరియా 318.50 చ.అ.లు మొత్తం 956 చ.అ.లు) తో కలుపుకొని 956 చ.అ.ల సూపర్ బిల్ట్‌అప్ ఏరియాతో 38.407 చ.అ.లు (768.15 చ.గ.లలోనిది) విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో బ్లాక్-5, "సంజన ఇంటర్ లేకెన్", (మొదటి అంతస్తు)లోని సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ నం.101 యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: కారిడార్ & ఫ్లాట్ నం.102, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఫ్లాట్ నెం.103, దక్షిణం: ఖాళీ ప్రదేశం. డాక్యుమెంట్ నెం. & తేదీ: 13920/2018 తేదీ 16.10.2018. ఎస్ఆర్‌ఓ పేరు: మేడ్చల్ మల్కాజిగిరి. ఆస్తి ఐడి: BKID000863900007 గూగుల్ పిన్: 17.551557, 78.469609. |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 32,57,000/-, బయానా: రూ. 3,25,700/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-** |
| 3 | **బ్రాంచ్: దిల్‌సుఖ్‌నగర్:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు:- శ్రీ దిండిగల పురుషోత్తం, తండ్రి డి.నర్సయ్య, 1-7-659/ఎ/7/1/బి, రామ్‌నగర్, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500060. మరియు: డి.నెం. 5-30/3, ప్లాట్ నెం.20, సర్వే నెం.430, గండం వరిగూడెం గ్రామం, నల్గొండ టౌన్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508004. శ్రీమతి సరిత గౌరిశెట్టి - హామీదారు భర్త జి.మహేష్, ఫ్లాట్ నం.104, ఎంఐజి- 281, మహావీర్ టవర్స్, రోడ్ నెం.4, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **బకాయి మొత్తం: రూ.1,02,18,837/-** + నెలవారీ వాయిదాల వంతున సాలుకు 9.55% వంతున 28-10-2023 నుండి ఛార్జ్ చేయని వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 30-10-2023, స్వాధీనత నోటీసు తేదీ: 05-01-2024.** |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ మరియు సబ్ జిల్లా నల్గొండ అధికార పరిధి క్రింద నల్గొండ సిటీ మున్సిపాలిటీ పరిధిలోని నల్గొండ జిల్లా, నల్గొండ టౌన్, గందం వారిగూడెం గ్రామం వద్ద ఉన్న ఆర్‌సిసి రూఫ్‌తో 1656.00 చ.అ.లు. కలిగి ఉండి, 322.22 చ.గజాలు (లేదా 277.76 చ.మీ.లు) విస్తీర్ణము సర్వే నెం.20లోని ప్లాట్ నెం.20లో డి.నెం: 5-30/3 గల నివాస ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల ప్లాట్లు, తూర్పు: ఎన్. మణెమ్మ ప్లాట్, పడమర: 20' వెడల్పు రోడ్డు, డాక్యుమెంట్ నెం. & తేదీ: 14500/2020 తేదీ 17.08.2020, ఎస్ఆర్‌ఓ పేరు: నల్గొండ. ఆస్తి ఐడి: BKID000864300002 గూగుల్ పిన్: 17.032809, 79.293258. |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 79,45,000/-, బయానా: రూ. 7,94,500/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 4 | **బ్రాంచ్: ఫిల్మ్‌నగర్:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు: శ్రీ ఆడెపు వరుణ్ కుమార్, తండ్రి ఆడెపు రాజారాం, ఇం.నెం. 17-3-7/1, బీరన్నకుంట, వాటర్ ట్యాంక్ దగ్గర, కరీమాబాద్, వరంగల్ జిల్లా, తెలంగాణ-506002. శ్రీ ఆడెపు వరుణ్ కుమార్, ఇం.నెం. 4-90/3/6 (పిటిఐ నెం. 1227111050), ప్లాట్ నెం.93 పార్ట్, ప్రశాంత్ నగర్, ఎస్.వి.జెంట్స్ టైలర్ పక్కన, నాగారం గ్రామం & మున్సిపాలిటీ, కీసర మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-500083. శ్రీ ఆడెపు వరుణ్ కుమార్, ఫ్లాట్ నెం. 32సి, సర్వే నెం.80, శారద కాలనీ, గాజులరామారం, హైదరాబాద్, తెలంగాణ-500055. బకాయి మొత్తం: **రూ.71,24,378.90** + 10.03.2024 నుండి నెలవారీ వాయిదాలతో 8.60% వంతున వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 10-04-2024, స్వాధీనత నోటీసు తేదీ: 24-06-2024** |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసరం మండలం, నాగారం గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్న సర్వే నెం.లు 38, 39, 89 మరియు 90లో గ్రౌండ్ ఫ్లోర్‌లో 800.00 చ.అ.ల ఆర్‌సిసి కట్టుబడి ప్రదేశముతో 132.00 చ.గజాలు లేదా 110.35 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.93 భాగంలో నివాస గృహం నెం.4-90/3/6, (పిటిఐఎన్ 122711050) యావదాస్తి. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.92, దక్షిణం: ప్లాట్ నెం. 93 భాగం, తూర్పు: ప్లాట్ నెం.94, పడమర: 25' వెడల్పు రోడ్డు. సేల్ డీడ్ నెం: 8805/2023 తేదీ 05.08.2023, ఎంఓడి నం. 8806/2023 తేదీ 05.08.2023, ఎస్ఆర్‌ఓ పేరు: కీసర. ఆస్తి ఐడి: BKID000866000010 గూగుల్ పిన్: 17.491146, 78.613462. |
| | **స్వాధీనత రకము: భౌతికముగా, రిజర్వు ధర: రూ. 70,71,000/-, బయానా: రూ. 7,07,100/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 5 | **బ్రాంచ్: ఫిల్మ్‌నగర్:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు:- శ్రీ అవినాష్ పసుమర్తి, ఫ్లాట్ నం.102, 1వ అంతస్తు, ఆపిల్ రిడ్జ్ అపార్ట్‌మెంట్, జెఎన్‌టియు వెల్ఫేర్ సొసైటీ కాలనీ, ఎదురుగా. ధామమ్ ఇన్‌ఫ్రా, మియాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, పిన్: 500049. శ్రీమతి ప్రియాంక పసుమర్తి, ఫ్లాట్ నం.102, 1వ అంతస్తు, యాపిల్ రిడ్జ్ అపార్ట్‌మెంట్, జెఎన్‌టియు వెల్ఫేర్ సొసైటీ కాలనీ, ఎదురుగా. ధామమ్ ఇన్‌ఫ్రా, మియాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, పిన్: 500049. బకాయి మొత్తం: **రూ.43,82,524.96/-** + 15.04.2024 నుండి నెలవారీ వాయిదాలతో 9.00% వంతున వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 16.04.2024, స్వాధీనత నోటీసు తేదీ: 24-06-2024.** |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి శ్రీ అవినాష్ పసుమర్తి మరియు శ్రీమతి ప్రియాంక పసుమర్తి యాజమాన్యంలో ఉండి తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్, మియాపూర్ గ్రామం, జెఎన్‌టియు వెల్ఫేర్ సొసైటీ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 44/1లోని ప్లాట్ నెం.లు 15, 16 & 17లలో నిర్మించబడి ఉండి 51.77 చ.గ.లు (866.66 చ.గ.లలోనిది) విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు ఒక కార్ పార్కింగ్ మరియు 1257.50 చ.అ.ల (కామన్ ఏరియాతో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో "యాపిల్ రిడ్జ్"లోని 1వ అంతస్తులో నివాస ఫ్లాట్ నెం. 102 యావదాస్తి. సరిహద్దులు: మొత్తం భూమి యొక్క సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.5, 6, 7, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.14, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ నెం.102 సరిహద్దులు (మొదటి అంతస్తు): ఉత్తరం: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం/ స్టెయిర్‌కేస్ & ఫ్లాట్ నం.101, పడమర: ఖాళీ ప్రదేశం/లిఫ్ట్ & ఫ్లాట్ నెం.103. డాక్యుమెంట్ నెం. & తేదీ: 18891/2019 & తేదీ 17.10.2019, ఎంఓడి డాక్యుమెంట్ నెం. 20552/2022, తేదీ 09.12.2022, ఎస్ఆర్‌ఓ పేరు: కుత్బుల్లాపూర్. ఆస్తి ఐడి: BKID000866000009 గూగుల్ పిన్: 17.493083, 78.361417. |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 90,39,000/-, బయానా: రూ. 9,03,900/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 6 | **బ్రాంచ్: సంజీవ రెడ్డి నగర్:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు:- (1) రాములు అవుల (దరఖాస్తుదారుడు), (2) లోహిత్ అవుల (సహ-దరఖాస్తుదారుడు), చిరునామా: ప్లాట్ నెం.3, సర్వే నెం.204 మరియు 205, వార్డు నెం.4, బ్లాక్ నెం.9, డాక్టర్స్ కాలనీకి ఆనుకుని ఉండి, ప్రియదర్శిని కాలనీ ఫేజ్-1, బాగ్ హయత్‌నగర్ గ్రామం మరియు మండలం, ఎల్.బి. నగర్ సర్కిల్, జిహెచ్‌ఎంసి, రంగా రెడ్డి జిల్లా, తెలంగాణ- 501505. **బకాయి మొత్తం: రూ.2824910.40** + 29-04-2024 నుండి నెలవారీ వాయిదాలతో 8.90% వంతున వడ్డీ + బ్యాంక్ మంజూరు చేసిన వివిధ క్రెడిట్ పరిమితికి సంబంధించి వ్యయాలు, ఖర్చులు. **డిమాండ్ నోటీసు తేదీ: 04-05-2024, స్వాధీనత నోటీసు తేది: 15-07-2024.** |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** శ్రీ ఆవుల రాములు పేరున ఉండి తెలంగాణ, ఎస్ఆర్‌ఓ హైదరాబాద్ ఈస్ట్, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి ఎల్‌బి నగర్ సర్కిల్, బాగ్ హయత్‌నగర్ గ్రామం మరియు మండలం, ప్రియదర్శిని కాలనీ ఫేజ్-1, డాక్టర్స్ కాలనీకు ఆనుకొని ఉన్న వార్డ నెం.4 మరియు బ్లాక్ నెం.9, సర్వే నెం. 204 మరియు 205 లలోని 1200 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 141.30 చ.మీ.లకు సమానమైన లేదా 169 చ.గ.ల విస్తీర్ణములో వరుసగా 133 చ.గ.లు లేదా 36 చ.గ.లు విస్తీర్ణము గల ప్లాట్ నెం.3 (దక్షిణ భాగం) మరియు ప్లాట్ నెం.3 (ఉత్తర భాగం దక్షిణం వైపు) గల భూమి & భవనము. సరిహద్దులు: సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.3 (ఉత్తర భాగము ఉత్తరం వైపు), దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 30' రోడ్. డాక్యుమెంట్ నెం. & తేదీ: 5750/2016 తేది: 07.07.2016 & 9667/2016 తేది: 02-11-2016, ఎస్ఆర్‌ఓ పేరు: హైదరాబాద్ (ఈస్ట్). ఆస్తి ఐడి: BKID000863700004 గూగుల్ పిన్: 17.335767, 78.611587. |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. .94,66,000/-, బయానా: రూ. 9,46,600/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 7 | **బ్రాంచ్: హబ్సిగూడ:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు:- ఖలాద్ మహమ్మద్, నివాసం: ఇం.నెం. 9-8-110/సి/17, ఛాంకోటా, చోటా బజార్, గోల్కొండ, హైదరాబాద్-500008. మరియు: నివాసం: ఇం.నెం.9-10-66, బడా బజార్ రోడ్, నీమ్ బౌలి, బంజారా దర్వాజా, గోల్కొండ ఫోర్ట్, హైదరాబాద్-500008. హామీదారు: శ్రీ తహసీన్ మహమ్మద్, నివాసం: ఇం.నెం. 9-8-110/సి/17, ఛాంకోట, అహ్మద్ సర్వీసింగ్ సెంటర్, గోల్కొండ ఫోర్ట్, గోల్కొండ, హైదరాబాద్-500008. **బకాయి మొత్తం: రూ.50,91,751.76** + 30-04-2023 నుండి నెలవారీ వాయిదాలతో వర్తించు ఆర్‌ఓఐ వంతున చార్జ్ చేయని వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 03-05-2023, స్వాధీనత నోటీసు తేదీ: 10-08-2023.** |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** శ్రీ మహమ్మద్ ఖలాద్ పేరున ఉండి హైదరాబాద్, గోల్కొండ ఫోర్ట్, బంజారి దర్వాజ, నీమ్ బౌలి వద్ద ఉన్న 108 చ.గ.లు లేదా 90.28 చ.గ.ల విస్తీర్ణము గల మునిసిపల్ నెం.9-10-66ని కలిగి ఉన్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: అజీజ్ మియాన్ యొక్క ఇంటి నం.9-10-67, దక్షిణం: ఇల్లు నం.9-10-65, తూర్పు: రోడ్, పడమర: అజీజ్ మియాన్ యొక్క ఇంటి నెం.9-10-67. సేల్ డీడ్ డాక్యుమెంట్ నం: 3678/2019 తేదీ: 12.06.2019, ఎస్ఆర్‌ఓ: గోల్కొండ. ఎంఓడి డాక్యుమెంట్ నెం: 290/2020 తేదీ 19.11.2019, ఎస్ఆర్‌ఓ: గోల్కొండ. ఆస్తి ఐడి: BKID000571700003 గూగుల్ పిన్: 17.390750 78.400583. |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 41,65,000/-, బయానా: రూ. 4,16,500/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-** |
| 8 | **బ్రాంచ్: హబ్సిగూడ:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు:- శ్రీ శివ కుమార్, తండ్రి రామ్ కుమార్, ఇం.నెం. 15-7-426, ఎన్ఎస్‌పిఎస్ కాంప్లెక్స్, పోస్టాఫీసు దగ్గర, బేగంబజార్, హైదరాబాద్, తెలంగాణ- 500012. ఫోన్ నెం. 9295450829. మరియు: ఇం.నెం. 14-6-384, ఘన్స్ మండి, చుడీ బజార్, హైదరాబాద్, తెలంగాణ-500012. శ్రీమతి సీమా గెహ్లోట్, భర్త శివ కుమార్, ఇం.నెం. 15-7-426, ఎన్ఎస్‌పిఎస్ కాంప్లెక్స్, పోస్టాఫీసు దగ్గర, బేగంబజార్, హైదరాబాద్, తెలంగాణ-500012. మరియు: ఇం.నెం. 14-6-384, ఘన్స్ మండి, చుడీ బజార్, హైదరాబాద్, తెలంగాణ-500012. మెస్సర్స్ మనీష్ ట్రేడర్స్, ప్రొప్రైటర్ శ్రీ శివ కుమార్, ఇం.నెం. 15-7-426, ఎన్ఎస్‌పిఎస్ కాంప్లెక్స్, పోస్టాఫీసు దగ్గర, బేగంబజార్, హైదరాబాద్, తెలంగాణ-500012. మరియు: మెస్సర్స్ మనీష్ ట్రేడర్స్, హామీదారు: శ్రీమతి సీమా గెహ్లోట్, ఇం.నెం. 15-7-426, ఎన్ఎస్‌పిఎస్ కాంప్లెక్స్, పోస్టాఫీసు దగ్గర, బేగంబజార్, హైదరాబాద్, తెలంగాణ-500012. **బకాయి మొత్తం: రూ.20,97,454.55** + 21-10-2023 నుండి నెలవారీ వాయిదాలతో వర్తించు ఆర్‌ఓఐ వంతున వడ్డీ + వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 21-05-2024, స్వాధీనత నోటీసు తేదీ: 07-08-2024** |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** హైదరాబాద్-టిఎస్, చుడీ బజార్, ఘన్స్ మండి వద్ద ఉన్న మునిసిపల్ నెం. 14-6-384లో ఉన్న మొత్తం 550.00 చదరపు అడుగుల విస్తీర్ణంతో పాటుగా 40.00 చదరపు గజాలు భూమి యొక్క అవిభాజ్య వాటాతో పాటుగా నిర్మించబడిన ఇంటి మొదటి అంతస్తు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం (లేన్), దక్షిణం: ఇం.నెం.14-6-234, తూర్పు: ఇం.నెం.14-6-385, పడమర: ఇం.నెం.14-6-235 మరియు హైదరాబాద్-టిఎస్, చుడీ బజార్, ఘన్స్ మండీ వద్ద మునిసిపల్ నెం. 14-6-384తో 40.00 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు 550.00 చ.అ.ల విస్తీర్ణము గల కట్టుబడి ప్రదేశముతో ఇంటి గ్రౌండ్ ఫ్లోర్ యావదాస్తి. మరియు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం (లేన్), దక్షిణం: ఇం.నెం. 14-6-234, తూర్పు: ఇం.నెం.14-6-385, పడమర: ఇం.నెం. 14-6-235. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4006/2016 తేదీ: 16.07.2016, ఎస్ఆర్‌ఓ: చార్మినార్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4007/2016 తేదీ: 16.07.2016, ఎస్ఆర్‌ఓ: చార్మినార్ డాక్యుమెంట్ నం: 6583/2016, ఎస్ఆర్‌ఓ: చార్మినార్, ఎంఓడి డాక్యుమెంట్ నం: 939/2017, ఎస్ఆర్‌ఓ: చార్మినార్. ఆస్తి ఐడి: BKID000571700004 గూగుల్ పిన్: 17.447320, 78.444791. |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 43,37,000/-, బయానా: రూ.4,33,700/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-** |
| 9 | **బ్రాంచ్: హబ్సిగూడ:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు:- శ్రీ కొప్పిశెట్టి కళ్యాణ్, తండ్రి కె. కొండల్ రావు, ఇం.నెం. 7-1-302/17, ఫ్లాట్ నెం. జి-1, యోషిత రెసిడెన్సీ, దాసారం బస్తీ, బహ్లూఖన్‌గూడ, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038, ఫోన్ నెం. 9703642679. **బకాయి మొత్తం: రూ.20,86,292.48** + 31.05.2021 నుండి నెలవారీ వాయిదాలతో వర్తించు % వంతున వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 21-05-2024, స్వాధీనత నోటీసు తేది: 07-08-2024.** |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఎస్ఆర్ నగర్ పరిధిలోని హైదరాబాద్, బహ్లూల్‌ఖాన్‌గూడ, దాసరం బస్తీ వద్ద ఉన్న సర్వే నెం.146 లో భాగముగా ఏర్పడి ఉండి మున్సిపల్ నెం. 7-1-302/17 గల ఆవరణములోని 150.00 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 1 చ.గ.ము విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 100 చ.అ.ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) విస్తీర్ణము గల కాంప్లెక్స్ భవనములో ఫ్లాట్ నెం. జి-1గా కేటాయించబడి ఉండి, సెల్లార్‌లోని కార్ పార్కింగ్‌తో పాటు 18.5 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 685 చ.అ.ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) విస్తీర్ణము గల విడి మున్సిపల్ నెం.7-1-302/17/జి-1 గల "యోషిత రెసిడెన్సీ" అని పిలవబడే భవనము కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో నివాస ఫ్లాట్ నెం. జి1 కలిగిన ఆస్తి యావత్తు. **ఫ్లాట్ జి-1 సరిహద్దులు:** ఉత్తరం: స్టెయిర్‌కేస్ & ఫ్లాట్ నెం. జి-2, దక్షిణం: పొరుగువారి ఇంటి నెం 7-1-302/18 (ఖాళీ ప్రదేశం), తూర్పు: ఖాళీ ప్రదేశం (లేన్ వైపు), పడమర: ఖాళీ ప్రదేశం (లేన్ వైపు). **ఫ్లాట్ నెం జి-1గా కేటాయించబడిన కార్ పార్కింగ్ యొక్క సరిహద్దులు:** ఉత్తరం: వాచ్‌మన్ గది, దక్షిణం: డ్రైవ్‌వే, తూర్పు: స్టెయిర్‌కేస్, పడమర: లేన్. మొత్తం భూమి యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం.7-1-302/18 (పాతది) కొత్త నం.7-1-302/16, దక్షిణం: ఇంటి నెం.7-1-302/20 (పాత) కొత్త నెం.7-1-302/18, తూర్పు: లేన్, పడమర: లేన్. సేల్ డీడ్ డాక్యుమెంట్ నం: 3202/2016 తేదీ: 24.06.2016, ఎస్ఆర్‌ఓ బంజారా హిల్స్. ఎంఓడి డాక్యుమెంట్ నం: 1425/2016 తేదీ 19-07-2016, ఎస్ఆర్‌ఓ: ఎస్ఆర్ నగర్. ఆస్తి ఐడి: BKID000571700005 గూగుల్ పిన్: 17.373694,78.466500. |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 27,82,000/-, బయానా: రూ.2,78,200/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-** |
| 10 | **బ్రాంచ్: కెపిహెచ్‌బి కాలనీ:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు:- శ్రీ రెడ్డి వెంకటి (రుణగ్రహీత-తనఖాదారు), ఇం.నెం. 3-1-16, గాంధీ బొమ్మ సెంటర్, మణుగూరు, ఖమ్మం, తెలంగాణ-507117. మరియు: ఇం.నెం. 1163/ఇడబ్ల్యుఎస్, ఫేజ్-1 & 2, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి గ్రామం, హైదరాబాద్-500072. **బకాయి మొత్తం: రూ.34,14,491.07** + 28-01-2023 నుండి ఏవైనా చెల్లింపులు మీరు చేసినట్లయితే వాటి తగ్గించుకుని సాలుకు 9.75% వంతున చార్జ్ చేయని వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 06-09-2024, స్వాధీనత నోటీసు తేదీ: 12-11-2024.** |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పూర్వపు రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద కూకట్‌పల్లి గ్రామం మరియు మండలం (పూర్వపు బాలానగర్ మండలం), కెపిహెచ్‌బి కాలనీ, ఫేజ్ 1 & 2 వద్ద ఉన్న 55.74 చ.మీ.లకు సమానమైన లేదా 66.66 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం 232.00 చ.అ.ల ఆర్.సి.సి. కట్టుబడి ప్రదేశముతో ఇం.నెం. 1163/EWS (M.C.K.No.15-30-1163), PTIN No.1141505029 వద్ద ఉన్న స్థిరాస్తి(లు) (భూమి & భవనాలు, ప్రస్తుత & భవిష్యత్తు). సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నం.200/హెచ్‌ఐజి, దక్షిణం: 20'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ఇంటి నెం.1164/ఇడబ్ల్యుఎస్, పడమర: ఇంటి నెం.1162/ఇడబ్ల్యుఎస్. సేల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ & తేదీ: 2473/2020 తేదీ 19-03-2020. ఎంఓడి డాక్యుమెంట్ నంబర్ & తేదీ: 2535/2020 తేదీ 19-03-2020, ఎస్ఆర్‌ఓ పేరు: కూకట్‌పల్లి ఆస్తి ఐడి: BKID000571200001 గూగుల్ పిన్: 17.492678, 78.395346. |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 56,66,000/-, బయానా: రూ. 5,66,600/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 11 | **బ్రాంచ్: సైనిక్‌పురి:-** రుణగ్రహీతలు మరియు హామీదారులు:- శ్రీ పన్నాల చంద్ర శేఖర్ తండ్రి శ్రీ రామ కృష్ణ పి, ఫ్లాట్ నెం.281, శివ నగర్, భారత్ పెట్రోలియం వెనుక, కాప్రా, సికింద్రాబాద్-500103. శ్రీమతి జోయిటా శేఖర్ పన్నాల, భర్త శ్రీ పి.చంద్ర శేఖర్, ఫ్లాట్ నెం.281, శివ నగర్, భారత్ పెట్రోలియం వెనుక, కాప్రా, సికింద్రాబాద్-500103. బకాయి మొత్తం: **రూ.39,25,085/- + నెలవారీ వాయిదాలతో శ్రీ చంద్ర శేఖర్ పన్నాల మరియు శ్రీమతి జోయిటా పన్నాల పేరున ఉన్న గృహ రుణము-1 కొరకు సాలుకు** 10% వంతున ఇప్పటి వరకు అయిన వడ్డీ మరియు **రూ. 20,78,932.55 + శ్రీ చంద్రశేఖర్ పన్నాల మరియు శ్రీమతి జోయిటా పన్నాల పేరున ఉన్న గృహ రుణము 2 కొరకు సాలుకు** 8.60% వంతున వడ్డీ మొత్తము కలుపుకొని **రూ.60,04,017.55** + నెలవారీ వాయిదాలతో 08.10.2023 నుండి వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 15-11-2023, స్వాధీనత నోటీసు తేది: 30-04-2024** |
| | **బ్రాంచ్: సైనిక్‌పురి:-** మెస్సర్స్ స్టైల్ మంత్ర బ్రైడల్ స్టూడియో (ప్రొప్రైటర్ శ్రీమతి జోయిటా శేఖర్ పన్నాల, ఫ్లాట్ నెం.281, శివ నగర్, భారత్ పెట్రోలియం వెనుక, కాప్రా, సికింద్రాబాద్- 500103. శ్రీమతి జోయితా శేఖర్ పన్నాల, భర్త శ్రీ పి.చంద్ర శేఖర్, ఫ్లాట్ నెం.281 , శివ నగర్, భారత్ పెట్రోలియం వెనుక, కాప్రా, సికింద్రాబాద్-500103 మెస్సర్స్ స్టైల్ మంత్రం బ్రైడల్ స్టూడియో ఖాతాకు హామీదారు, శ్రీ పన్నాల చంద్ర శేఖర్, తండ్రి శ్రీ రామ కృష్ణ పి, ఫ్లాట్ నెం.281, భారత్ పెట్రోలియం వెనుక, కాప్రా, సికింద్రాబాద్-500103 బకాయి **మొత్తం: రూ.8,29,618.05** + నెలవారీ వాయిదాలతో 08.10.2023 నుండి 11.35% వంతున వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 15-11-2023, స్వాధీనత నోటీసు తేదీ: 30-04-2024.** |
| | **స్థిరాస్తి వివరణ:** తెలంగాణ- 500062, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి, కాప్రా గ్రామం, మండలం & సర్కిల్, వంపుగూడ, దమ్మాయిగూడ చౌరస్తా సమీపాన శివనగర్ వద్ద ఉన్న సర్వే నెం.160లోని ప్లాట్ నెం. 281లో నిర్మించబడి ఉండి గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులలో ప్రస్తుతమున్న మరియు నివాస భూమి & భవనము యావదాస్తి. భూమి విస్తీర్ణం 210.89 చ.గజాలు మాత్రమే పరిగణనలోకి తీసుకోబడుతుంది, అసలు భూభాగం 222.0 చ.గ.ల భూమి నుండి 11.11 చ.గ.ల రోడ్డు ప్రభావిత ప్రాంతాన్ని విడిచిపెట్టిన తర్వాత ఆస్తి స్వీయ-ఆక్రమణకి లోబడి ఉంది. ఇది బాగా అభివృద్ధి చెందిన నివాస ప్రాంతంలో ఉంది, ఇక్కడ అన్ని పౌర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఇది సాకేత్, దమ్మాయిగూడ ప్రధాన రహదారి నుండి 150 మీటర్ల లోపలి భాగంలో, భారత్ పెట్రోల్ బంక్ వెనుక ఉంది. ఉత్తరం: ప్లాట్ నెం.280, దక్షిణం: ప్లాట్ నెం.282, తూర్పు: 25' వెడల్పు రోడ్డు. పడమర: ప్లాట్ నెం.285. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2923/2015 తేదీ 12.08.2015, సబ్ రిజిస్ట్రార్ కాప్రా, డాక్యుమెంట్ నెం.3334/2015 తేదీ 31-08-2015 ప్రకారం చేసిన ఎంఓడి సబ్ రిజిస్ట్రార్ కాప్రా డాక్యుమెంట్ నెం.5780/2016 తేదీ 07-12-2016 ప్రకారం ఎంఓడి పొడిగింపు సబ్ రిజిస్ట్రార్ కాప్రా డాక్యుమెంట్ నెం. 7349/2018 తేదీ 29-12-2018 ప్రకారం ఎంఓడి పొడిగింపు సబ్ రిజిస్ట్రార్ కాప్రా ఆస్తి ఐడి: BKID000566400001 గూగుల్ పిన్: 17.501416,78.586327 |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 1,38,84,000/-, బయానా: రూ.13,88,400/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 1,25,000/-** |
| 12 | **బ్రాంచ్: సిద్దిపేట:-** రుణగ్రహీతలు మరియు హామీదారు: శ్రీ రాచ తారక ప్రభు, ఫ్లాట్ నెం.305, మూడవ అంతస్తు, రాధాకృష్ణ రెసిడెన్సీ, బాలాగౌడ్ నగర్, సిద్దిపేట, జిల్లా-502103 (రుణగ్రహీత-తనఖాదారు). బకాయి మొత్తం: **రూ.13,30,866.54** + నెలవారీ వాయిదాలపై 28.02.2023 నుండి 9.05% వంతున వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. **డిమాండ్ నోటీసు తేదీ: 24-08-2023, స్వాధీనత నోటీసు తేదీ: 07-12-2023** |
| | **స్థిరాస్తి యొక్క వివరణ:** శ్రీ రాచ తారక ప్రభు పేరున ఉండి సిద్దిపేట్, సిద్దిపేట్ జిల్లా అధికార పరిధిలోని సర్వే నెం. 1859/1/2 లోని 47.77 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో 100 చ.అ.ల కార్ పార్కింగ్, 1096.00 చ.అ.ల విస్తీర్ణము గల సిద్దిపేట్, ప్రశాంత్ నగర్, రాధాకృష్ణ రెసిడెన్సీ, 3వ అంతస్తు, నివాస ఫ్లాట్ నెం.305 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: లిఫ్ట్ మరియు స్టెయిర్‌కేస్, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్ వెడల్పు 6-అడుగులు. డాక్యుమెంట్ నెం & తేదీ: 1827/2017 తేదీ 24.03.2017, ఎస్ఆర్‌ఓ పేరు: సిద్దిపేట. ఎంఓడి డాక్యుమెంట్ నం.1828/2017 తేదీ 24.03.2017. ఆస్తి ఐడి: BKID000572100003 గూగుల్ పిన్: 18.101560, 78.835375 |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 34,92,000/-, బయానా: రూ.3,49,200/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |

**నియమ నిబంధనలు: 1)** ఆస్తి వివరముల కొరకు https://baanknet.comను దర్శించండి. **2)** వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా 27.01.2025న ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు ప్రతి పది నిమిషాల అపరిమిత పొడిగింపుతో) ఇ-వేలం ఆన్‌లైన్ బిడ్డింగ్ నిర్వహించబడును. **3)** కాగోరు బిడ్డర్లు పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి **బ్యాంక్ వ్యాలెట్‌కు** డిపాజిట్ చేయబడును. **4)** బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలములో పాల్గొనుటకు బయానా కొరకు వారి వ్యాలెట్‌లో సరిపడేంత నగదు కలిగియుండవలెను. **5)** కాగోరు బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనేందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను. **6)** ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofindia.co.in ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది. **7)** అమ్మకము సెక్యూర్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ https://www.bankofindia.co.in/ లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును. **8)** సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి. **9)** అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు. **10)** వేలం కొనుగోలుదారు ఇతర చట్టబద్ధ బకాయిలు, రిజిస్ట్రేషన్ చార్జీలు & ఏవేని వర్తించు స్టాంప్ డ్యూటీ చార్జీలతో కలుపుకొని టిడిఎస్‌ను భరించవలెను.

**గమనిక: గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన/ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.**

**తేది: 07-01-2025, ప్రదేశము : హైదరాబాద్** **సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా**


# కాంగ్రెస్‌లో బట్టబయలైన విభేదాలు

- జగిత్యాల నేతల వైఖరితో సమావేశం రసాభాస
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పినా పట్టించుకోని కార్యకర్తలు
- పీసీసీ చీఫ్ ఇలాకాలో పార్లమెంటరీ సమావేశం నిర్వహణ అస్తవ్యస్తం
- పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీప్ దాస్ మున్షి చురకలు

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 7 (నినాదం న్యూస్):** నిజామాబాద్ పార్లమెంటరి స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో విభేదాలు బట్టబయలయ్యాయి. రాష్ట్ర పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సొంత జిల్లాలో, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీప్ దాస్ మున్షీ సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు గ్రూప్ రాజకీయాలను బహిర్గతమయ్యాయి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా సమా వేశ ప్రాంగణ ప్రవేశ బుక్ లో నిజామాబాద్ పార్లమెంట్ కు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేరు లేకపోవడం వివాదానికి కారణమైంది. పార్లమెంటరీ స్థాయి సమావేశమని ఎంపీగా పోటీ చేసిన అభ్యర్థి పేరునే కాంగ్రెస్ నాయకులు ఎ'లా తొలగిస్తారని జీవన్ రెడ్డి అనుచరులు గరం అయ్యారు. జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డ సర్ధిచెప్పేందుకు యత్నించిన పట్టించుకోలేదు. అదే సమయంలో జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ వేదికపైకి ఆహ్వానించడంతో జీవన్ రెడ్డి షాక్‌కు గురయ్యారు. ఆయన వెంటనే స్టేజి దిగి కిందకు వెళ్లిపోయారు. అయితే కాంగ్రెస్ నాయకులు అతనికి సర్ధిచెప్పి స్టేజిపైన కూర్చుండబెట్టారు.



ఈ తతంగాన్నంతా పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి కాంగ్రెస్ నాయకులు ఐక్యగా ఉండాలని, గ్రూప్ రాజకీయాలను పక్కన పెట్టాలని చురకలంటించారు.



సంపాదకీయం

## చైనా జలఖడ్గంపై

# దృష్టి పెట్టాల్సిందే!

చైనా ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉంటుంది. పొరుగు దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, ఎదుగుతున్న దేశాలకు ఎసరు పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. కరోనాతో ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన చైనా తన మనుగడ, పెత్తనం కోసం ఎంతకైనా తెగిస్తుందని రుజువు చేసింది. తాజాగా హెచ్‌ఎంపివి వైరస్ కూడా ఇలాంటిదే. కరోనా సమయంలోనూ తమకు సంబంధం లేదని బుకాయించింది. అలాగే ఇప్పుడీ కొత్త వైరస్‌పైనా ప్రపంచాన్ని బుకాయిస్తోంది. ఎలాంటి ప్రాణాంతకం కాదని చెబుతోంది. చైనా తన మార్కెట్ పరిధిని పెంచుకునే ప్రయత్నంలో ఎలాంటి దురాగతాలకైనా పాల్పడుతుందన డానికి ఇవి నిదర్శనాలు. ఇకపోతే ఇప్పుడు చైనాతో అతిపెద్ద ముప్పు ఏర్పడబోతోంది. భారత్, నేపాల్‌లతో చైనా తన సరిహద్దుల ముక్కోణపు కూడలికి బాగా దగ్గరగా యార్లుంగ్ జాంగ్బో నదిపైన, గంగా ఉపనదిపైన టిబెట్‌లో కొత్త డ్యామ్‌ను నిర్మిస్తున్నదని వార్తలు వచ్చాయి. ఈ వార్త కొన్ని సంవత్సరాలుగా వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైంది. నిజానికి ఈ డ్యామ్ నిర్మాణం జరిగితే భారత్ భద్రతకు తీవ్ర ముప్పు ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అలాంటిదేమీ లేదని తాజాగ ఆచైనా ప్రకటించింది. దీంతో భారత్‌కు ఎలాంటి ఉపద్రవం రాదని న మ్మబలికింది. చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్రకు టిబెట్ పేరు అయిన యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతాల్లో ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించింది. జల విద్యుత్ ప్రాజెక్టు యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతంలో ఉంటుంది. హిమాలయ ప్రాంతంలో ప్రధాన ఇరుకైన లోయలో డ్యామ్ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నది నాటకీయంగా మలుపు తీసుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవహించి, చివరగా బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. ఆ డ్యామ్ చైనాకు నదీ ప్రవాహంపై నియంత్రణాధికారం కల్పిస్తుందని, ప్రాజెక్టు స్థాయి కారణంగా సరిహద్దు ప్రాంతాలను వరదల్లో ముంచెత్తేందుకు అవకాశం ఇస్తూ, సంక్షోభ సమయాల్లో అధిక మొత్తంలో నీటి విడుదలకు వీలు కల్పిస్తుందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, బ్రహ్మపుత్ర నదిపై చైనా భాగంలో డ్యామ్ నిర్మాణాన్ని ఆమోదించాలన్న తన నిర్ణయాన్ని చైనా సమర్థించుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించాలన్న చైనా యోచనపై భయాందోళనలు అనవసరమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ డిసెంబర్ 27న అన్నారు.మెగా ప్రాజెక్టు దిగువ నదీ పరివాహక దేశాలను ప్రభావితం చేయదని, దశాబ్దాల తరబడి అధ్యయనాల ద్వారా వాటి భద్రత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సరి చేయడమైందని మావో నింగ్ స్పష్టం చేశారు, 137 బిలియన్ డాలర్ల ప్రాజెక్టును టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దు పొడుగునా పర్యావరణ పరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద డ్యామ్ ప్రభావం పల్లపు ప్రాంతాలపై పడదని ఆమె చెప్పారు. ఆ డ్యామ్‌ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నియంత్రణ కు చైనా ఉపయోగించుకోవచ్చు. చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్‌హువా వార్తా సంస్థ ఉటంకించిన అధికార ప్రకటన ప్రకారం, తుదకు 2024 డిసెంబర్ 25న అన్ని సందేహాలను పరిహరిస్తూ వెలువరించింది. ఇప్పుడు భారత్ అభ్యంతరం చెప్పడంతో అంతగా భయపడాల్సిన అవసరం లేదని అంటోంది. సీమాంతర నదుల అభివృద్ధి పట్ల చైనా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటున్నట్లు, టిబెట్‌లో జలవిద్యుత్ అభివృద్ధిపై దశాబ్దాల పాటు అధ్యయనం చేసినట్లు, ప్రాజెక్టు భద్రతకు, పర్యావరణ, వాతావరణ పరిరక్షణకు సముచిత చర్యలు తీసుకున్నట్లు మావో నింగ్ చెబుతున్నా నమ్మశక్యంగా లేవు. భారత సరిహద్దుకు సమీపంగా టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ యుఎస్ డాలర్లు విలువ చేసే భూగ్రహంపై అతిపెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టుగా పేర్కొంటున్న ప్రపంచంలోనే ప్రతిపాదిత అతిపెద్ద డ్యామ్ నదీ పరివాహక దేశాలు భారత్, బంగ్లాదేశ్‌లలో ఆందోళనలు కలిగిస్తోంది. డ్యామ్‌పై మొత్తం పెట్టుబడి ఒక ట్రిలియన్ యువాన్లు (137 బిలియన్ డాలర్లు) దాటిపోగలదు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పరిగణిస్తున్న చైనా సొంత త్రీ గార్జెస్ డ్యామ్ సహా ఈ గ్రహంపై ఏ ఇతర ఒక్క మౌలికవసతుల ప్రాజెక్టు ఖర్చును మరుగుజ్జును చేస్తుంది. హిమాలయ పర్వత ప్రాంతంలో ఒక భారీ లోయలో డ్యామ్‌ను నిర్మించడమన్నది పొరుగున ఉన్న మనపై జలయుద్ధ ట్యాంకును ఎక్కు పెట్టడమే. కైలాస శిఖరం నుంచి టిబెట్ మీదుగా భారత్, బంగ్లాదేశ్‌లకు పేర్ల మార్పుతో ప్రవహిస్తున్న నదిపై మెగా డ్యామ్‌ల నిర్మాణం గురించి పోటాపోటీగా వ్యవహరిస్తున్నా రెండు దేశాలు సీమాంతర నదులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు 2006లో నిపుణుల స్థాయి యంత్రాంగం ను ఏర్పాటు చేశాయి. దాని కింద వరద కాలాల్లో బ్రహ్మపుత్ర నది, స్లట్జ్ నదికి సంబంధించి జలప్రవాహ సమాచారాన్ని భారత్‌కు చైనా అందజేస్తున్నది. సరిహద్దు అంశానికి సంబంధించి భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు ఎన్‌ఎస్‌ఎ అజిత్ దోవల్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి మధ్య డిసెంబర్ 18న బీజింగ్‌లో జరిగిన చర్చల్లో సీమాంతర నదుల డేటా పంచుకోవడమైంది. సీమాంతర దేశాలపై దూకుడుగా వ్యవహరించేందుకు తన డ్యామ్‌లను ఉపయోగించుకుంటున్న చరిత్ర చైనాది. ఏడాది పొడుగునా వర్షపాతంలో గణనీయమైన పెరుగుదల ఉన్నది. జూలై, సెప్టెంబర్ మధ్య గరిష్ఠంగా ఉంటుంది. బ్రహ్మపుత్ర నది రెండు అధిక నీటిమట్టం సీజన్‌లను చూస్తుంటుంది. ఈ క్రమంలో బ్రహ్మపుత్ర ద్వారా నీటిని ఒక్కసారిగా వదిలితే అది భారత్‌ను ముంచెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళన వస్తోంది. దీంతో దీనిపై భారత్ గట్టిగానే వ్యతిరేకిస్తున్నా..అడ్డుకోవడమే మంచిది.

## విశ్వవేదికపై తెలంగాణ


# క్రీడారంగం



### స్పోర్ట్స్ వర్సిటీతో అభివృద్ధికి యత్నం
### ప్రపంచ దేశాల్లో నైపుణ్యాల పరిశీలన
### సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయనున్న రేవంత్


హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో కీలకమైన అడుగులు వేయబోతోంది. క్రీడా వర్సిటీ కోసం చేస్తున్న యత్నాలు ఫలిస్తే తెలంగాన క్రీడారంగంలో దూసుకుపోవడం ఖాయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, దేశంలోని అత్యంత ఆధునిక స్థాయిలో లక్ష మంది కూర్చునే సామర్థ్యం కలిగిన భారీ స్టేడియాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఫ్యూచర్‌సిటీలో లేదా మరో ప్రాంతంలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ స్టేడియంలో అత్యాధునిక సాంకేతికతతో క్రికెట్, ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడలకు అనువైన మైదానాలను రూపొందిస్తారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా మార్చాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టిగా ఉంది. దీనికి సంబంధించిన ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. ప్రస్తుతం గుజరాత్‌లోని మోతేరా స్టేడియం దేశంలోనే అతిపెద్దది, 1.32 లక్షల మంది సామర్థ్యంతో ఉంది. తెలంగాణలో నిర్మించబోయే ఈ కొత్త స్టేడియం గుజరాత్ స్థాయికి తగ్గదిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మైదానం అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లు, ఐపీఎల్ మ్యాచ్‌లకు కేంద్రంగా మారుతుందని అంచనా.క్రీడాభివృద్ధిపై మరింత అవగాహన పొందేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 15, 16 తేదీల్లో ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్కడి క్రీడా మైదానాలు, శిక్షణా విధానాలు, ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. తెలంగాణలో ఇప్పటికే 760 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్ రాష్ట్ర క్రీడారంగానికి దిశానిర్దేశం చేయనుంది. క్రీడలకు సంబంధించిన ప్రణాళికలు, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ, సమగ్ర విధానం అమలులోకి తెచ్చే యోచనలో ఉంది.20-24 తేదీల్లో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులపై కూడా చర్చించనున్నారు. తెలంగాణ క్రీడా రంగానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అయిన ఈ స్టేడియం, రాష్ట్రాన్ని క్రీడా భవిష్యత్తు కేంద్రంగా మార్చేందుకు సహాయపడుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# కొరకరాని కొయ్యగా బైడెన్ నిర్ణయాలు



### సహజవాయు డ్రిల్లింగ్‌పై ఆంక్షలపై అభ్యంతరం
### అధికారంలోకి రాగానే సమీక్షిస్తానన్న ట్రంప్

వాషింగ్టన్ :
అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్షుడిగా తన చివరి సమయంలో తీసుకున్న అధికారిక నిర్ణయాలు, చర్యలతో పరిపాలనను, అధికార బదిలీని కష్టతరం చేశారని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. తాను అధికారం స్వీకరించడానికి ముందే ఎన్ని కష్టతరమైన మార్పులు సాధ్యమో అన్నీ చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయవ్యవస్థలో ఇలా జరగడం మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. ఖరీదైన, అర్థంలేని పరిపాలనా ఉత్తర్వులు ఇచ్చి గ్రీన్ న్యూ స్కామ్, ఇతర రకాలుగా డబ్బును వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఉత్తర్వుల విషయంలో అమెరికా ప్రజలు భయపడాల్సిన పనిలేదని, తాను అధికారం చేపట్టగానే వాటిని తొలగిస్తానన్నారు. తన పరిపాలనలో అమెరికాను మరింత శక్తివంతమైన దేశంగా నిలబెడతానన్నారు. ఇప్పటికే తాము రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ ద్వారా ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా అమెరికా తీర ప్రాంతంలో చమురు, సహజవాయువు కోసం చేసే డ్రిల్లింగ్‌ను బైడెన్ నిషేధించారు. కాలిఫోర్నియా, ఒరెగాన్, తూర్పుగల్ఫ్ ఆఫ్ మెక్సికో మొదలైన ప్రదేశాల్లో 625 మిలియన్ ఎకరాల తీర ప్రాంతంలో ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్‌లు చేపట్టకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దేశీయ ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని వాగ్దానం చేసిన ట్రంప్ ప్రమాణస్వీకారం చేయడానికి కొద్ది రోజుల ముందు బైడెన్ ఈ చర్యలు తీసుకోవడం గమనార్హం. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికను అమెరికా కాంగ్రెస్ సోమవారం లాంఛనంగా ధ్రువీకరించింది. గొప్ప ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని కాంగ్రెస్ ధ్రువీకరించడం చరిత్రలో పెద్ద పరిణామమని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్‌పై పోటీచేసి ఓడిపోయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆయన విజయాన్ని ధ్రువీకరించే లాంఛనప్రాయ క్రతువుకు అధ్యక్షత వహించారు. అధికార బదలాయింపు శాంతియుతంగా జరిగేలా చూడడం తన పవిత్ర కర్తవ్యమని ఆమె ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ఎంతటి సున్నితమైనదో చూస్తున్నామని, అధికార మార్పిడి సాఫీగా పూర్తయ్యేందుకు అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వీలైనన్ని ఇబ్బందులు సృష్టించే పనిలోపడ్డారు ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్. తాజాగా ట్రంప్ లక్ష్యమైన గ్యాస్, చమురు డ్రిల్లింగ్ పనులు ముందుకువెళ్లకుండా ఆయన ఏకంగా 75 ఏళ్ల నాటి ఓ చట్టాన్ని తెర పైకి తీసుకొచ్చారు. అమెరికా సముద్ర జలాల్లో దాదాపు 62 కోట్ల ఎకరాల ప్రదేశాన్ని ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి కాపాడేందుకు దీనిని వాడనున్నారు. ఈ విషయాన్ని సోమవారం శ్వేతసౌధం ప్రకటించింది. శిలాజ ఇంధన ఉత్పత్తిని పెంచాలన్న ట్రంప్ ప్లాన్ అమలును ఇది మరింత జఠిలం చేయనుంది. 1953 ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్ ల్యాండ్ యాక్ట్ ఇందుకోసం బైడెన్ వాడుతున్నారు. దీని ప్రకారం చమురు, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్‌ను పూర్తిగా మినహాయించే అధికారం అధ్యక్షుడికి లభిస్తుంది. తూర్పు, పశ్చిమతీరాలు, తూర్పు గల్ఫ్ మెక్సికో, అలాస్కాలోని ఉత్తర బేరింగ్ సముద్రం వంటివి వీటి కిందకు వస్తాయి. అంతేకాదు.. అసలు ఈ చట్టం తర్వాత వచ్చే అధ్యక్షుడికి దానిని అడ్డుకొనే శక్తిని ఇవ్వదు. దీనిని ఆపాలంటే ట్రంప్ మళ్లీ కాంగ్రెస్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. ‘తాజాగా వారు అనుకొన్నచోట్ల డ్రిల్లింగ్ చేస్తే.. కోలుకోలేనంత నష్టం వాటిల్లుతుంది. వాస్తవానికి అమెరికా ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి అది అనవసరం. రిస్క్ చేయాల్సినంత విలువైందేమీ కాదు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాలను వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయి. మనం క్లీన్ ఎనర్జీ ఆర్థికవ్యవస్థ దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ తీరాలను మన పిల్లలు, మనవళ్ల కోసం సంరక్షించి తీరాల్సిందే. కాలిఫోర్నియా నుంచి ఎ`లోరిడా వరకు రిపబ్లికన్లు, డెమోక్రట్



గవర్నర్లు, కాంగ్రెస్ సభ్యులు, తీరప్రాంత ప్రజలు ఏకతాటిపైకి వచ్చి చమురు, సహజవాయు డ్రిల్లింగ్ నుంచి తీరాలను రక్షించడానికి ఏకతాటి పైకి రావాలి‘ అని జోబైడెన్ పిలుపునిచ్చారు. దీనిపై ట్రంప్ కార్యవర్గంలోని ప్రెస్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించనున్న కరోలైన్ లెవిట్టీ స్పందిస్తూ.. దీనిని అమెరికా ప్రజలపై అవమానకర ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. చమురు వెలికితీతలో బైడెన్ విఫలమయ్యారని అభివర్ణించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం

# డైవర్షన్ రాజకీయాలు

### బ్లాక్ మెయిల్` రాజకీయాలకు భయపడేది లేదు
### ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం
### హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటిఆర్ కష్టపడ్డారు
### ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
### మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ

**హైదరాబాద్, నినాదం:**
కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు.

**కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం.**

ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది.

**హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన** తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది.

ఈ కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు‘ అని హరీశ్ రావు వెల్లడిరచారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో రూపాయి అవినీతి కూడా జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడతామని చెప్పారు.

## గరికపాటిపై అభ్యంతరక ప్రచారాలు

### చట్టప్రకారం చర్యలు తప్పవని ఆయన బృందం హెచ్చరిక



హైదరాబాద్ :
ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఆయన బృందం స్పందించింది. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న దుష్ప్రచారం ఆయన కుటుంబసభ్యులతో పాటు అభిమానులను కలత పెడుతోందని తెలిపింది. ఈ మేరకు గరికపాటి సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. ‘ఇటీవల కొందరు వ్యక్తులు, కొన్ని యూట్యూబ్ ఛానళ్లు తప్పుడు ప్రచారంతో పరువు తీస్తున్నారు. గరికపాటిపై వారు చేసిన ఆరోపణలన్నీ నిరాధారం.. సత్యదూరం. వేర్వేరు ఘటనల్లో ఎవరెవరికో చెప్పని క్షమాపణలు చెప్పినట్లుగా పేర్కొంటూ ఆయన గౌరవానికి భంగం కలిగించేలా ప్రచారం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా పారితోషికాలు, ఆస్తుల విషయంలో కూడా అసత్య ప్రచారం జరుగుతోంది. వీటన్నింటినీ మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానళ్లు, సంస్థలపై క్రిమినల్, పరువు నష్టం కేసులు వేస్తాం. ఇకపై అలాంటి దుష్ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం‘ అని పేర్కొన్నారు.

## వివాదాస్పద ఆశారామ్ బాపూకు

# మధ్యంతర బెయిల్

### ఆరోగ్య కారణాలతో మంజూరు చేసిన సుప్రీం

న్యూఢల్లీ,జనవరి7(ఆర్‌ఎన్‌ఎ): అత్యాచార కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామిజీ ఆశారాం బాబాకు ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల నేపథ్యంలో న్యాయస్థానం ఆశారాంకు మార్చి 31 వరకు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్‌పై విడుదలైన ఆయన తన అనుచరులను కలవకూడదని కోర్టు ఆదేశించింది. అంతేకాక, ఆశారాం ఆస్పత్రికి వెళ్లేటప్పుడు భద్రతా కల్పించాలే తప్ప ఆయన ఎక్కడికి వెళ్లాలో నిర్దేశించవద్దని పోలీసులను కోరింది. గుజరాత్ మోతేరాలోని ఆశారాం ఆశ్రమంలో పనిచేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు సూరత్‌కు చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2001 నుంచి 2006 మధ్య తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశారాంతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో గాంధీనగర్ సెషన్స్ కోర్టు ఆయనను దోషిగా తేల్చింది. మిగిలినవారికి సంబంధించి ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోవడంతో వారిని విడుదల చేశారు. అనంతరం ఆశారాంకు జీవితఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. కాగా.. జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో ఓ 16 ఏళ్ల బాలికపై అత్యాచారం కేసులోనూ ఆయన దోషిగా తేలారు. ఈ కేసులోనూ ఆయనకు జీవితఖైదు పడిరది.

# పనులు వేగంగా జరగాలి..
# అసంపూర్తివి కంప్లీట్ చేయాలి..

- కబ్జాలుంటే తమ దృష్టికి తీసుకురావాలి..
- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం



**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, పనుల్లో వేగం పెంచాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్ష జరిగింది. సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. బండ్ అవరణలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటుచేసి మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో పార్క్ లలో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మతులు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. బాలసముద్రం, పోతన నగర్ లలో ఉన్న డంపింగ్ యార్డులను వెంటనే పూర్తి చేయాలని, స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇంకా ఏమైనా కబ్జాలు ఉంటే అధికారులు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, రోడ్డుపై ఉన్న వారిని లోపలికి తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రధాన రహదారుల వెంట ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. రద్దీగా ఉండే దవాఖానలు, షాపింగ్ మాల్స్, హోటల్స్ లలో గ్రౌండ్ లలో పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నూతనంగా నిర్మించే వ్యాపార సముదాయాల భవనాలకు పార్కింగ్ సౌకర్యం ఉంటేనే పర్మిషన్ ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం భక్తుల సాంద్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా భక్తులకు అసౌకర్యం కల్పించకుండా ఉండేలా రెవెన్యూ, కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పార్కింగ్ ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**స్పష్టమైన విధివిధానాలు..**

నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని కాంట్రాక్టర్ తీసుకున్న పనులను అన్నింటిని సమిష్టిగా ప్రారంభించాలని నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ అనుగుణంగా నగరంలోని ప్రధాన రహదారులకు ఇరువైపుల విస్తరణ పనులను చేపట్టాలని అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. హనుమకొండ బస్టాండ్ జంక్షన్ నుంచి కాంగ్రెస్ భవన్ వరకు ఎడమ వైపు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెడల్పు చేస్తే రోడ్డు పై ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందని నిర్ణయించారు. ప్రధాన రహదారుల్లో ఉన్న భవనాలకు వెనక్కి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ లలో (గ్రౌండ్ ఫ్లోర్ లలో) పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకునేలా అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ భవన్ నుంచి రెడ్డి కాలనీకి వెళ్లే మార్గంలో వెడల్పులో ఉన్న వారికి రెండువైపుల ఇళ్లకు మంజూరు చేయాలని నిర్ణయించారు. మహిళాశక్తి కాంటీన్ లు ఇప్పటికీ నియోజకవర్గంలో 3 అందుబాటులో ఉన్నాయని, మహిళలకు చేయూత ఇవ్వడమే (ప్రభుత్వ) ప్రత్యేకంగా అమలు చేస్తున్న పథకం ఇందిర మహిళా శక్తి కాంటీన్ లను నగరంలో మరిన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు అందించవలసిన ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ట్రాఫిక్ ఏసీపీ బోనాల కిరణ్, కుడా ఈఈ భీం రావు, ఇరిగేషన్ ఈఈ సీతారాం నాయక్, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, హౌసింగ్ నోడల్ అధికారి రాజేందర్, తహసీల్దార్లు భావ్ సింగ్, శ్రీపాల్ రెడ్డి, ఆర్ అండ్ బీ, టౌన్ ప్లానింగ్, స్మార్ట్ సిటీ, విద్యుత్తు శాఖ, గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాంనగర్‌ని భీమదేవరపల్లిలో కొనసాగించాలి

**బీఆర్ఎస్ నాయకులు కనకం నరేష్**



**భీమదేవరపల్లి జనవరి 7 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న కొత్తకొండ మండలంలో రాంనగర్ గ్రామాన్ని చేర్చవద్దని బీఆర్ఎస్ నాయకులు కనకం నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కొత్తకొండ మండలాన్ని చేస్తానని ఇచ్చిన హామీ మేరకు కొత్తకొండ మండలం ఏర్పాటు ప్రక్రియ తుది దశకు చేరింది. రాంనగర్ గ్రామాన్ని కొత్తకొండలో కలపాలంటే రెవెన్యూ గ్రామమైన వంగర గ్రామాన్ని కూడా కొత్త కొండ లో కలపాలి అని, లేదంటే పరిపాలన సౌలభ్యం కొరకు వంగర శివారు గ్రామమైన రామ్ నగర్ గ్రామాన్ని భీమదేవరపల్లి మండలం లోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఇండస్ట్రీయల్ కారిడార్‌గా అభివృద్ధి చేయాలి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 7 (నినాదం న్యూస్ ) :** నిజామాబాద్ ను ఇండస్ట్రీయల్ కారిడార్ గా అభివృద్ధి చేయాలని, నగరం చుట్టూ 15 కిలో మీటర్ల లోపు వరకు ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ను స్థాపించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు కోరారు. అధ్యక్షుడు ఆర్ జగదీశ్వర్ రావు ఆధ్వర్యంలో కలెక్టర్ కు వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై మెమొరాండం సమర్పించారు. ఇండస్ట్రియల్ కారిడార్, ఇండస్ట్రియల్ ఎస్టేట్ తో పరిశ్రమలు రావడంతోపాటు వ్యాపారాలు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. సికింద్రాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి రైల్వే లైన్ డబ్లింగ్ చేస్తూ గుడ్స్ షెడ్ కారిడార్ నిర్మించాలని తద్వారా వ్యాపార రంగం అభివృద్ధి చెందుతుందని విన్నవించారు. అలాగే కంటైనర్ డిపోను నిర్మిస్తే ఇక్కడ తయారైన వస్తువులను ఇతర దేశాలకు సులభంగా ఎగుమతి చేయొచ్చన్నారు. స్పైస్ బోర్డు ఏర్పాటు అనంతరం పసుపు, వరి, తృణ ధాన్యాలు సాగు చేసే రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. స్థానికంగా ఎన్ఏబీఎల్ లాబొరేటరీ స్థాపిస్తే ఇక్కడి పంట దిగుబడగులను ఉన్నత ప్రమాణాలతో ఎగుమతి చెయొచ్చని, ఈశాన్య రాష్ట్రాలకు, గుజరాత్ రాష్ట్రానికి ఇస్తున్న సబ్సిడీలు నిజామాబాద్ కి సైతం ఇస్తే ఇక్కడ పరిశ్రమలు వృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతు మాట్లాడుతూ.. ఇండస్ట్రీయల్, బ్యాంకర్ల సమావేశాలకు నిర్వహించిన సమయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీని ఆహ్వానించి తగిన సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సభ్యులు శ్రీనివాసరావు, గంగాధర్ రావు, అంబోజి హరిప్రసాద్, జామిల్ సైబర్ న్యాయవాది, పూర్వ అధ్యక్షుడు వెంకట సర్సాగౌడ్ తదితరులు ఉన్నారు.

# నేడు జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**భీమదేవరపల్లి జనవరి 7 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రము లోని హై స్కూల్ గ్రౌండ్ లో నేడు పాఠశాల స్థాయి బాల బాలికల సబ్ జూనియర్ కబడ్డీ క్రీడాకారుల ఎంపిక నేడు మధ్యాహ్నం జరగనుంది. ఈ క్రీడాకారుల ఎంపికలో భీమదేవరపల్లి జూన్ మండలాలు అయిన భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాలకు చెందిన అండర్ 16 బాల బాలికలు పాల్గొనాలని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియకు వచ్చే క్రీడాకారులు తమ వెంట బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని వ్యాయామ ఉపాధ్యాయుల జోనల్ కార్యదర్శి పి సునీల్ కుమార్ తెలిపారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఈనెల 12న హన్మకొండలో జరిగే జిల్లాస్థాయి ఇంటర్ జోనల్ టోర్నమెంట్లో భీమదేవరపల్లి జోన్ తరఫున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి గౌడ్, మండల ప్రెసిడెంట్ వెంకటస్వామి, గౌరవ అధ్యక్షులు ఎస్ రవీందర్, ఏ శ్రీనివాస్, ఎం కరుణాకర్, ఎండి స్టాలిన్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.


**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **07 జనవరి, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) **పుట్టా రాధాకృష్ణ శ్రీనివాస్ @ అలియాస్ శ్రీనివాస్ రాధాకృష్ణ పుట్టా, తండ్రి: పుట్టా రాధాకృష్ణ,** వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, చిరునామా-I: నివాసం: ఇం.నెం. 16-1-7, 7/1, 7/2, ఎఫ్. నెం: 107, 1వ అంతస్తు, క్వాలిటీ లైఫ్ స్టైల్ అపార్ట్‌మెంట్, సంతోష్ నగర్ మెయిన్ రోడ్, పాత పల్లవి థియేటర్ ఆవరణ, సైదాబాద్, హైదరాబాద్-500059, చిరునామా-II: ఫ్లాట్ నెం: 301, 3వ అంతస్తు, మారుతి అన్నపూర్ణ నిలయం అపార్ట్‌మెంట్స్, స్టేట్‌బ్యాంక్ కాలనీ, సైదాబాద్-500059, బి/ఓ. "మెస్సర్స్ శ్రీ నాగార్జున గూడ్స్ అండ్ క్యారియర్స్" యొక్క యజమాని, నెం. 5-2-200/ఏ/112 మరియు 113, యూనిట్ నెం: 34, న్యూ ఉస్మాన్‌గంజి నాంపల్లి, హైదరాబాద్-500012, 9848028447. 2) **పుట్టా శ్రీనివాస్ శాంతి @అలియాస్ పుట్టా శ్రీనివాస్ శాంతి, భర్త: పుట్టా రాధాకృష్ణ శ్రీనివాస్,** వయస్సు: 48 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 16-1-7, 7/1, 7/2, ఎఫ్. నెం. 107, 1వ అంతస్తు, క్వాలిటీ లైఫ్ స్టైల్ అపార్ట్‌మెంట్, సంతోష్ నగర్ మెయిన్ రోడ్, ఓల్డ్ పల్లవి థియేటర్ ఆవరణ, సైదాబాద్, హైదరాబాద్-500059, 8143910892. 3) **శ్రీదేవి పెట్టుగాని, భర్త: పెట్టుగాని మురళీ కృష్ణ,** వయస్సు: 57 సంవత్సరాలు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 16-11-740/1/1/ఎఫ్, గడ్డిఅన్నారం, సిగ్మా హాస్పిటల్ దగ్గర, హైదరాబాద్, రంగారెడ్డి-500060, 9652347222. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రూ. 28,52,308/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల యాభై రెండు వేల మూడు వందల ఎనిమిది మాత్రమే) |

**స్థిరాస్తి యొక్క వివరణ: HMYTHTF2301300001 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి హోల్డర్ పేరు **పుట్టా శ్రీనివాస్ శాంతి @అలియాస్ పుట్టా శ్రీనివాస్ శాంతి,** తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 31.01.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 726/2023, అజంపుర సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. హైదరాబాద్, సైదాబాద్ వద్ద "పల్లవి టాకీస్"గా పేరు పొందిన పూర్వపు "జగత్ టాకీస్" ప్రాంగణం నందు మొత్తం 5,575 చ॥గ॥లు లేదా 4660.7 చ॥మీ॥లలో నిర్మించబడిన "క్వాలిటీ లైఫ్ స్టైల్" అను కాంప్లెక్స్ నందు ఆస్తి నెం. 16-1-7, 16-1-7/1, 16-1-7/2 లలో మొత్తం భూమి నుండి 58 చ॥గ॥లు లేదా 48.49 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి ఉండి 1395 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, కామన్ ఏరియాలు, 2 కార్‌పార్కింగ్ స్థలాలు కలుపుకొని మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 107 (పిటిఐ నెం. 1041644133) యావదాస్తి. **1395 చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 107 కొరకు సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం. **5,575 చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** ఖుర్షీద్ బేగం యొక్క థియేటర్ ప్రవేశ మార్గము మరియు సత్తమ్మ గృహము, **దక్షిణం:** శంకరయ్య యొక్క ఖాళీ భూమి మరియు సత్యనారాయణ రెడ్డి గృహము, **తూర్పు:** లేన్, ఇస్రాజ్ & ఇతరుల యొక్క గృహము, **పడమర:** తిరుపతి రెడ్డి సుభద్రమ్మ మరియు పెంటయ్యలకు చెందిన థియేటర్ ప్రవేశ మార్గము మరియు ఖాళీ ప్రదేశం.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: సైదాబాద్ — సం/- అధీకృత అధికారి
తేది: 07.01.2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**

ప్రగతి ఇండస్ట్రియల్ ఎస్టేట్ బ్రాంచ్, 11-5-248, క్రిస్టియన్ కాలనీ, నర్సంపేట్ రోడ్డు, వరంగల్-506013. ఫోన్: 0870-2424310.

**తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములు/ ఆర్టికల్స్ బహిరంగ వేలము ప్రకటన**

క్రింద తెలిపిన బంగారం రుణగ్రహీతలు, వారి చట్టబద్ధ వారసులు, బంగారు ఆభరణముల/ఆర్టికల్స్ వ్యాపారవేత్తలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు వారు బ్యాంకు నుండి పొందిన రుణ బకాయి మొత్తమును చెల్లించమని బ్యాంక్ ద్వారా పలుమార్లు రిమైండర్లు/నోటీసులు పంపిననూ చెల్లించుటలో విఫలమైనారు.

కావున వారు బంగారు రుణఖాతాలలో (నేటి వరకు వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలు/వ్యయములతో) గల బకాయిలను వెంటనే చెల్లించుటలో విఫలమైనచో వారు తాకట్టు పెట్టిన బంగారు అభరణములు/ఆర్టికల్స్ బ్రాంచ్ ఆవరణములో బహిరంగ వేలం వేయబడునని ఈ నోటీసు ద్వారా ప్రచురించడమైనది. ఇందుకు సంబంధించి రుణగ్రహీతలకు ఏదైన అసౌకర్యము లేదా ఇబ్బంది ఏర్పడినచో బ్యాంకు వారు బాధ్యత వహించరు మరియు ఎవరేని రుణగ్రహీతల నుండి ఎటువంటి ఆరోపణలను లేదా వినతులను అనుమతించబడవు.

ఆసక్తి గల వ్యక్తులు బిడ్డింగ్‌లో పాల్గొనుటకు ధరావత్తు సొమ్ముగా తేది: **23.01.2025 న మ. 12.00 గం॥ల వరకు** లేదా ఆలోగా దిగువ తెలిపిన బ్రాంచ్‌కు **రూ. 5000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే)** డిపాజిట్ చేయవలెను. తుది బిడ్డింగ్‌లో గెలుపొందిన వ్యక్తులు వెంటనే బ్యాంకుకు పూర్తి మొత్తం చెల్లించవలెను. విఫలమైనచో అంతకుముందు చెల్లించిన ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును. ఒక వేళ బిడ్డంగ్ ధరకు తక్కువైనచో లేదా సరిపోనట్లు గమనించినచో ఎటువంటి ముందస్తు కారణం తెలపకుండా వేలమును రద్దు చేయుటకు బ్యాంక్ వారికి పూర్తి హక్కులు కలవు. తదుపరి అవసరమైనచో ఎటువంటి ముందస్తు కారణం తెలపకుండా పైన తెలిపిన షెడ్యూళ్ళను వేలం తేది, సమయం లేదా ప్రదేశం మార్చుటకు లేదా రద్దు చేయుటకు బ్యాంకు [illegible]

| ఖాతా నెం. | రుణగ్రహీత పేరు | బంగారు ఆభరణాల గరిష్ట బరువు | [illegible] | రుణం మొత్తం రూ. లలో | [illegible] |
|---|---|---|---|---|---|
| 868173710001908 | శ్రీమతి బదావత్ రేణుక | 15.60 గ్రాములు | 13.10 గ్రాములు | రూ. 42,052/- | రూ. 77,500/- + 3% జిఎస్టి |
| 868177610004527 | శ్రీమతి మద్ర రమేష్ | 20.60 గ్రాములు | 13.55 గ్రాములు | రూ. 66,256/- | రూ. 80,200/- + 3% జిఎస్టి |

వేలము తేదీ, సమయం & ప్రదేశం: 23.01.2025న మ. 12.00 గంటల నుండి సా. [illegible] ప్రగతి ఇండస్ట్రియల్ ఎస్టేట్ బ్రాంచ్.

తేది: 07.01.2025, ప్రదేశం: వరంగల్. — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

---

**यूनियन बैंक Union Bank of India**

**అసెట్ రికవరీ బ్రాంచ్**

[illegible] 500038. మెయిల్ ఐడి: ubin0556009@unionbankofindia.bank

[illegible]

తేది: 02.01.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

[illegible]

తేది: 03.01.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

[illegible]

తేది: 03.01.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

---

**U GRO CAPITAL LIMITED**

4వ అంతస్తు, టవర్ 3, ఈక్వినాక్స్ బిజినెస్ పార్క్, ఎల్‌బిఎస్ రోడ్, కుర్లా, ముంబయి-400070

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని ("రూల్స్") నిబంధనల క్రింద. చట్టం క్రింద మరియు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రూల్ 3తో చదువబడు విధంగా సంక్రమించిన అధికారములు వినియోగించుకొంటూ, **UGRO క్యాపిటల్ లిమిటెడ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుంచి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరుతు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీచేసినారు. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీసును నివారిస్తున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా నమ్ముతున్నారు. అందువలన నిబంధనల ప్రకారం డిమాండ్ నోటీసులు అతికించడం మరియు ప్రచురణ ద్వారా దానిని అందజేయుచున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ తెలుపబడినవి.

| రుణగ్రహీత(ల) పేరు | డిమాండ్ నోటీసు తేది & మొత్తం |
|---|---|
| 1. అపూర్వ ఆగ్రో ప్రొడక్ట్స్ 2. శ్రీకాంత్ రెడ్డి నిమ్మల 3. సమత నిమ్మల LAN: HCFHYDMLN00001024369 | డిమాండ్ నోటీసు తేది: 23.12.2024 19.12.2024 నాటికి బకాయి మొత్తం రూ. 22,41,978/- (రూపాయలు ఇరవై రెండు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) |

**సెక్యూర్డ్ ఆస్తి(లు)ల వివరణ: తయారీ: శ్రీ వేణు ప్యాకేజింగ్ సొల్యూషన్స్. మోడల్: కాలర్‌టైప్, సర్వో అగర్ ఫిల్లింగ్ మెషిన్ ఉపకరణములతో సహా. ఎక్స్‌ట్రా ఫార్మింగ్ కాలర్స్ & ట్యూబ్స్, స్క్రూకన్వేయర్, వీడియోజెట్ టిటిఓ ప్రింటర్, తయారీ: ఉమాదేవి ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్, మోడల్: 1. ఎస్ఎస్ 304 చిల్లి పల్వరైజర్ బిగ్ సైజ్ విత్ మోటార్ & ఛానల్ ఫ్రేమ్ వైబ్రేషన్ ప్యాడ్స్ కెపాసిటీ పర్ అవర్ 1000 కేజీల నుండి 1200 కేజీలు. యాక్సిరీస్ ఎస్ఎస్ 304 స్క్రూ కన్వేయర్ విత్ మోటార్ ఎస్ఎస్ 304 స్టాండ్ విత్ బెల్ట్ కన్వేయర్ విత్ మోటార్. 2. ఎస్ఎస్ 304 కొరియాండర్ పల్వరైజర్ విత్ మోటార్ & ఛానల్ ఫ్రేమ్ వైబ్రేషన్ ప్యాడ్స్ కెపాసిటీ పర్ అవర్ 1000 కేజీల నుండి 1200 కేజీలు. ట్యాక్స్ ఇన్వాయిస్: ఎస్‌విపిఎస్ /22-23/012, 103.**

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను సమ్మతించవల్సిందిగా మరియు అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లింపు వసూలయ్యే తేదీ వరకు వర్తించు వడ్డీ, ఆలస్య చెల్లింపు జరిమాన, బౌన్స్ చార్జీలు, ఖర్చులు, వ్యయాలు మొదలైన వాటితో పాటు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుంచి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా సూచించడమైనది. **UGRO క్యాపిటల్ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం **UGRO క్యాపిటల్ లిమిటెడ్** వద్ద రుణగ్రహీత(ల)చే తనఖాపెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(ల) అయిన స్థిరాస్తి(ల)పై సెక్యూర్డ్ రుణము అని రుణగ్రహీత(లు) గమనించవలెను. ఒకవేళ రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా తమ రుణ బాధ్యతలను తీర్చడంలో విఫలమైన సందర్భములో, రుణగ్రహీత(ల) రుణ ఖాతాలో ఉన్న బకాయిలను వసూలు చేసుకొనుటకు చట్టం మరియు అందులోని నిబంధనల క్రింద లభించే ఏదేని ఇతర పరిష్కారాన్ని కోరడం ద్వారా లేదా అమ్మకం ద్వారా బదిలీతో సహా అయితే పరిమితం కాకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను **UGRO క్యాపిటల్ లిమిటెడ్** వారికి హక్కులు కలవు. అమ్మకం లేదా బదిలీ అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు వేయుటకు** కూడా **UGRO క్యాపిటల్ లిమిటెడ్** అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత, **UGRO క్యాపిటల్ లిమిటెడ్** రుణగ్రహీత(ల)చే చెల్లించబడే బకాయిలను కవర్‌చేసేందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) విలువ సరిపోయినంతగా లేని సందర్భంలో, మిగిలిన బకాయిలను వసూలుచేయుటకు ప్రత్యేకమైన చట్టబద్ధమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు **UGRO క్యాపిటల్ లిమిటెడ్** కలిగియుంది. ఏదేని ఇతర చట్టం క్రింద **UGRO క్యాపిటల్ లిమిటెడ్**కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విడిపించుకొనుటకు లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించమని రుణగ్రహీత(ల)ను కోరడమైనది మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కు తదుపరి **UGRO క్యాపిటల్ లిమిటెడ్** వ్రాత పూర్వక ముందస్తు సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా (సాధారణ వ్యాపార లావాదేవీలు కాకుండా) వాటిని బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన దానిని పాటించకపోతే చట్టంలోని సెక్షన్ 29 క్రింద అది శిక్షార్హాము. డిమాండ్ నోటీసు(ల) కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే వాటిని దిగువ సంతకందారు నుండి తీసుకోవచ్చును.

ప్రదేశము: హైదరాబాద్ — సం/- మోక్షి సోని (అధీకృత అధికారి)
తేది: 08.01.2025 — UGRO క్యాపిటల్ లిమిటెడ్ తరపున (authorised.officer@ugrocapital.com)

---

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**

**పిబిబి హైదరాబాద్ బ్రాంచ్**

8-2-596/5, రోడ్ నెం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034
ఫోన్ నెం. 040-23421643, ఇ-మెయిల్: pbbhyd@bankofbaroda.com

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీమతి మల్లెల సాయి ప్రసన్న, ఫ్లాట్ నెం. 606, ఎమరాల్డ్ హైట్స్, 3వ అంతస్తు, బ్లాక్ సి-606, అన్నోజిగూడ చర్చ్ మేడ్చల్ మల్కాజ్‌గిరి -500088. | మొత్తం బకాయిలు: రూ. 1,42,000/- + వడ్డీ + ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా (రికవరీ ఏవైన ఉంటే అది తీసివేయగా) | Vehicle: Creta 1.5 MPI IVT SX BSVI Reg. No. TS 08JL2128 Chassis No. MALPC812TNM402601K Engine No. G4FLNV394910 Model: 2022 Colour: RED MULBERRY | రూ. 12,00,000/- (రూపాయలు పన్నెండు లక్షలు మాత్రమే) | రూ. 1,20,000/- (రూపాయలు ఒక లక్షల ఇరవై వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 26610015181219, IFSC కోడ్ BARB0PBBHYD, బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, పిబిబి హైదరాబాద్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేదీ/రోజు/సమయం: 12.02.2025, బుధవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 11.02.2025, మంగళవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 10.02.2025, సోమవారము ఉ. 10.00 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (శ్రీ సాయి రాం పార్కింగ్, హస్తినాపురం, నాగార్జున సాగర్ రోడ్డు, హైదరాబాద్, ఫోన్ నెం. 7989276446 పార్కింగ్ యార్డు వద్ద తనిఖీ చేసుకొనవచ్చును). ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 7993316536 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు **https://bob.auctiontiger.net** కు రిఫర్ చేయవలెను).

తేది: 07.01.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

---

**MANAPPURAM HOME FINANCE LTD.**

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

CIN: U65923K12010PIC039179, యూనిట్ 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**స్వాధీనత ప్రకటన**
**(స్థిరాస్తి కొరకు)**

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు భౌతికముగా స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్ / బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1. | అహ్మద్ సలీమ్, తస్వీర్ బేగం & షా నవాజ్ షేక్ / NLAP0112001358/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్: 507001, ఖమ్మం జిల్లా, ఖమ్మం తాలూకా, ఖమ్మం గ్రామంలో కర్లగిరి చర్చ్ దగ్గర, సాయి కృష్ణ కాలనీ, సర్వే నెం. 131 & 132లలోని ప్లాట్ నెం. 460 యావదాస్తి. | 02-08-2024 & Rs.3,04,029/- | 06-01-2025 |
| 2. | ముప్పిడి కవిత & ముప్పిడి కరుణాకర్/ MLAP0072009183/ వరంగల్ | తెలంగాణ, పిన్: 506349, వరంగల్, మల్లంపల్లి (వరంగల్) పోస్ట్, వరంగల్ హైవే దగ్గర, ములుగు, మల్లంపల్లి ఇ.నెం. 2-5/1తో గల యావదాస్తి. | 24-02-2024 & Rs. 5,19,098 /- | 06-01-2025 |

తేది: 08 జనవరి-2025, ప్రదేశము: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**

**చార్మినార్ బ్రాంచ్**

22-7-294, పోస్ట్ ఆఫీస్ నిజాంబాగ్, జూబ్లీ దగ్గర, దేవాన్ దేవ్డి, చార్మినార్, హైదరాబాద్, తెలంగాణ-500002

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | మహ్మద్ బుర్హాన్, 12-116/8, హబీబ్ కాలనీ, షాహీన్ నగర్, బాలాపూర్, హైదరాబాద్-500005 | మొత్తం బకాయిలు: రూ. 7.01 లక్షలు + ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (రికవరీ ఏవైన ఉంటే అది తీసివేయగా) | Reg. No. TS07HJ9208 Chassis No. MZBEP812LLN137414H Engine No. G4FLLV053754 Model: 2020 Colour: clear white Vehicle Details: KIA seltos smartstream G 1.5 6MT HTK BSVI | రూ. 7,00,000/- (రూపాయలు ఏడు లక్షలు మాత్రమే) | రూ. 70,000/- (రూపాయల డెబ్బై వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 09390600002267, IFSC కోడ్ BARB0CHARMI, బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, చార్మినార్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేదీ/రోజు/సమయం: 12.02.2025, బుధవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 11.02.2025, మంగళవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 10.02.2025, సోమవారము ఉ. 10.00 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (సిద్ధార్థ్ స్టాక్ యార్డ్, ప్లాట్ నెం 49, తట్టినారం, బండ్లగూడ, నాగోల్ - 500068, శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాల దగ్గర, ఫోన్: +91 79816 67815 పార్కింగ్ యార్డు వద్ద తనిఖీ చేసుకొనవచ్చును). ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 7993316552 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు **https://bob.auctiontiger.net** కు రిఫర్ చేయవలెను).

తేది: 07.01.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

---

**BAJAJ FINSERV**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్ పూణె- అహ్మెద్‌నగర్ రోడ్, విమాన్ నగర్, పూణె -411014
బ్రాంచ్ కార్యాలయం : డి.నెం.3/6/23/2, 1వ అంతస్తు, ఎడిఆర్ సెంటర్, రోడ్ నెం.2, వివేకానందనగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072.

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(ల)కు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌చే అడ్వాన్స్‌గా ఆస్తిపై ఇవ్వబడిన గృహ రుణము(లు)/ రుణము(లు)ల కొరకు సంబంధించి అసలు మొత్తం మరియు దానిపై లెక్కించిన వడ్డీ మరియు ఇతర ఛార్జీలను చెల్లించడంలో వారి రుణ మొత్తాన్ని తీర్చడంలో విఫలమైనారని మరియు దాని పర్యావసానంగా అవి **నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)**గా వర్గీకరించబడినవని **మెస్సర్స్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్,** అధీకృత అధికారి దిగువ తెలిపిన నోటీసు ద్వారా తెలియజేయుచున్నారు. ఆ ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద మరియు అందులోని రూల్స్ క్రింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసులు జారీ చేయబడినవి. అయితే అవి అందజేయబడకుండా/ బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి కావున కాలానుగతంగా వారిచే వినియోగించుకోబడిన రుణ సదుపాయముల క్రింద రావల్సిన బకాయిలను చెల్లించమని ఈ ప్రచురణ నోటీసు ద్వారా రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(ల)కు సూచించడమైనది/ తెలియజేయడమైనది.

| రుణ ఖాతా నెంబర్/ రుణగ్రహీత(ల)/ తనఖాదారు(ల)/ హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం |
|---|---|---|
| LAN : 400SHO46858956, 400SHO46861820 & 400SHO46863838 బాలరాజు తుమ్మ (రుణగ్రహీత) మేగా శ్యామల మచ్చా (సహ- రుణగ్రహీత) | రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, ఎల్.బి.నగర్ మున్సిపాలిటీ, నాగోల్ గ్రామం, మమత నగర్ కాలనీ, బ్లాక్ నం.1, సర్వే నెం.30/యుయులో భూమి షెడ్యూల్‌పై నిర్మించబడిన ఎన్విరాన్ టవర్స్ అనే పేరు గల నివాస అపార్ట్‌మెంట్‌లో స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ.అ.ల విస్తీర్ణం గల కేటాయించబడిన కారు పార్కింగ్ ఏరియా, 50 చ.గ.లు లేదా 41.8 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి దామాషా అవిభాజ్యవాటాతో పాటు సూపర్ బిల్టప్ ఏరియా 1240 చ.అ.ల విస్తీర్ణం, బ్లాక్ బిలోని 2వ అంతస్తులో ఫ్లాట్ నెం.బి-214 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర 10' కారిడార్. | 26/12/2024 రూ. 38,89,983/- |

ఈ నోటీసుకు ప్రత్యామ్నాయ సేవలుగా చర్యలు తీసుకొనబడును. కావునా పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు / లేదా సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా రావాల్సిన బకాయి మొత్తమును భవిష్య వడ్డీతో పాటు చెల్లించమని కోరుతూ, విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల తర్వాత తదుపరి చర్యలు చేపట్టబడును. (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద లభించే ఏదేని ఇతర హక్కు పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా) పైన తెలిపిన ఆస్తులపై థర్డ్ పార్టీ ఇంటరెస్ట్ కలిపించరాదని, అన్యాక్రాంతం చేయరాదని, పైన తెలిపిన పార్టీలకు తెలియజేయడమైనది. అందుకు సంబంధించి బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఛార్జ్ ఉంటుంది.

తేది : 06.01.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రధాన ఎజెండా

- జనవరి 26 నుండి సంక్షేమ పథకాలు అమలు
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం, జనవరి07( నినాదం న్యూస్):** రైతును రాజు పేరు కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఏజెండాని, ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అంతయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయత పథకాలను ఈ నెల జనవరి 26 వ నుంచి అమలు చేయడానికి శ్రీకారం చుట్టిందిని, దాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబరాలను జరపని ఆదేశించిందిని, అదేశానుసంగా మంత్రివర్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంచుతూ. సంబరాలు జరుపుతున్నామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుకు న్యాయం జరగాలని ఉద్దేశంతో రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది అది చూసి ఓర్వలేని బీఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తుంది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో రైతుల కోసం 85 వేల కోట్లు ఖర్చు పెడితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 53 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిందని అది మరిచి కారు పువ్వు ఆ రెండు ఒకటే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చితే దాన్ని సరిదిద్దుకుంటూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అప్పులకు వడ్డీనే 6000 కోట్లు చెల్లిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు, ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు ఒక క్రమబద్ధమైన ప్రణాళిక వేసుకొని రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతుంటే ఆ అభివృద్ధిని చూసి తట్టుకోలేని బీఆర్ఎస్ బిజెపి ప్రజలకు తప్పుడు సంకేతాన్ని అందిస్తున్నారు ఇది మీకు తగదని హెచ్చరించినారు. అనంతరం మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు డిప్యూటి మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, జిల్లా మహిళా,కిసాన్,ఓబీసీ, ఎస్సీ ,మైనారిటీ సెల్,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండ్ వై పాషా, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ,నగర ఓబీసీ , మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, కొంటెముక్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి, బొజెడ్ల సత్యనారాయణ,గడ్డం వెంకటయ్య,వాసిం,మహమూద్, సంపటం నరసింహరావు,ఏలూరి రవి కుమార్, దొడ్డా ప్రవీణ్, కిలారి అనిల్,జెర్రిపోతుల అంజనీ కుమార్,బచ్చలికూర నాగరాజు,బోయిన వేణు, అభిరామ్,ముజాహిద్దీన్,ఫరీద్ ఖాద్రి,చంద్రం,బెజ్జం గంగాధర్,సురేష్ నాయక్, జాని, బడేమియా,భద్రకాళీ, ప్రతిభారెడ్డి, జ్యోతి,రమాదేవి,లక్ష్మి, భవాని,సమీరా, పర్వత శ్రీను, కొలిపొంగు రమేష్,ఏదునూరి సీతారాములు,కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, కిలారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడిని సహించేదే లేదు...

- ప్రెస్‌క్లబ్ చైర్మన్ మాదిరాజు సుధాకర్



**సత్తుపల్లి, జనవరి 7 (నినాదం న్యూస్)** జర్నలిస్టులపై దాడి చేస్తే సహించేది లేదని సంఘటితమై రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామని సత్తుపల్లి ప్రెస్ క్లబ్ చైర్మన్ మాదిరాజు సుధాకర్ అన్నారు. చతిస్ గడ్ రాష్ట్రం బీజాపూర్ కు చెందిన జాతీయ స్థాయి న్యూస్ ఛానల్లో పనిచేసే జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ అమానుషంగా హత్య చేయడం దారుణమని ఖండించారు. ముఖేష్ చంద్రకర్ హత్య నిరసిస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బడ్జీలతో నిరసన తెలిపారు. ఈ హత్య ఘటనపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరమే దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన, అనుచితంగా వ్యవహరించిన సహించేది లేదన్నారు. ఈ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభల్లో చట్టాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ బాధ్యులు భీమిశెట్టి రఘురామారావు, ఎండి షైబుద్దీన్, తోట కిరణ్, తడికమళ్ళ దేవదానం, చీనేని బాలకృష్ణ, జమ్ముల రాజేష్ రెడ్డి, రామిశెట్టి లక్ష్మణరావు, గోదా విష్ణువర్ధన్, శ్రీనివాస్, భేతి ఆనంద్, బొల్లిపోగు సురేష్, బల్లెం చిరంజీవి, కొత్తపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం

- బీజేవైఎం మండల కార్యదర్శి నరేష్ యాదవ్



**చేవెళ్ల, జనవరి07( నినాదం న్యూస్):** బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం చేవెళ్ల మండల కార్యదర్శి ఇక్కారెడ్డి గూడ నరేష్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కాస్త ప్రజా దొరనిగా మారిందని ప్రజల దృష్టిని మరాల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని స్థిరపైకి తెస్తుంది. అదే మేము బిజెపి కార్యకర్తలం తలచుకుంటే రాష్ట్రంలో గాంధీభవన్ ఉండదని వారు అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఇలా దాడి చేయడం సరికాదన్నారు. రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని బహిరంగంగా క్షమాపణ కోరాలని వారు అన్నారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి మా బీజేవైఎం కార్యకర్తలు సిద్ధంగా ఉన్నాం అని వారు హెచ్చరించారు.

# వైరాలో టీయూడబ్ల్యూజే, ఐజేయూ మహాసభలు





- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూల పరిస్థితులు
- ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ

**వైరా, జనవరి 07 (నినాదం న్యూస్):** ఫిబ్రవరి నెలలో టియుడబ్ల్యూజే, ఐజేయు ఖమ్మం జిల్లా మహాసభలు వైరాలో నిర్వహించేందుకు ఆ సంఘం జిల్లా కమిటీ నిర్ణయించింది.ఈ సందర్భంగా మంగళవారం వైరాలో జరిగిన సన్నాహక సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి ఏపూరి రాజారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రధాన సమస్యలను పరిష్కారం చేసేందుకు పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయని టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ అన్నారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు హెల్త్ కార్డు ఇండ్ల స్థలాలు అక్రిడిటేషన్ కార్డులు వంటి సమస్యలు పరిష్కారం కోసం తమ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ తో కలిసి ముఖ్యమంత్రితో ఇతర మంత్రులతోను మాట్లాడామని అన్నారు. హెల్త్ కార్డుల విషయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను కలిసి మాట్లాడినట్లు తెలిపారు ఉద్యోగులకు ఇచ్చిన విధంగానే కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఇక అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి మీడియా అకాడమీ చైర్మన్ నేతృత్వంలో కొత్త ప్రతిపాదనలు సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు గత ప్రభుత్వంతో పోల్చితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల గురించి చెబితే వింటుందని సమస్యల పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తామని హామీ ఇస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో సహా కొంతమంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేశారని వారందరికీ ఐజ యు రాష్ట్ర కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల కొన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీల కు కేటాయించిన స్థలాలు కూడా పంపిణీ కాకుండా ఆగాయి అన్న విషయాన్ని ఆయన తెలియజేశారు. అయితే ఇతర జిల్లాల్లో ఏ విధంగా ఇళ్లస్థలాలు కేటాయిస్తున్నారో ఖమ్మం జిల్లాలో కూడా అదే విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఐజెయు మహాసభలు వైరాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు వైరా జర్నలిస్టులు ముందుకు రావడం పట్ల ఆయన వారికి ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. మహాసభల నిర్వహణకు ఏ విధంగా కార్యాచరణ తయారు చేసుకోవాలి ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలను ఆయన వైరా జర్నలిస్టులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైరాలో జిల్లా మహాసభల నిర్వహణకు జిల్లా కమిటీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం సభ నిర్వహణకు కార్యచరణ రూపొందించుకొని సభ విజయవంతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా మహాసభల నిర్వహణకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు ఉద్యమ నాయకులు ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ నిర్దేశకత్వంలో ఖమ్మంలో రాష్ట్ర మహాసభలు విజయవంతంగా జరిగాయని జిల్లా మహాసభలు కూడా ఆయననిర్దేశకత్వంలో విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాసరావు ఎం . బాబురావు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు ఎక్కిరాల శ్రీనివాసరావు ప్రసంగించగా ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాల్ జనార్ధనా చారి, కళ్యాణ్, వైరా జర్నలిస్టులు సూతకాని శ్రీకాంత్ గద్వాల రవీందర్ ఎస్ కే అతావుల్లా హరిబాబు లక్ష్మణాచారి సామినేని శ్రీనివాసరావు మురళి ప్రశాంత్ నల్లమోతు శ్రీనివాసరావు మహేష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు తీసుకొని తొలిసారిగా వైరా వచ్చిన రామ్ నారాయణను వైరా డివిజన్ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు అదేవిధంగా జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లును సత్కరించారు.

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి

- ప్రాజెక్ట్ పనుల పురోగతిపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జనవరి07(నినాదం న్యూస్):** సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనుల మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, యాతాలకుంట టన్నెల్ పూర్తి, జూలూరుపాడు టన్నెల్ పనుల వివరాలు, పంప్ హౌస్ ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి, పాలేరు నియోజకవర్గం లోని లింక్ కెనాల్ ఏర్పాటు పనులు, భూ సేకరణ, అటవీభూముల స్థితిగతులు, ఇతర శాఖల అనుమతుల గురించి అధికారులను వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, అధికారులు భూనిర్వాసితులతో సంప్రదింపులు జరపి, మిగులు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అటవీ భూమలకు సంబంధించి ఆ శాఖ నుండి అనుమతుల దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలి

- చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశం
- సీఐ భూపాల్ శ్రీధర్
- రోడ్డు భద్రతపై మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన



**చేవెళ్ల, జనవరి 07 (నినాదం న్యూస్):** విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియంత్రణపై, రోడ్డు భద్రతపై అవగాహన ను అలవర్చుకోవాలని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్ వెంకటేశం, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను పురస్కరించుకొని చేవెళ్ల మండల పట్టణ కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ వెంకటేశం చేవెళ్ల ఇన్స్పెక్టర్ శ్రీ భూపాల్ శ్రీధర్ నేతృత్వంలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసుల ముఖ్య విధులైన రోడ్ ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్, ఎన్ఫోర్స్మెంట్ లలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాదాచారులు రోడ్డు దాటినప్పుడు జీబ్రా క్రాసింగ్ లైన్ వద్దనే రోడ్డు దాటవలెనని, సెల్ఫోన్లో మాట్లాడుతూ రోడ్డు దాటకూడదని సూచించారు, మైనర్ లు వాహనాలు నడపకూడదని వారికి వాహనాలు ఇచ్చిన వారితోపాటు తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే కారు నడిపేటపుడు సీటు బెల్టు పెట్టుకొని వేగ నియంత్రణ పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు, ప్రతి ఒక్కరు తమ వాహనాలకు ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తో పాటు లైసెన్స్ ఉంటేనే వాహనాన్ని బయటకి తీయాలని లేనియెడల ప్రమాదాలు జరిగినప్పుడు వారికి ఇన్సూరెన్స్ వర్తించదని అన్నారు, ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం వంటి వాటి వల్ల కలిగి అనర్ధాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ రోడ్డు ప్రమాదాల ద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, వాటిని నివారించాలంటే ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలను నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిన్నపురెడ్డి, ట్రాఫిక్ ఏఎస్ఐ అశోక్ ట్రాఫిక్ సిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీ

**ఖమ్మం, జనవరి07( నినాదం న్యూస్):** ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో ఎలమందల జగదీష్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. సంఘ సభ్యులు,మిత్రులు రంగులు చల్లుకుని అభినందనలు తెలిపారు.రోటరీ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ప్రధాన కూడళ్ళ ను కలుపుతూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ తనతో పాటు కార్యదర్శి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నేటి నుంచి ఇంకా తనపై బాధ్యత పెరిగిందని,సంఘంలో ఉన్నలి ప్రతి సభ్యుడికి ఏ ఇబ్బంది వచ్చిన అందుబాటులో ఉండి ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.త్వరలో సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి సంఘం యొక్క ఐడి కార్డు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సురభి సందీప్, కొలిపాక రాఘవేందర్, యలమందల శీను, దోమ కొండ నాగేశ్వరరావు, శ్రీపతి రామనాథం,యలవందల కోటయ్య,, శ్రీకాద శ్రీనివాస్, శ్రీరాములు సైదులు,శతకోటి వెంకటేష్,యలమందల రామారావు కొలిపాక రాఘవేంద్రరావు, వంగూరి స్వామి, గిరి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన




**ఆళ్లపల్లి, జనవరి 7 (నినాదం న్యూస్):** ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై రతీస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని అనంతోగు క్రాస్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ... ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే విషయంలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. నిబంధనలు పాటించేవారు రోడ్లపై సురక్షితంగా ప్రయాణించగలరని చెప్పారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు వాహనదారులు మొబైల్ ఫోన్ వాడకూడదని, చిన్నారులు, పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## చందుకి జాతీయ స్థాయిలో గుర్తింపు




**ఖమ్మం, జనవరి07( నినాదం న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయిలో ప్రత్యేక ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రత్యేక బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందూని నిర్వాహకులు అభినందిస్తూ 'మూసిని సీతారత్నం మెమోరియల్ స్పెషల్ అవార్డు' ను అందించారు. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

## వాహనాలను నడిపేటప్పుడు ప్రతిఒక్కరూ నిబంధనలను పాటించాలి

- మైనర్లకు వాహనాల ఇవ్వద్దు
- మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్



**వైరా, జనవరి 07 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మాసో త్సవాల సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో రోడ్ సేఫ్టీ పై విద్యార్థులకు వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనను తప్పనిసరిగా పాటించాలని ప్రతి వాహనదారుడు ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెలిమెంట్ కారు ఇతర ఫోర్ వీలర్ వాహనాల తోలేటప్పుడు సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని అన్నారు18 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనాలను తోలొద్దని మేజర్లు మాత్రమే వాహనాలు తోనాలని లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని అతివేగంగా వాహనాలు నడపకుండా ఉండాలని ఇది ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు వారి కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రైనీ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర మరియు మోటార్ వెహికల్ కార్యాలయం సిబ్బంది కార్తీక్ విద్యాలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురికి రెండు రోజుల జైలు

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 7 (నినాదం న్యూస్):** నిజామాబాద్ సబ్ డివిజన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలను నడిపిన ఐదుగురికి రెండు రోజుల జైలు, ఒకరికి ఒక రోజు జైలు శిక్ష పడిందని నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట రెడ్డి తెలిపారు. శివ తాండాకు చెందిన కేతావత్ సంతోష్, ముల్లంగికి చెందిన షేక్ జీయా వుద్దీన్, మద్దేపల్లికి చెందిన విశ్వనాథ్ శివరాం, పోతంగల్ కు చెందిన తోకల సంజీవ్, బోదన్ కు చెందిన బంటు శ్రీనివాస్ లు మోతాదుకు మించి మద్య సేవించి వాహనాలు నడుపడంతో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహన్ బేగం రెండు రోజుల చొప్పున, మెంట్రాజ్ పల్లికి చెందిన ఇసపల్లి అబ్బయ్యకు ఒక రోజు జైలు శిక్ష విధిస్తు తీర్పు వెలువరించగా వారందరని నిజామాబాద్ జిల్లా జైలుకు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



## పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా సోమవారం సోమన్న గౌడ్



**నర్సంపేట, జనవరి (నినాదం న్యూస్):** టీ.జి.ఎన్.పి.డి.సి.ఎల్. పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా సర్కిల్ కార్యదర్శిగా మదూరి సోమన్న గౌడ్ ఎన్నికయ్యారు. మంగళ వారం జరిగిన జిల్లా పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సమావేశం లో వరంగల్ జిల్లా రంగషాయిపేట కు చెందిన సోమన్న గౌడ్ ఎన్నికైనారు. తనను జిల్లా పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్కిల్ కమిటీ కార్యదర్శి గా ఎన్నిక చేసిన టిజిఎన్పిడిసి ఎల్ కార్పొరేట్ అధ్యక్షులు బి. మొగిలయ్య, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల మదన్ మోహన్ గౌడ్ లకు, కమిటీ సభ్యులకు సోమన్న గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని సోమన్న గౌడ్ హామీ ఇచ్చారు. టీ.జి.ఎన్.పి.డి.సి.ఎల్. పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా సర్కిల్ కార్యదర్శిగా మదూరి సోమన్న గౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన జిల్లా పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సమావేశం లో వరంగల్ జిల్లా రంగషాయిపేట కు చెందిన సోమన్న గౌడ్ ఎన్నికైనారు. తనను జిల్లా పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్కిల్ కమిటీ కార్యదర్శి గా ఎన్నిక చేసిన టిజిఎన్పిడిసి ఎల్ కార్పొరేట్ అధ్యక్షులు బి. మొగిలయ్య, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల మదన్ మోహన్ గౌడ్ లకు, కమిటీ సభ్యులకు సోమన్న గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని సోమన్న గౌడ్ హామీ ఇచ్చారు.

## ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధ్యం



**నర్సంపేట, జనవరి (నినాదం న్యూస్):** ఐక్య పోరాటాలాతోనే తమ హక్కులు సాధ్యమవుతాయని యాదవ హక్కుల పోరాట సమితి జాతీ య అధ్యక్షులు మేకల రాములు యాదవ్ అన్నారు. నర్సంపేట మండలం ద్వారకపేట గ్రామం లో యాదవ సంఘాల జేఏసీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాములు యాదవ్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా యాదవులు అన్ని రంగాలలో వెనుకబడి పోయారన్నారు. యాదవులు ఐక్యంగా లేక పోవడం వల్లే వెనుకబడి పోయారాన్నారు. రాజకీయాలకు అతీతంగా యాదవులు ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని రాములు యాదవ్ పిలుపునిచ్చారు.గొల్ల, కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ యాదవ కులానికి సదంబందించిన ఆలయాలలో యాదవ్ నే చైర్మన్ గా నియమించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇతర బీసీ కులస్తులతో కలిసి పోటీ చేయాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు.ఈ సమావేశం లో యాదవ సంఘం నియోజకవర్గం కన్వీనర్ కోడి అశోక్ యాదవ్, యాదవ సంఘాల జేఏసీ నాయకులు నానబోయిన రాజయ్య యాదవ్, రమేష్ యాదవ్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంచార చేపల వంటకాల వాహనం ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, జనవరి 7(నినాదం ):** సంచార చేపల వంటకాల అమ్మకాల వాహనాన్ని నర్సంపేట శాసనసభ్యులు గౌరవ దొంతి మాధవరెడ్డి మం గళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఈరోజు ఇందిరా మహిళా శక్తి ప్రధాన మంత్రి ఈ మత్స్య సంపద యోజన పథకం ( పిఎం ఎంఎస్వై )లో భాగంగా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన (స్వాతి లబ్ధిదారు) సంచార చేపల వంటకాల అమ్మకాల వాహనంను ప్రారంభించడం జరిగిందన్నారు.మహిళలు స్వయంకృషి తో ఆర్థికంగా ఎదగడానికి ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు.మహిళలు ఇతరులపై ఆదారపడకుండా ఆర్థిక స్వాలంబనసాధించవచ్చని ఎమ్మెల్యే మాధవరెడ్డి తెలిపారు.లిఈ కార్యక్ర కార్యక్రమం లో డిఆర్డిఏ,డిఎఫ్ఓ రవికిరణ్,డిఆర్ఓ ,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కౌన్సిలర్లు వేముల సాంబయ్య గౌడ్, బత్తిని రాజేందర్, తక్కళ్లపెల్లి రవీందర్, పాలయి రవి,ఏపీమ్, నర్సంపేట,మండల సమాఖ్య ఈసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మార్పిస్ ధర్నా



**నర్సంపేట, జనవరి 7(నినాదం న్యూస్ ):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నరావుపేట మండలం జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఫార్మ్ డి మొదటి సంవత్సరం చదువుతున్న నిర్మల్ జిల్లా కు చెందిన అవినాష్ రెడ్డి విద్యుత్ షాక్ తో సోమవారం సాయంత్రం మరణించడం జరిగింది.కళాశాల బయట జయముఖి హాస్టల్ పేరుతో కొనసాగుతున్న ప్రైవేటు హాస్టల్లో ఉంటున్న విద్యార్థి నిన్న సాయంత్రం హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల కరెంటు షాక్ తో మృతి చెందాడని ఆరోపిస్తూ విద్యార్థి కుటుంబ సభ్యులు, ఎమ్మార్పియస్, విద్యార్థి సంఘాలు, ప్రజా నాయకులు ఆధ్వర్యంలో నర్సంపేట పోస్ట్ మార్టం ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియాస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ జయముఖి కళాశాల పేరుతో ప్రైవేట్ హాస్టల్ నడుస్తున్నాదన్నారు. హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మరణించడం జరిగిందన్నారు. హాస్టల్ యాజమాన్యం పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,మరణించిన విద్యార్థి కుటుంబానికి 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాజశేఖర్ మాదిగ డిమాండ్ చేశారు.చెన్నరావుపేట మండలం జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఫార్మ్ డి మొదటి సంవత్సరం చదువుతున్న నిర్మల్ జిల్లా కు చెందిన అవినాష్ రెడ్డి విద్యుత్ షాక్ తో సోమవారం సాయంత్రం మరణించడం జరిగింది.కళాశాల బయట జయముఖి హాస్టల్ పేరుతో కొనసాగుతున్న ప్రైవేటు హాస్టల్లో ఉంటున్న విద్యార్థి నిన్న సాయంత్రం హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల కరెంటు షాక్ తో మృతి చెందాడని ఆరోపిస్తూ విద్యార్థి కుటుంబ సభ్యులు, ఎమ్మార్పియస్, విద్యార్థి సంఘాలు, ప్రజా నాయకులు ఆధ్వర్యంలో నర్సంపేట పోస్ట్ మార్టం ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియాస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ జయముఖి కళాశాల పేరుతో ప్రైవేట్ హాస్టల్ నడుస్తున్నాదన్నారు. హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మరణించడం జరిగిందన్నారు. హాస్టల్ యాజమాన్యం పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,మరణించిన విద్యార్థి కుటుంబానికి 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాజశేఖర్ మాదిగ డిమాండ్ చేశారు.

## ఉర్సు ఉత్సవాలకు హాజరై మృత్యుఒడికి



**కోదాడ/రూరల్ జనవరి 7 (నినాదం న్యూస్):** ఉర్సు ఉత్సవాలకు హాజరై ఆడుకుంటూ బావిలో పడి ఓ చిన్నారి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గుడిబండలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం హైదరాబాదులోని చార్మినార్ కు చెందిన మహమ్మద్ అఫ్రిన్ తన కుమారుడు మహమ్మద్ సాద్(5) తో కలిసి గుడిబండలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ఆనందంగా గడుపుతున్న సందర్భంలో చిన్నారి మహమ్మద్ సాద్ ఆడుకుంటూ పక్కనే ఉన్న కోనేరులో అపస్మార్క స్థితిలో పడి ఉన్నాడు. తల్లి గుర్తించి స్థానికులు తెలపగా నీళ్లలో నుంచి బయటికి తీసి కోదాడ ప్రాంతీయ హాస్పిటల్కు తరలించారు. అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో కన్నీరు అయ్యారు. ప్రతి ఏటా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా హాజరయ్యేందుకు అఫ్రిన్ బేగం కుటుంబంతో కలిసి హాజరవుతున్నారు. గతేడాది అఫ్రిన్ భర్త రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ప్రస్తుతం కొడుకు మృతితో కన్నీరు మున్నీరయ్యారు.

## నాగుర్లపల్లెకు బీటీ రోడ్డును మంజూరు చేయించింది మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, జనవరి 7(నినాదం న్యూస్):** నర్సంపేట మండలం నాగుర్లపల్లె కు బిటి రోడ్డు బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులతో నర్సంపేట అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి , గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో నర్సంపేట నియోజకవర్గం లోని అన్ని తండాలకు బీటీ రోడ్లు మంజూరు చేయించడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మచ్చిక నర్సయ్య గౌడ్ అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో నర్సయ్య గౌడ్ మాట్లాడారు. గిరిజన తండాలను అభివృద్ధి చేయాలానే సంకల్పంతో గత ప్రభుత్వంలో 34 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించే బీటి రోడ్ల కోసం నిధులు పెద్ది మంజూరు చేయించాడన్నారు. నాగుర్ల పల్లె నుండి పర్శనాయక్ తండా వరకు జీఓ నెంబర్ 260,ఎస్ టిఎస్డి ఎఫ్ తో 2 కోట్ల 50 లక్షలు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంహత్సరం కాలంగా రోడ్డు పనులు చేయకుండా టెండర్ లను రద్దు చేసిందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది తెచ్చిన అభివృద్ధి నిధులకు తాము తెచ్చామ్మని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఇ ఎ్ ్ర టి ెక్ర నా నియోజకవర్గం లోని తండాల అభివృద్ధి కోసం తెచ్చిన నిధులు ఆలస్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభించాలని నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొర్ర రామ్ లాల్, ఎలకంటి మురళి, జువ్వాది కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు గిరిజనులపైన వారికున్న ప్రేమతో తండాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆ రోజు 34 కోట్ల 50 లక్షలతో అన్ని తండాలకు బిటి రోడ్లను మంజూరు చేయించడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు నాగుర్లపల్లి నుండి పర్శనాయక్ తండా వరకు ద్వారా 2కోట్ల 50 లక్షల నిధులతో రోడ్డు మంజూరు చేయించడం జరిగింది.గెలిచిన ఎమ్మెల్యే సంవత్సరం కాలంగా రోడ్డు పనులు చేయకుండా టెండర్లను రద్దు చేసి అభివృద్ధిని అడ్డుకున్నారు. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు తెచ్చిన అభివృద్ధి నిధులకు , నేడు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి మేము నిధులు తెచ్చినమని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరం. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు నర్సంపేట నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి తెచ్చిన నిధులను ఆలస్యం చేయకుండా సద్వినియోగం చేసుకొని అన్ని తండాలకు గ్రామాలకు బీటీ రోడ్లను నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో మాజి ఉప సర్పచ్ కొర్ర రాంలాల్ ఎలకంటి మురళి జువ్వాడి కుమార స్వామి గన్నోజు నందు తదితరులు పాల్గొన్నారు

### నర్సంపేట ఐఎంఏ ఆధ్వర్యంలో పెంచిన ఓపి

## మత్తు డాక్టర్ల ఫీజులను వెంటనే విరమించుకోవాలి



**నర్సంపేట, జనవరి 7(నినాదం ):** నర్సంపేట పట్టణంలోని ఐఎంఏ డాక్టర్లు గత రెండు రోజుల క్రితం పెంచిన ఓపీ, మత్తు డాక్టర్ల ఫేజులుతగ్గించాలని సిపిఐ (ఎం -ఎల్ ) రాష్ట్ర నాయకులు మోడెం మల్లేశం అన్నారు. నర్సంపేట పట్టణం లోని పార్టీ కార్యాలయం లో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ పట్టణం లోని ఐ ఎం ఏ డాక్టర్ లు సమావేశమై ఓ పి సేవలకు 300 రూపాయల నుండి 400కు రూపాయలకు, మత్తు డాక్టర్ల ఫీజు 2000 రూపాయల నుండి 2500 రూపాయలకు పెంచాలని నిర్ణయం చేయడం జరిగిందన్నారు.ఇది నర్సంపేట ప్రాంత ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఉన్నదన్నారు.ఇప్పటికే నర్సంపేట పట్టణంలోని డాక్టర్లు హాస్పిటల్ యాజమాన్యాలు ఆర్ఎంపీ డాక్టర్లతో రహస్య ఒప్పందాలు చేసుకొని వైద్యం కోసం వచ్చిన పేషంట్ల నుండి ఓ పి ఫీజు కింద 300 రూపాయలు,టెస్టుల పేరుతో ఒక పేషెంట్ నుండి 1500 నుండి 2000 రూపాయలు, ఒకవేల పేషంటును గనుక హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకుంటే ఒక రోజుకు బెడ్ చార్జ్ కింద 3000 నుండి 5000 రూపాయలు డాక్టర్ ఫీజు నర్స్ ఫీజు మెయింటెనెన్స్ ఫీజు వసూలు చేస్తున్నాయన్నారు.ఇలా అనేక రకాలుగా చార్జీలు వేసి రోగి నుండి ఒక రోజుకు వేళల్లో గుంజు వేయడం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి తోడు తమకు నచ్చిన మెడికల్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని, తమ ఇష్టానుసారమైన ఎమ్మార్పీ రేట్లను మందులపై ముద్రించుకొని, సుమారుగా ఒక పేషెంట్ నుండి మందులపైన మూడు వేల నుండి 5వేల ఐదువేల రూపాయల వరకు లాగటం జరుగుతున్నదని ఆరోపించారు.చిన్న ఆపరేషన్ నుండి మొదలుకొని డెలివరీ గర్భసంచి ఆపరేషన్లకు,30 నుండి 60 వేల వరకు రూపాయలు పేషెంట్ నుంచి లాగేసుకోవడం జరుగుచున్నదని పేర్కొన్నారు. పట్టణంలోని హాస్పిటల్లోఎలాంటి కనీస సౌకర్యములు లేకుండానే కార్పోరేట్ స్థాయిలో ఫీజులను లాగి వేస్తూ ఉన్నప్పటికీ దీనిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం జరుగుచున్నదని తెలిపారు.ప్రభుత్వం నుండి తీసుకున్న పర్మిషన్ కు విరుద్ధంగా తమ నర్సింగ్ హోమ్ లను నడుపుతూ రోగులను ఆర్థికంగా ఇబ్బందులకు గురించేస్తున్నారన్నారు.. నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు ఇప్పటికైన పునరాలోచన చేసి ఓపి మత్తు డాక్టర్ల తదితర సేవల కోసం పెంచే ఫీజులను విరమించుకోవాలని,సంబంధిత అధికారులు నర్సింగ్ హోమ్ లలో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న హాస్పిటల్స్ పై,డాక్టర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిమల్లేశం డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్, కామ్రేడ్ రామచందర్, కామ్రేడ్ బర్ల గౌరయ్య పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, జనవరి 7(నినాదం ):** నర్సంపేట మండలం నాగుర్ల పల్లి గ్రామం నుండి పర్శనాయక్ తండా, నారాయణ తండా వరకు నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మంగళవారం టెంకాయ కొట్టి శిలా పలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నాగూర్లపల్లె గ్రామం నుండి పర్శనాయక్ తండ నారాయణ తండా వరకు రోడ్డు, భవనాల శాఖ నిధులతో (ఎస్ టీ ఎస్ డి ఎఫ్ నిధులు 2 కోట్ల 50 లక్షల) రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి తండా లో పక్కా రోడ్లు వేయడం జరుగుతుందని దొంతి పేర్కొన్నారు. నియోజకవర్గం లో అన్ని రంగాలలో అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పనిచేయడం జరుగుతుందని దొంతి తెలిపారు.

**వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన దొంతి...**

నర్సంపేట మండలం పర్శనాయక్ తండాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో 3 లక్షల 50 వేల విలువ గల నిధులతో నిర్మించిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మునిసిపల్ కౌన్సిలర్లు వేముల సాంబయ్య గౌడ్, బత్తిని రాజేందర్, డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, మాజీ ఎంపిటీసి అజ్మీరా శంకర్ నాయక్, మహిళా కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులు కర్ణాటి పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, పాలాయి రవి, మాజీ సర్పంచ్ కందికొండ రాజహంస, పెండ్యాల మధు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు సహకరిస్తా

### -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**భూపాలపల్లి, జనవరి 7 (నినాదం న్యూస్):** తెలంగాణ పోరాట యోధులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషిచేసిన మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆవిష్కరించారు . కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు పూల బోకే అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని సైతం వదులుకున్న గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు . ఇప్పటికే ప్రభుత్వం ఆయన జయంతి ,వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్ ,రాష్ట్ర రాజకీయ విభాగం నాయకులు గూట్ల తిరుపతి , ఇప్పకాయల నరసయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలిపాక ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు బొద్దుల శంకర్, విక్రమ్ సేన, రాష్ట్ర రైతు విభాగం నాయకులు తుమ్మ రమేష్, రాష్ట్ర మీడియా సెల్ విభాగం నాయకులు సామల శ్రీనివాస్ ,శేఖర్ నాని, సుభాస్ కాలనీ ఆదర్శ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ శీను కార్యదర్శి దుబాసి రాజం, క్యాతం అనిల్ కుమార్, పాల్గొన్నారు.

## ఇసుక క్వారీలలో పెత్తనం కోసం గిరిజనేతరుల కుట్ర

- గిరిజనుల మధ్య చిచ్చు
- గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలి
- ఆదివాసి ప్రజాసంఘాల జేఏసీ డిమాండ్

**మంగపేట, జనవరి 07 ( నినాదం న్యూస్ ) :** ములుగు ఏజెన్సీలో గిరిజన ఇసుక సొసైటీలపై ( సొసైటీ ఇసుక క్వారీలపై ) పెత్తనం చేయడానికి గిరిజనేతరులు కుట్రలు పన్నుతున్నారని ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ ఆరోపించారు. మండల కేంద్రమైన మంగపేటలో మంగళవారం స్థానిక విలేకరులతో ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ ములుగు ఏజెన్సీలో పేరుకే ఆదివాసి, గిరిజన సొసైటీలు కానీ పెత్తనం మొత్తం గిరిజనేతరులదేనని, రైజింగ్ కాంట్రాక్టర్ లు కూడా గిరిజనేతరుల కనుసైగలలో పనిచేస్తున్నారని అన్నారు. ఇసుకక్వారీలను దక్కించుకోవడం కోసం గిరిజనేతరులు గిరిజనుల మధ్యలో గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. ట్రైబల్ సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులకు, ఇసుకక్వారీ నిర్వహిస్తున్న గ్రామానికి ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వకుండా రాజకీయ అండతో రైజింగ్ కాంట్రాక్టర్లు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగ, ఆర్థిక, రాజకీయ పలుకుబడితో గిరిజనేతరులు గిరిజన ప్రాంత ఖనిజ సంపదను అక్రమంగా దోచుకుంతున్నారని ఆరోపించారు. అమాయక ఆదివాసి, గిరిజనులకు మాయ మాటలు చెప్పి ఇబ్బందులు పెడుతున్న గిరిజనేతరులపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. లేని ఎడల గిరిజన సొసైటీలకు ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు తోలేం నరసింహారావు, పోదెం నాగేష్, అన్నెబోయిన సమ్మయ్య, నల్లబోయిన లక్ష్మణ్ రావు, తోలేం సుధాకర్, కొమరం రవి, మారబోయిన గోవర్ధన్, పిట్టల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఉపాధ్యాయ, ఉద్యోగుల గొంతుకగా పనిచేశా


- నల్గొండ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశా
- ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి




**కోదాడ, జనవరి 7 (నినాదం న్యూస్):** ఉపాధ్యాయ విద్యారంగా సామాజిక సమస్యలపై శాసనమండలిలో నిరంతరం పోరాటమే తన ఎజెండా అని ఖమ్మం,వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కోదాడ పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీగా తన పోరాటంతోనే ఉపాధ్యాయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఉపాధ్యాయ ఉద్యమాలు బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మరొకసారి తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు. విద్య వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని కేంద్ర బడ్జెట్ లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాట్లకు 500 కోట్లు గ్రాంట్ గా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు .మధ్యాహ్న భోజన కార్మికుల రేట్లు పెంచాలన్నారు. దీర్ఘకాలికంగా ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. తనకు ఉపాధ్యాయులు అంతా మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే మంగ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, కే జ్యోతి, పాండురంగ చారి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి హాని కలిగించే మిల్లులను వెంటనే మూసివేయాలి

### -రైస్ మిల్లులపై కలెక్టర్ పొల్యూషన్ బోర్డ్ అధికారులకు ఫిర్యాదు



**కోదాడ,జనవరి 7(నినాదం న్యూస్):** రైస్ మిల్లుల నుంచి వెలువడే కాలుష్యం నుండి తమను కాపాడాలని కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర,లక్ష్మీపురం కాలనీ ప్రజలు మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్, నల్గొండ పొల్యూషన్ బోర్డు అధికారులను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ కోదాడ,ఖమ్మం జాతీయ రహదారిని అనుకోని వున్నా శ్రీ లక్ష్మీ శ్రీనివాస, రాధాకృష్ణ, రాజ్యలక్ష్మి, శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఇండస్ట్రీ, పార్ బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి మురుగునీరు, బూడిద వ్యర్థ పదార్థాలతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శ్వాస కోస సమస్యలు తలెత్తుతున్నాయని అదేవిధంగా రోడ్డుపై వెళ్లే వాహనదారులు బూడిద కళ్ళలో పడి అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. తాము మిల్లుల యజమానులను కలిసి ఎన్ని సార్లు విన్నవించిన సమస్యను పరిష్కరించడం లేదన్నారు. కావున అధికారులు కలుగజేసుకొని వెంటనే స్పందించి మిల్లులను మూసి వేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బొల్లు ప్రసాద్, సిరిపురపు హేమ, సట్టు వీరస్వామి, వెలిదే పద్మ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడికి యత్నం

**మహాముత్తారం, జనవరి 07(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి చెందిన ఓ మైనర్ (ఏడేండ్ల) బాలికపై లైంగిక దాడికి యత్నించిన 24 ఏండ్ల యువకుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన 24 ఏండ్ల యువకుడు ఏడేండ్ల మైనర్ బాలికపై లైంగికదాడికి యత్నించినట్లు ఫిర్యాదు రాగా అతనిపై అత్యాచారం, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పెండెం నాగభూషణం



**కుత్బుల్లాపూర్, జనవరి 7 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్‌కు చెందిన డా. పెండెం. నాగభూషణం ఎన్నికయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్ డా. పెండెం. నాగభూషణంకి తెలంగాణ రాష్ట్ర కమిటీలో సహాయ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రానిఅందజేశారు. ఈ సందర్భంగా డా. పెండెం నాగభూషణం మాట్లాడుతూ నియామక పత్రం అందజేసినందుకు చాలా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అప్పం శ్రీనివాసరావు, సామల వెంకటేశం, ఒడిచేర్ల మారుతి, వల్లకాటి శ్రీను, విష్ణు, గోవర్ధన్, ఆంజనేయులు కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## పరిగి తహసీల్దార్ ఆనంద్ రావును సస్పెండ్ చేయాలి



**కొడంగల్, జనవరి 7 (నినాదం న్యూస్):** ప్రస్తుతం పరిగి మండల తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ ఆనంద్ రావు ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. దుద్యాల మండలం లో తహసీల్దార్ గా పనిచేసిన కాలంలో గౌరారం గ్రామానికి చెందిన బోయిని అశోక్ కు వారసత్వం గా రావాల్సిన సర్వే నెంబర్57/2లో ఉన్న 1.13ఎకరాల భూమిని అశోక్ పేరిట విరాసత్ చేయకుండా సంబంధం లేని వ్యక్తి పేరిట పట్టాచేసి అక్రమాలకు పాల్పడ్డారనీ ఆయన ఆరోపించారు. నిరుపేద కుటుంబానికి వారసత్వంగా రావాల్సిన భూమి ని వారసులకు కాకుండా ఇతరులకు పట్టాచేయడం సమంజసం కాదని అన్నారు. ఈవిధంగా అక్రమాలకు పాల్పడిన ప్రస్తుత పరిగి మండల తహసీల్దార్ ను విధులనుండి సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదుచేయాలనీ దుద్యాల మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. లేనియెడల సిపిఎం తరపున జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బాధితుడుఅశోక్, వెంకటయ్య,మైసప్ప, మొగులప్ప, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీం సాయి జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి 7( నినాదం న్యూస్):** బీజేవైఎం నేషనల్ ట్రెజరర్ టీం సాయికుమార్ జన్మదిన వేడుకల్లో కార్యకర్తలు అభిమానులు సమక్షంలో ఘనంగా నిర్వహించుకున్నారు. పార్టీలకు అతిథులుగా అందరం పాల్గొని ఆయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు రాజశేఖర్ రెడ్డి రమేష్. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్ మోయి సుజాత, రమణారెడ్డి, శ్రీనివాస్, రాహుల్, అజిత్ సాయి, భారీ సంఖ్యలో అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే...



**కొల్చారం, జనవరి 7 (నినాదం న్యూస్):** కూల్చారం మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశా డే కార్యక్రమంలో భాగంగా. మహిళలకు చట్టాల గురించి అవగాహన కార్యక్రమన్ని హమహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ ఆధ్వరాయంలో మహిళా సాధికారిక కేంద్రం మరియు మిషన్ శక్తి, జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, మాట్లాడుతూ.. వర్క్ ప్లస్ అరేంజ్మెంట్, వరకట్న వేధింపులు లైంగిక వేధింపులు చైల్డ్ మ్యారేజ్ గురించి ఆశ మహిళలకు వివరించారు. మరియు పోక్స్ యాక్ట్ సంబంధిత అంశ్శాలను తెలియజేశారు. అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్స్181,1098,100 ఉపయోగించుకోవాలని, తెలియజేశారు. అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.... సైబర్ క్రైమ్ గురించి, సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ , గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత టీమ్ జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, ఫైనాన్షియల్ లెటర్స్, రమేష్ మరియు డా . రమేష్ డా . సారిక, మదన్మోహన్ ఎంపిహెచ్ ఈఓ, ఏసు మని పిహెచ్ఎన్ మార్త సూపర్వైజర్ ప్రియాంక గ్లోరీ, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను దేశంలో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 7 (నినాదం న్యూస్)** : నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు ఎంతో ప్రత్యేకత ఉందని తమ ప్రభుత్వం లో ఇందూర్ మార్కెట్ యార్డును దేశంలోని నంబర్ వన్ మార్కెట్ గా తీర్చదిద్దుతామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ గంజ్ (పాత గంజ్), హోల్ సెల్ విజిటేబుల్ మార్కెట్, శ్రద్ధనంద్ గంజ్( వ్యవసాయ మార్కెట్ యార్డ్ ) లను మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమీటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి, అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వేల్ఫర్ కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్, మార్కేటింగ్ అధికారులు పరిశీలించారు. నేతలు, వ్యవసాయ మార్కెట్ అధికారులు మార్కెట్కు వచ్చే రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. హోల్ సెల్ విజిటేబుల్ మార్కెట్ లో అధనపు షెడ్ ల నిర్మాణం కోసం ప్రతిపాధనలు రాగా వాటిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన గాంధి గంజ్ లో క్లాక్ టవర్ తో పాటు రిటైల్ వ్యాపారులకు సకల సౌకర్యాలు కలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దు అకాడమీ చైర్మెన్ తాహేర్ బిన్ హందాన్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ సముదాయాలలో..

# మౌలిక వసతులను త్వరలోనే పూర్తిచేస్తాం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 7 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ కి చెందిన "దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయ" లబ్ధిదారులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద విద్యుత్ సౌకర్యంతో పాటు మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి స్థానికులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద ఇప్పటికే అనేక ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతోపాటు బస్సు సౌకర్యాలను



ఏర్పాటు చేశామని, త్వరలోనే దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కూడా మౌలిక వసతులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ



శ్రీనివాస్ యాదవ్, గోపాల్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సౌకర్యం కల్పించేందుకే అమృత్ 2.0

- ఇల్లు లేని పేదలందరికీ నిష్పక్షపాతంగా ఇండ్లు ఇవ్వాలి
- ఎంపి డికె అరుణ

**కోడంగల్, జనవరి 7 (నినాదం న్యూస్):** ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా నిధులు మంజూరు చేసిందని మున్సిపాలిటీలో ప్రజలందరికీ అతి తొందరలోనే మంచి నీటిని అందించేందుకు కృషి చేయాలని ఎంపీ, డీకే. అరుణ అన్నారు. మంగళవారం అమృత్ 2.0 పథకం కింద కోడంగల్ కు మంజూరైన మంచినీటి ట్యాంకు నిర్మాణానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలలో అమలవుతున్నట్టే మన రాష్ట్రాన్నికి కూడా వస్తున్నాయన్నారు, గ్రామ పంచాయతీలకు , ఎన్ఆర్ఈజీఎస్, సిసి రోడ్లు, వైకుంఠ దామాలు, రైతు వేదికలకు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు అయిన నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిని ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉందన్నారు, గ్రామపంచాయతీ ఎన్నికలు అనంతరం ఎలాంటి ఆటంకం లేకుండా నిధులు వస్తాయి అన్నారు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పెద్ద ఎత్తున ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెట్టారన్నారు, కేంద్రం నుండి ఆవాస్ యోజన ద్వారా వస్తున్న నిధులు ఇందిరమ్మ ఇంటికి ఆవాస్ యోజన ద్వారా వస్తున్న ఇండ్లను జత చేసి ఇస్తున్నారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు పేరు పెట్టుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం



లేదన్నారు, ఆవాస్ యోజన కింద నిరుపేదలకు ఇస్తున్న ఇండ్లను ఆ పథకాన్ని రాష్ట్రంలో అదేవిధంగా కొనసాగించాలన్నారు, గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు వేశారని ఆ కమిటీలలో ఒక పార్టీకి సంబంధించిన వారే కాకుండా అన్ని పార్టీల వారికి సంబంధించి ఉండే విధంగా కమిటీలు ఉండాలన్నారు, ఇండ్లు లేని పేదవారికి మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు ఇవ్వాలన్నారు, రాష్ట్రంలో ఇల్లు లేని వారికి ఇల్లు ఇచ్చి రాష్ట్రంలో అందరికీ ఇండ్లు ఉండే విధంగా చూడాలన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గం లో నిష్పక్షపాతంగా నిరుపేదలందరికీ ఇక్కడి నుండే పార్టీలకతీతంగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి. మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్. బిజెపి నాయకులు పున్నం చంద్ లహోటి. కౌన్సిలర్ శంకర్ నాయక్. కటకం శివకుమార్. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మున్నీరు. ఎస్ఎం గౌసన్. తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి, జనవరి 7 (నినాదం న్యూస్):** పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానం నిలపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తాసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ పారదర్శక పాలనపై ధరణి, ల్యాండ్ కేసులు, కోర్టు కేసులు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఫారెస్ట్ భూ సమస్యలు, సంబంధిత అంశాలపై తాసిల్దారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్ ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి, ఆ ఫైల్ లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదే విధంగా ఆయా



భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్ర రెడ్డి, సంబంధిత తహసీల్దార్లు పాల్గొన్నారు.

## గ్రూప్ రాజకీయాలు పక్కన పెట్టి స్థానిక సంస్థల్లో కలిసి పనిచేయాలి

- రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షి

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 7 (నినాదం న్యూస్) :** జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూప్ రాజకీయాలను పక్కన పెట్టి ఐక్యంగా స్థానిక సంస్థల్లో కలిసి పని చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షి సూచించారు. నిజామాబాద్ పార్లమెంటు కార్యకర్తల సమావేశం మంగళవారం డిచ్ పల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసిసి ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, ప్రోటోకాల్ ఇన్‌ఛార్జ్ వేణుగోపాల్, ఇన్ ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు లు పాల్గొన్నారు. సమావేశానికి ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దీప్ దాస్ మున్షి మాట్లాడే సమయానికి కాంగ్రెస్ గ్రూప్ రాజకీయాలు బహిర్గతమయ్యాయి. ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు కష్టపడాలన్నారు. వేదికమీద ఉన్న, కింద ఉన్న అందరూ ఒకటేనని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లే ప్రధాన శత్రువులన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు క్షమించరానివన్నారు. పీసీసీ చీఫ్‌గా నిజామాబాద్‌కు చెందిన మహేష్ కుమార్ గౌడ్ ను ఎంపిక చేయబడిందని, త్వరలోనే జిల్లాకు మంత్రి పదవిని ఇస్తారని అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన కంటే పది రెట్ల అభివృద్ధి కాంగ్రెస్ ఏడాదిలో పాలనలో జరిగిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం సీట్లు గెలవాలని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే పదవులు దక్కుతాయన్నారు. 2



లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, కొన్ని సాంకేతిక కారణాల వలన కొంత మందికి రుణ మాఫీ జరగడంలో జాప్యం జరిగిందన్నారు. 2014కి ముందు కవిత ఆర్థిక స్థితిగతులు ఏంటి? సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఏడాదికి 5 వేల ఉద్యోగాలు ఇస్తే కాంగ్రెస్ నెలకు 5 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. 65 ఏళ్ల పాలనలో ముఖ్యమంత్రులు చేసిన అప్పు కంటే పదేళ్లలో కేసిఆర్ 7 లక్షలకు పైగా కోట్ల అప్పు చేసిందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసే లక్ష్యంగా అందరం అహర్నిశలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, అనుచిత వ్యాఖ్యలు ఖండించాల్సిన కేంద్ర మంత్రి కిషన్ కిషన్ రెడ్డి అర్థం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్ రేసులో అక్రమాలు జరిగాయని, జైలుకు వెళ్ళడానికి సిద్ధమన్న కేటిఆర్ ఇపుడు మాట మార్చారన్నారు. సుప్రీం కోర్టు కు వెళ్లినా తప్పించుకోలేరన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణ రావ్ మాట్లాడుతూ 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది కాబట్టి మరో పదేళ్ల అధికారంలో ఉండాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అందరికి న్యాయం జరుగుతుందని, కార్యకర్తలు నిరాశ, నిస్పృహకు లోను కాకుండా కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాలని సూచించారు. కేటీఆర్ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, 6800 కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని అప్ప జెప్పారని, 60 ఏళ్ల కల తెలంగాణ ఇస్తే ధనిక రాష్ట్రంను కేసీఆర్ అప్పుల పాలు చేశారన్నారు. కలిసికట్టుగా, సమిష్టిగా కలిసి ఉండి రెండు, మూడు మాసాలు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ పంట పండించిన వారికి రైతు భరోసా నిర్ణయం సరైందేనని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు త్వరలో న్యాయం జరుగుతుందని, స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటిసి, జడ్పిటిసిలుగా గెలుపించుకుందామన్నారు. కేసీఆర్ 10ఏళ్ల పాటు ప్రజాధనం వృధా చేశారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ సింగ్ సంతాప సభ కు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదన్నారు. కేటీఆర్ హైకోర్టులో వేసిన ఫాస్ట్ పిటిషన్ ను కోర్టు కొట్టి వేసిందని ఆయన ఏసీబీ ముందు హాజరుకావాల్సిందేనన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, సంజయ్ కుమార్ లతో పాటు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ, కార్పొరేషన్ల చైర్మన్లు మోహన్ రెడ్డి, తాహెర్, ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డిలతో పాటు నియోజకవర్గ ఇంచార్జిలు వినయ్ రెడ్డి, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## ఇది ప్రజా పాలన కాదు? రాక్షస పాలన!

- బీజేపీ కార్యాలయంపైదాడిని ఖండించిన బిజెపి యువ నాయకులు వైభవ్ రెడ్డి



**చేవెళ్ల, జనవరి 07(నినాదం న్యూస్):** రాష్ట్రంలో ప్రజా పాలన కాదు?రాక్షస పాలన కొనసాగుతుందని, ఇందుకు నిదర్శనం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయాల పై దాడి చేయడం, కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడిందని బిజెపి యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిదురి ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ కార్యాలయం ముట్టడిని బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి తీవ్రంగా ఖండించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నినాదం ప్రతినిధితో మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కిరాయి గుండాల పాలన సాగుతోందని, మరోసారి కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం బయటపడిందని అన్నారు. బిజెపి కార్యకర్తలపై కార్యాలయాలపై ప్రజా పాలన ముసుగులో రాక్షస పాలన కొనసాగిస్తూ కిరాయి గుండాలతో భౌతిక దాడికి దిగడం నీచ సంస్కృతి అని ఇలాంటి నీచమైన చర్యలు సరైనవి కావని, మండిపడ్డారు. బిజెపి కార్యాలయాల ముట్టడి పై పోలీసులకు ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ వారిని అదుపు ఎందుకు చేయలేకపోయిందని ప్రశ్నించారు. పోలీసు యంత్రాంగం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కు కొమ్ము కాస్తుందని ఇలాంటి భౌతిక దాడులు చేయడం సరికదని, దాడులకు రాష్ట్ర ప్రభుత్వం టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బాధ్యత వహించాలని, లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## రహదారి భద్రత సమిష్టి బాధ్యత

- రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి
- రోడ్ సేఫ్టీ ఆడిట్ తప్పనిసరి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్



**మెదక్ ప్రతినిధి, జనవరి 7 (నినాదం న్యూస్)** రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం అనేక రకాలుగా విశేష కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ అన్నారు. రోడ్ ప్రమాదాల నివారణ కి అన్నీ రకాల భద్రత చర్యలను తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం నాడు కలెక్టరేట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని,అతివేగం వల్ల వాహనాలు అదుపుతప్పి.. ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు.

### జిల్లా ఆరంభం అయ్యే దగ్గరి నుండి... ముగింపు ప్రాంతం వరకు...

పోలీస్, నేషనల్ హై వే, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ ద్వారా ప్రమాదాలు తరుచూ జరుగుతున్న ప్రాంతాలను గత సమావేశాలు చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని.. ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ముఖ్య ప్రదేశాలలో ప్రమాద సూచిక లు, మలుపు ల వద్ద స్పీడ్ లిమిట్ సూచికలు తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లా మీదుగా వెళ్తున్న నేషనల్ హైవే ప్రధాన రహదారి మీద ఎక్కువ గా ప్రమాదాలు జరుగుతున్నాయని.. దీని పైన నేషనల్ హైవే అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్ ప్రమాదాల పట్ల కాలేజ్ యాజమాన్యం యువత కి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం విశేష కృషి చేస్తుందని ట్రాఫిక్ ఉల్లంఘనలకు, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తనిఖీలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పరిరక్షిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ సర్దార్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా రవాణా శాఖ అధికారి,, మెదక్ మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని పోలీస్ యంత్రాంగం తరపున డీఎస్పీలు, సిఐలు, నేషనల్ హై వే , పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**-శబరిమలై వెళ్తున్న స్వాములకు ఆర్థిక చేయూత**
**-స్వాముల యాత్ర క్షేమంగా కొనసాగాలి**
**-మాజీ ఎంపీపీ సరిగోమ్ముల పావని వెంకటేష్**



**జమ్మికుంట, జనవరి 7 (నినాదం న్యూస్):** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ స్వామి దీక్ష తీసుకొని మాల విరమణ కొరకు శబరిమలై వెళుతున్న అయ్యప్ప స్వామి భక్తులు క్షేమంగా వెళ్లి రావాలని ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ సరిగోమ్ముల పావని వెంకటేష్ అన్నారు. మంగళవారం మండలంలోని రాచపల్లి గ్రామంలో 20 మంది అయ్యప్ప స్వామి దీక్షాపరులు ఇరుముడి కట్టుకొని దీక్ష విరమణ కొరకు శబరిమలై వెళుతుండగా వారి ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి హాజరైన వెంకటేష్ స్వాములకు దారి వెంట వారి చిరు ఖర్చుల కొరకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రముఖ వేద పండితులు సువర్ణ శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని వెళుతున్న స్వాములకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించి వారు క్షేమంగా వెళ్లి రావాలని వెంకటేష్ ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రామచంద్రు స్వాములు నిరంజన్ వేణు మహేష్ నుండి రమేష్ రాజు రాచపల్లి అనిల్ మాడుగుల హరీష్ శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టణ, మండల అధ్యక్షులకు ఘన సన్మానం



**జమ్మికుంట, జనవరి 7 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన కొల్లూరి కిరణ్ మేకల తిరుపతిని పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన కొల్లూరు కిరణ్ మొదటిసారి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన మేకల తిరుపతి భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని కాంగ్రెస్ పార్టీకి వారు విశిష్ట సేవ అందించాలని ఆమె కోరారు. నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు సూచనలతో పార్టీని ముందుకు నడిపించాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించి స్వీట్స్ తినిపించారు. కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత ఆలేటి సుశీల పుల్లా రాధా జూపాక మల్లేశ్వరి రేణుక లక్ష్మీ తిరుమల కరీమా స్నేహలత రెడ్డి రిబ్కా పాల్గొన్నారు.

## సమ్మె విరమించిన సివిల్ సప్లై కార్పొరేషన్ కార్మికులు



**జమ్మికుంట, జనవరి 7 (నినాదం న్యూస్) :** జనవరి ఒకటో తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్న సివిల్ సప్లై కార్పొరేషన్ కార్మికులు ఎట్టకేలకు తమ సమ్మెను విరమిస్తున్నట్లు వారు తెలిపారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు ఆదేశాల మేరకు జనవరి ఒకటో తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై గోదాములలో పనిచేస్తున్న కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడంతో సమ్మెను విరమిస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుండి యధావిధిగా తమ కార్యకలాపాలు కొనసాగుతాయని గ్రామాలలో ఉన్న రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరాలను కొనసాగిస్తామని వారు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జమ్మికుంట సంఘ పెద్దమనిషి సాంబమూర్తి ప్రకటనలో తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**-మెప్మా పిడి వేణుమాధవ్**



**జమ్మికుంట, జనవరి 7 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాలలో ఆర్థికంగా బలోపేతం అవుతున్న మహిళలు ఏర్పాటు చేసుకున్న యూనిట్లను మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ లు మంగళవారం సందర్శించారు. మహిళలు నెలకొల్పిన యూనిట్లను పరిశీలించి, యూనిట్ల లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే సదుద్దేశంతో మహిళలు వారు తీసుకున్న మహిళా సంఘాల రుణాల ద్వారా ఒక యూనిట్ ను ఏర్పాటు చేసుకొని, ఆ యూనిట్ నుండి ఆర్థికంగా ఎదగలన్నారు. ముందుగా వీధి వ్యాపారులకు నిర్మించిన వెండింగ్ జోన్స్ ప్రదేశాలను సందర్శించారు. వీధి వ్యాపారుల క్యాంప్ ను పిడి వేణుమాధవ్ సందర్శించారు. వీధి వ్యాపారులు విధిగా లోన్ తీసుకొని కట్టుకోవాలని అన్నారు. వీధి వ్యాపారులు ఋణాలు తీసుకున్న మాదిరిగానే, ఇన్స్యూరెన్స్ కూడా విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మానస, డి.ఈ.ఓ సతీష్, సిఎల్ ఏర్పిలు మంజుల, జ్యోతి, అర్పిలు విజయ, సరళ, అనూష, అభేద భాను, మాలతి, లత, షాహీన్ లతో పలువురు వీధి వ్యాపారులు, మహిళలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## విద్యార్థులకు స్నాక్స్ సదుపాయం



**జమ్మికుంట, జనవరి 7 (నినాదం న్యూస్):** హుజురాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉదయం , సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ ను గత నెల రోజులనుండి కొనసాగిస్తు న్నారు., ఈ క్రమంలో సాయంత్రం స్టడీ అవర్స్ కు హాజరయ్యే విద్యార్థులకు ఆకలి నుండి ఉపశమనానికి గాను కళాశాల అధ్యాపకుల ఆర్థిక సహకారంతో మంగళవారం సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ ను కళాశాల ప్రిన్సిపాల్ వి. అంజనేయరావు అందజేశారు. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మీరు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుతో పాటు,మీకు ఏమన్నా సందేహాలు ఉంటే సంబధిత అధ్యాపకులతో నివృత్తి చేసుకొని వందశాతం ఫలితాలు సాధించాలి అని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్?

**కరీంనగర్, జనవరి 7(నినాదం న్యూస్ ):** రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ పరంపర కొనసాగుతూనే ఉంది. సీఎం, మంత్రులు గురుకులాల బాట పట్టినా విద్యార్థుల హాస్టల్స్‌లో ఎలాంటి మార్పులు రావడం లేదు. రోజు రోజుకు విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతూ పిట్టల్లా రాలిపోతున్నారు.
తాజాగా కరీంనగర్ పట్టణం శర్మ నగర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రాత్రి 12గంట లకు విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో 19 మంది ని పాఠశాల సిబ్బంది ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.కాగా, రాష్ట్రంలోని గురు కుల, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ కేసులు రోజురోజుకు పెరు గుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపి స్తున్నారు.

# రైతులు, రైతు కూలీల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- **ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో వ్యవసాయ కూలీలకు ధీమా**
- **మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్, జనవరి 7(నినాదం న్యూస్ )** రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు వరంలాంటిందని, ఈ పథకం వారికి ధీమా కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పీసీసీ పిలుపు మేరకు కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లేక్సీకి పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు ఈ కొత్త పథకం ప్రభుత్వం అమల్లోకి తెస్తున్నదన్నారు. రైతు, రైతు కూలీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా ఈ పథకాలను అమలు చేయనున్నదన్నారు. కూలీలకు ఇబ్బంది తలెత్తకుండా ఆనాడు కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఏటా రైతు బంధు కింద 10 వేలు ఇస్తే, ప్రజా ప్రభుత్వం నేడు 12 వెలు ఇవ్వనున్నదని, వ్యవసాయం చేసుకోవునే రైతులకు రైతు భరోసా ఇస్తున్నామన్నారు.కోనుగోలు కేంద్రాలలో గత ప్రభుత్వం దోపిడీ చేసిందని, గత ప్రభుత్వం హయాంలో రైతులు కోనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాసే వారని,కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా వర్తించదని, సాగు చేసే రైతులకు మాత్రమే వర్తిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, , కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, పీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి,రాజేశం, మడుపు మోహన్, కర్ర ప్రసన్నరెడ్డి, ఎస్.ఎల్.ఎన్ గౌడ్, ఎండీ మొహసిన్ , శ్రావణ్, రాజేశం,పులి ఆంజనేయులు గౌడ్, రవీంద్రచారి, గోపగోని బసవయ్య గౌడ్, తాళ్లపల్లి సంపత్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కొండ్ర సురేశ్, శంకర్, ఇర్ఫాన్,బండారి రమేశ్, కొండల్ రావు, గంకిడి లక్ష్మారెడ్డి, పోల్ రమేశ్,రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో తగ్గేదేలే





- **రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్**
- **జనవరి 26న రైతు భరోసా నిధులు విడుదల**
- **సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

**జమ్మికుంట, జనవరి 7 (నినాదం న్యూస్) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ రాష్ట్రంలో ప్రజలు మెచ్చిన ప్రజాపాలన కొనసాగుతుందని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, జనవరి 26న రైతు భరోసా నిధులు విడుదల ప్రభుత్వం చేస్తుందని దానితోపాటు నూతన రేషన్ కార్డులను కూడా ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పేది లేదని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో తగ్గేదేలే అని ఆయన పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలు రైతులు అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. ఇంతకాలం రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూశారని వారి కలను సకారం చేస్తూ ముఖ్యమంత్రి గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైతు భరోసా నిధులను విడుదల చేస్తుండటం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. రైతు సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రులు పున్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కౌన్సిలర్ కుతాటి రాజయ్య మండల అధ్యక్షుడు లింగంపల్లి లింగారావు నాయకులు పాతకాల అనిల్ పంజాల అజయ్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు మానుపాటి సూర్య తాళ్లపల్లి శ్రీనివాస్ రాజేశ్వరరావు నాయకులు దొడ్డ సదానందం మొలుగూరి రమేష్ పాతకాల సతీష్ అనిల్ మైసా సురేష్ చందర్ ప్రవీణ్ శ్రీధర్ తిరుపతి తిరుపతి శ్రీను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థకు గురైన గురుకుల విద్యార్థినులను పరామర్శించిన సుడా చైర్మన్



**కరీంనగర్ జనవరి 7(నినాదం న్యూస్ ):** మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో అస్వస్థకు గరై ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన విద్యార్థినులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు.అస్వస్థకు గల కారణాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కాలిఫ్లవర్ కూర తిన్నామని రాత్రి పదకొండు గంటల సమయంలో కొందరికి కడుపు నొప్పి కొందరికి వాంతులు విరేచనాలు మొదలయ్యాయని నరేందర్ రెడ్డితో విద్యార్థినులు చెప్పారు.ముప్పై మంది విద్యార్థినులు అస్వస్థకు గురయ్యారని అందులో ఇరవై మంది స్వల్పంగా మిగితా పది మంది కొంత ఎక్కువగా ఎక్కువగా అస్వస్థకు గురయ్యారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. అస్వస్థకు గల కారణాలను ల్యాబ్ ద్వారా పరీక్ష చేయాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డిని నరేందర్ రెడ్డి కోరారు.సూపరింటెండెంట్ వీరారెడ్డి మాట్లాడుతూ స్వల్పంగా అస్వస్థకు గురైన విద్యార్థినులకు మందులు ఇచ్చి పంపించామని మిగితా వారికి చికిత్స చేసి పంపిస్తామని అస్వస్థ కు గల కారణాలను విశ్లేషించి నివేదిక అందజేస్తామని తెలిపారు.సుడా చైర్మన్ వెంట తాజొద్దిన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మెరాజ్,అశ్రాఫ్,బషీర్, మామిడి సత్యనారాయణ రెడ్డి,నదీమ్,ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

### మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో

## బంగారు పథకాలు సాధించిన విజేతలకు సన్మానం



**కరీంనగర్, జనవరి 7(నినాదం న్యూస్ ):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.ఇటీవల హైదరాబాదులోని గచ్చిబౌలిలో జరిగిన నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో రన్నింగ్ వాకింగ్ విభాగములలో ప్రథమ స్థానం పొంది గోల్డ్ మెడల్ సాధించిన పెంచాలా కిషన్ రావు, మహిళా భిభాగంలో పథకం సాధించిన బండి రాధ, కోచ్ నీలం పద్మా లక్ష్మణ్ ను స్టేడియంలో శాలువా,పూల బొకేలతో ఘనంగా సన్మానించడం జరిగింది, 3 బంగారు పతకాలు సాధించిన కిషన్ రావు, రజిత పథకం సాధించిన బండి రాదా కరీంనగర్ జిల్లాకు రాష్ట్రస్థాయిలో పేరు తేవడం చాలా అభినందనీయం. అలాగే వీరికి కోచింగ్ ఇచ్చిన నీలం లక్ష్మణ్ కు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ బాధ్యులు గుడిపాటి రమణారెడ్డి, అన్నమనేని సుధాకర్ రావు,జగదీశ్వర్ గౌడ్, గొట్టుముక్కుల రవీందర్, కెముసారం తిరుపతి చాడ రవీందర్ రెడ్డి, ఒల్లాల శ్రీనివాస్ గౌడ్, దాసరి అశోక్, తిరుపురం సత్తన్న ,బండవరం సుమన్, వేల్పుల వెంకటేష్, పిల్లి కిషోర్ గౌడ్, ఆడెపు కమలాకర్, బచ్చన్ సింగ్ ,చాడ శ్రీధర్ రెడ్డి ,చెన్నాడీ రవీందర్ రెడ్డి ,గంగరాజు, పొన్నం రాజు, మిర్యాల శ్రీధర్ రెడ్డి, తోడుపునూరి శ్రీనివాస్, డా పార్థసారథి, నాగేంద్ర శర్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన నాయకులు



**కరీంనగర్, జనవరి 7(నినాదం న్యూస్ ):** కరీంనగర్ శర్మ నగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ లో 23 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురయ్యారు. వారిని జిల్లా బీసీ సంఘం నాయకులు కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వివరాలు అడిగి పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెసిపెద్ది శ్రీధర్ రాజు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, సంక్షేమ హాస్టల్లో గురుకుల హాస్టల్‌లో విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురైన సంద ర్భాలు ఈ రాష్ట్రంలో అనేకం ఉన్నాయి బీసీ హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మేస్చార్జిలను పెంచినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవడమే కాకుండా ఫుడ్ పాయిజన్ వల్ల ఆసుపత్రి పాలు అవ్వడం పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఇవాళ సంక్షేమ హాస్టల్లో జరుగుతున్నటువంటి సంఘటనలే ఉదాహరణ. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్లపై నిర్లక్ష్యంగా వహించినటువంటి బీసీ సంక్షేమ హాస్టల్లో అధికారులపై చర్యలు తీసుకొని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ సంఘాల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నాం.. మూడు, నాలుగు రోజులు నిల్వ ఉన్నటువంటి కూరగాయలను వండి విద్యార్థులకు అందించడం వల్ల విద్యార్థులు అస్వస్థకు గురై హాస్టల్‌లో భోజనం చేయాలంటేనే భయప డే పరిస్థితి నెలకొంది అన్నారు. నాసిరకం సరుకులు పంపిస్తున్నటు వంటి కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గుంటిస్వరూ పాశ్యాం, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరి శెట్టి రాజేష్ గౌడ్, సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి,బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కొడిమ్యాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా

- **పూడూరు నుంచి కొడిమ్యాల వరకు భారీ బైక్ ర్యాలీ**
- **అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్వగ్రామం కొడిమ్యాలలో జన నిరాజనం**



**కరీంనగర్, జనవరి 7(నినాదం న్యూస్):** రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత కొడిమ్యాల గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులను పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు.పూడూరు చౌరస్తాలో ఛత్రపతి శివాజీ,వివేకానంద విగ్రహాలకు పూలమాలవేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. పూడూరు నుండి కొడిమ్యాల వరకు దారి పొడుగునా జననిరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగము నుండి రాజకీయ రంగంలోకి అడుగుపెడుతున్న తనకు కొడిమ్యాల వాసులు మద్దతుగా నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తన స్వగ్రామమైన కొడిమ్యాల మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని.. కొడిమ్యాల లో ఒక యూనివర్సిటీతో పాటు చిలుక వాగు పునరుద్ధరణతో పాటు నిరుద్యోగ యువత కోసం ఇండస్ట్రీని నెలకొల్పుతానని తన స్వగ్రామంలో పార్టీలకతీతంగా రావడం సంతోషంగా ఉందని అన్నారు.నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో గత 120 రోజులుగా మారుమూల ప్రాంతాల్లో పర్యటించారని.. ఎక్కడికి వెళ్లినా తమ విద్యాసంస్థలలో చదివిన పూర్వ విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు.. మేము ప్రయోజకులయ్యామని.. మాకు సేవ చేసుకునే అవకాశం వచ్చిందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేము సైతం మీకు అండగా ఉంటామని అంటున్నారని తన గెలుపులో కొడుమ్యాల వాసులు భారీ మెజార్టీ తేవాలని ఆకాంక్షించారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున కుల సంఘాలు యువజన సంఘాలు వివిఎన్ఆర్ బాల్యమిత్రులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల గొంతుకనై శాసనమండలిలో గర్జిస్తా

- **జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి**
- **పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**



**కరీంనగర్, జనవరి 7(నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో ఉన్న పట్ట బద్రులను కలిసిమద్దతు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పట్టభద్రులతో మాట్లాడుతూ,ప్రైవేట్ పాఠశాలలకు సంరక్షణ చట్టం అవసరం ఉందని దీనికోసం 2018 లోనే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రైవేట్ బిల్లు పెట్టించామని తదనంతరం వచ్చిన గవర్నమెంట్ దానిని పట్టించుకోక మరుగున పడేసిందని ప్రశ్నించే గొంతుకను మండలికి పంపిస్తే తిరిగి ప్రైవేటు బిల్లు కై కృషి చేస్తానని అన్నారు.ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనములుకై కృషి చేస్తానని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు. జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజా సమస్యల కొరకు ప్రజాసేవకై పని చేస్తున్నానని అన్నారు.పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తదితరులు కరీంనగర్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా పచ్చునూరి సురేందర్, బండ శ్రీకాంత్ వివిధ పాఠశాల కరస్పాండెంట్లు పండుగ రమేష్, అనంతుల శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా ట్రస్మా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీ కాళ్లు బలహీనంగా ఉన్నాయా.. వీటిని తినండి.. దృఢంగా మారుతాయి..!

శరీరంలోని అన్ని అవయవాలు బలంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్రతి ఒక్క అవయవం ఆరోగ్యంగా, దృఢంగా ఉంటేనే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ క్రమంలోనే కొందరు శరీరం ఎంత దృఢంగా ఉన్నప్పటికీ కాళ్లు బలహీనంగా ఉంటాయి. అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా ఉంటుంది. అలాగే కండరాల నిర్మాణం కూడా సరిగ్గా ఉండదు. దీంతో పాదాల నొప్పులు వస్తుంటాయి. అయితే సరైన ఆహారం తీసుకుంటే శరీరంలోని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. కాళ్లు ఆరోగ్యంగా ఉండి కండరాల నిర్మాణం జరగాలంటే ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. పలు ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కాళ్లను దృఢంగా ఉంచుకోవచ్చు. కాళ్లలో ఉండే కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. ఇక అందుకు ఏమేం ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**చికెన్..**

చికెన్‌ను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. అయితే చికెన్‌లో లెగ్ పీస్‌లను తింటుంటారు. ప్రోటీన్లు కావాలంటే చికెన్ బ్రెస్ట్ పీస్‌లను తినాలి. లెగ్ పీస్‌లకు కొవ్వు బాగా ఉంటుంది. కనుక లెగ్ పీస్‌లను తినకూడదు. బ్రెస్ట్ పీస్‌లలో ప్రోటీన్లు ఉంటాయి. కనుక బ్రెస్ట్ పీస్‌లను తింటే కండరాలకు బలం కలుగుతుంది. ముఖ్యంగా కాళ్లలో ఉండే కండరాలు నిర్మాణం అవుతాయి. కండరాలు దృఢంగా మారుతాయి. అదేవిధంగా పెరుగును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. దీంతోపాటు కండరాలకు బలం కలుగుతుంది. పెరుగును తింటున్నా కూడా కాళ్లు బలంగా మారుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి. పెరుగులో ఉండే ప్రొబయోటిక్ ఆహారాలు, ప్రోటీన్లు కండరాలకు మేలు చేస్తాయి. కనుక పెరుగును రోజూ తినాలి.

**పనీర్..**



పనీర్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. పనీర్ ద్వారా మనకు ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీంతో కండరాల నిర్మాణం జరుగుతుంది. కాళ్లు బలహీనంగా ఉన్నవారు పనీర్ ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కాళ్లలోని కండరాలు దృఢంగా మారుతాయి. కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే పాలకూరను తినడం వల్ల కూడా కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల శరీరానికి కావల్సిన క్యాల్షియం లభించడంతోపాటు ప్రోటీన్లు కూడా అందుతాయి. దీంతో కాళ్లు దృఢంగా మారుతాయి. అలాగే కాళ్లు బలంగా మారాలంటే చిలగడదుంపలను కూడా తినవచ్చు. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావల్సిన ప్రోటీన్లను, శక్తిని అందిస్తాయి.

**చియా విత్తనాలు..**

ఇక సముద్రపు చేపలను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు ఈ చేపలను తింటే మంచిది. దీంతో మన శరీరానికి కావల్సిన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి కండరాల నిర్మాణానికి ఎంతగానో దోహదం చేస్తాయి. దీంతో కాళ్లు దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి. అలాగే క్వినోవాను కూడా తినవచ్చు. ఇవి శరీరానికి ఎంతో శక్తిని అందిస్తాయి. కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. ప్రోటీన్లను అందిస్తాయి. దీని వల్ల కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అదేవిధంగా చియా విత్తనాలను కూడా తినవచ్చు. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావల్సిన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి కాళ్లను బలంగా మారుస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల కాళ్లు బలంగా మారుతాయి. శరీరానికి కూడా శక్తి లభిస్తుంది.

# చలికాలమంటే భయం!



మా అబ్బాయి వయసు అయిదేండ్లు. చలికాలం మొదలైందంటే చాలు జలుబు, దగ్గుతో బాధపడుతుంటాడు. డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే నెబ్యులైజర్ వాడమన్నారు. వాడితే తగ్గిపోతుంది. ఇలా ఎండకాలం వచ్చేదాకా నెబ్యులైజర్ వాడాల్సి వస్తుంది. మిగతా కాలంలో బాగానే ఉంటాడు. ఈ సమస్యకు పరిష్కారం సూచించగలరు?

మీ బిడ్డకు శ్వాసనాళాలు కుంచించుకుపోయే 'హైపర్ యాక్టివ్ ఎయిర్‌వే డిసీజ్' ఉండి ఉండొచ్చు. చల్లని వాతావరణం, దుమ్ము, కాలుష్యం, శ్వాస సంబంధమైన ఇన్ఫెక్షన్ల బారినపడినప్పుడు కొందరిలో శ్వాసనాళాలు కుంచించుకుపోతాయి. ఇలా జరిగినప్పుడు పిల్లల్లో పిల్లికూతల వంటి చప్పుడు వస్తుంది. ఇది పెద్దవాళ్లలో ఉండే ఆస్తమా లాగా ఉంటుంది. ఈ సమస్యకు నెబ్యులైజర్ ఉపశమనం కలిగిస్తుంది. బిడ్డకు పదేపదే ఇలా జరుగుతుంటే దీని నివారణ కోసం చికిత్స కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇన్‌హేలర్ వాడాలి. మన సమాజంలో ఇన్‌హేలర్ వాడకం పట్ల అపోహలు, భయాలు ఉన్నాయి. ఇన్‌హేలర్ తక్కువ డోసులో సమస్య తీవ్రతను తగ్గిస్తుంది. మీ బాబుని శ్వాసకోశ నిపుణులకు చూపించండి. ప్రివెంటివ్ థెరపీ, ఇన్‌హేలర్ థెరపీ అవసరాన్ని బట్టి తీసుకోండి. ఏ కారణం వల్ల ఈ సమస్య వస్తుందో గుర్తించడం అన్నిటికన్నా ముఖ్యమైన విషయం. సమస్యకు కారణం తెలిస్తే పిల్లల్ని దానికి దూరంగా ఉంచితే అది పరిష్కారమైనట్టే. డైరీ పెట్టుకుని ఎప్పుడు ఇబ్బంది పడుతున్నాడు? ఎంత తీవ్రంగా ఉంది? మందు ఇస్తే, దాని ప్రభావాన్ని రాస్తూ పోవాలి. అలాగే ఎదుగుదల ఎలా ఉందో కూడా రాయాలి. పెరుగుతున్న వాతావరణ కాలుష్యం కూడా దీనికి కారణం కావొచ్చు. మీ బిడ్డ సమస్య ఆస్తమా అయి ఉండొచ్చు. మీ ఇంట్లో ఎవరికైనా ఎలర్జీ, ఆస్తమా వంటి లక్షణాలు ఉన్నదీ, లేనిదీ చెప్పలేదు. ఆస్తమా అంటే చాలామంది భయపడతారు. పద్ధతి ప్రకారం వైద్యం చేస్తే ఆస్తమాను తగ్గించవచ్చు. ఇప్పుడు మీరు రెండు ముఖ్యమైన పనులు చేయాలి. బిడ్డకు పోషకాహారం ఇవ్వడం ద్వారా ఈ అనారోగ్య సమస్యను తట్టుకునేలా సిద్ధం చేయడం మొదటిది. పిల్లల శ్వాసకోశ వైద్యులు సూచించిన మందులు, ఇన్‌హేలర్ వాడటం రెండోది. వీటివల్ల కొంత ఉపశమనం లభించవచ్చు.

# షుగర్ ఉన్నవారు రాత్రిపూట ఎన్ని చపాతీలను తింటే మంచిది..?

ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికే షుగర్ వ్యాధి వచ్చేది. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. అయితే డయాబెటిస్ రాగానే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. షుగర్ కంట్రోల్ లో ఉంటే దీర్ఘకాలం పాటు జీవించవచ్చని అంటున్నారు. అయితే డయాబెటిస్ కంట్రోల్ అవ్వాలంటే డాక్టర్లు ఇచ్చే మందులను తప్పనిసరిగా క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. దీంతోపాటు రోజుకు తగినంత నిద్ర పోవాలి. నీళ్లను తాగాలి. అదేవిధంగా డైట్‌ను కూడా పాటించాల్సి ఉంటుంది. డయాబెటిస్ వచ్చిన వారు ఏ ఆహారాన్ని పడితే దాన్ని తినకూడదు.



**బరువు తగ్గాలి..**

షుగర్ వ్యాధి ఉన్నవారు తీసుకునే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా బరువును తగ్గించుకోవాలి. దీంతో ఆటోమేటిగ్గా షుగర్ కూడా కంట్రోల్ అవుతుంది. అయితే బరువు తగ్గడంతోపాటు ఆ బరువు నియంత్రణలో ఉండేలా చూడాలి. దీంతో షుగర్ లెవల్స్ ఎప్పటికీ పెరగకుండా ఉంటాయి. దీనికి గాను ఎప్పటికీ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా బరువును పెంచే ఆహారాలను తినకూడదు. ఇవి షుగర్ లెవల్స్‌ను కూడా పెంచుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. షుగర్ ఉన్నవారు ఆహారం విషయంలో మాత్రం అనేక జాగ్రత్తలను పాటించాల్సిందే. లేదంటే షుగర్ కంట్రోల్ అవదు.

**పుల్కా మాదిరిగా చేసి తినాలి..**

ఇక డయాబెటిస్ ఉన్నవారు చపాతీలను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే రైస్‌తో పోలిస్తే చపాతీల గ్లైసీమిక్ ఇండెక్స్ కాస్త తక్కువగా ఉంటుంది. పైగా గోధుమ పిండిలో ఫైబర్ ఉంటుంది కనుక చపాతీలను తింటే అంత త్వరగా షుగర్ లెవల్స్ పెరగవు. అందువల్లనే చాలా మంది రాత్రి పూట భోజనంలో అన్నంకు బదులుగా చపాతీలను తింటుంటారు. బరువు తగ్గాలనుకునే వారు కూడా తమ డైట్‌లో చపాతీలను చేర్చుకుంటారు. రాత్రి పూట రెండు చపాతీలను నూనె లేకుండా పుల్కా మాదిరిగా కాల్చుకుని తింటే ఎంతో మేలు జరుగుతుంది. అయితే రాత్రి పూట ఎన్ని చపాతీలను తినాలని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎన్ని చపాతీలు తినాలంటే..?**

చపాతీల్లో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. వీటిల్లో ఫైబర్ ఉంటుంది కనుక వీటిని తింటే జీర్ణక్రియ కూడా మెరుగు పడుతుంది. అయితే రాత్రి పూట 30 నుంచి 50 గ్రాముల మేర పిండి పదార్థాలు లభిస్తే చాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంటే మీడియం సైజ్ ఉన్న చపాతీలు అయితే 2 లేదా 3 చాలు. పెద్దవి అయితే 2 చాలు అని వైద్యులు చెబుతున్నారు. ఇలా చపాతీలను తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, దీంతోపాటు షుగర్ లెవల్స్ కూడా తగ్గుతాయని అంటున్నారు. అయితే కొందరు అన్నం మానేస్తున్నామని చెప్పి చపాతీలను అధికంగా తింటారు. ఇలా చేసినా కూడా అనర్థమేనట. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయని అంటున్నారు. కనుక రాత్రి పూట పరిమిత మోతాదులో చపాతీలను తింటేనే వీటి ద్వారా ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు.

# మెంతినీళ్లతో మేలు




భారతీయుల వంటల్లో మెంతులు తరచుగా వాడుతూనే ఉంటారు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మెంతుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్‌తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మెంతుల నీళ్లు తాగడం వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకుందాం. మెంతి నీళ్లు తాగడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులోకి వస్తాయి. మెంతినీళ్లు పొట్టను శుద్ధి చేస్తాయి. మలబద్ధకం, ఎసిడిటీ, కడుపుబ్బరం లాంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. క్రమం తప్పకుండా మెంతినీళ్లు తాగుతూ ఉంటే ఊబకాయం తగ్గుతుంది. అయితే, మెంతులు వేడిచేస్తాయి. కాబట్టి గర్భిణులు వైద్యుడి సలహా మేరకే వాడాల్సి ఉంటుంది.

**మెంతినీళ్ల తయారీకి..**

ఒకటిన్నర టీ స్పూన్ల మెంతులను ఓ గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టాలి. పొద్దున ఈ నీళ్లను వడగట్టి పరగడుపునే తాగేయాలి.





NINADAM
# MARKET



# వెలుగులోకి నయా స్కామ్..

## ఆర్డర్ చేయకుండా ఇంటికి వస్తువు వస్తే ఇక అంతే..!



మీరు ఆన్ లైన్ లో ఎలాంటి ఆర్డర్ చేయకుండానే ఇంటికి పార్సిల్ వచ్చిందా. దానిలో రోల్డ్ గోల్డ్ ఆభరణాలు, గాడ్జెట్లు వంటి చౌక వస్తువులు ఉన్నాయా. అయితే జాగ్రత్తగా ఉండండి. అది స్కామర్లు పంపిన పార్సిల్ కావచ్చు. వాటిని తీసుకోవడం వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి నష్టం జరగదు. కానీ మీ పేరును ఉపయోగించి మరో ఖాతాదారుడికి నష్టం కలిగించడానికి స్కామర్లు ప్రయత్నిస్తారు. బ్రషింగ్ స్కామ్ అని పిలిచే ఈ మోసాన్ని అమెజాన్, అలీ ఎక్స్ ప్రెస్ వంటి ఆన్ లైన్ షాపింగ్ సైట్లలో కొందరు స్కామర్లు చేస్తున్నట్లు గుర్తించారు. ఖాతాదారుల నమ్మకాన్ని ఎర చూపి ఈ మోసానికి పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో ఆన్ లైన్ మార్కెట్ బాగా విస్తరించింది. వివిధ ఇ-కామర్స్ సైట్లలో షాపింగ్ చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు. నిత్య జీవితంలో ఉపయోగపడే అనేక వస్తువులు వీటిలో లభిస్తున్నాయి. వందల కొద్దీ ఉండే వస్తువులలో నచ్చిన దాన్ని కొనుగోలు చేయవచ్చు. మనం ఎంచుకున్న వస్తువు ఇంటి గుమ్మం ముగింటకే వచ్చి అందిస్తున్నారు. దీంతో ఇ-కామర్స్ మార్కెట్ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. సాధారణంగా ఇ-కామర్స్ సైట్ లో ఒక వస్తువును కొనుగోలు చేయాలనుకున్నప్పుడు దాని మీద వచ్చిన సమీక్ష (రివ్యూ)లను చదువుతాం. మనకన్నా ముందు ఆ వస్తువును కొనుగోలు చేసిన వారు వాటిని రాస్తారు. సమీక్షలో ఆ వస్తువు నాణ్యత, మన్నిక గురించి మంచిగా చెబితే వెంటనే కొనుగోలు చేస్తాం. ఈ నమ్మకాన్ని స్కామర్లు తమ వ్యాపారానికి పెట్టుబడిగా మలుచుకుంటున్నారు. బ్రషింగ్ స్కామ్ గా పిలిచే ఈ మోసం ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీనిలో భాగంగా స్కామర్లు ఇ-కామర్స్ ప్లాట్ ఫాంలలో నకిలీ ఖాతాలను రూపొందిస్తారు. కొందరి చిరునామా, ఫోన్ నంబర్లు తదితర వాటిని సేకరించి పెట్టుకుంటారు. వాటిని ఉపయోగించి వారి సొంత ఉత్పత్తుల కోసం ఆర్డర్లు చేస్తారు. తమ నాసిరకం ఉత్పత్తులు, నాణ్యత లేని ఎలక్ట్రానిక్ పరికరాలను గతంలో సేకరించిన చిరునామాలకు పంపిస్తారు. నిబంధనల ప్రకారం.. ఇ-కామర్స్ సంస్థ నుంచి ఆయా చిరునామాలకు వస్తువులు డెలివరీ అవుతాయి. అనంతరం స్కామర్లు తమ అసలు పని మొదలు పెడతారు. డెలివరీ తీసుకున్న వ్యక్తి పేరు మీద సమీక్షలు రాస్తారు. తమ నాసిరకం ఉత్పత్తుల గురించి గొప్పగా ప్రచారం చేస్తారు. ఆ సైట్ వస్తువుల గురించి వెతుకుతున్న కస్టమర్లు ఇలాంటి స్కామర్ల రివ్యూలను చదువుతారు. వాటిలో వస్తువుల నాణ్యత బాగుందని కితాబు ఇవ్వడంతో వాటిని కొనుగోలు చేస్తారు. బ్రషింగ్ స్కామ్ అనే పదం చైనీస్ ఇ-కామర్స్ నుంచి ఉద్భవించింది. దీని ద్వారా స్కామర్లు నకిలీ ఆర్డర్లు చేసి, తమ వస్తువులను మార్కెటింగ్ చేస్తారు. అతి చవకగా దొరికే వాటిని కొందరు వినియోగదారులకు పంపుతారు. అనంతరం వారి పేరును ఉపయోగించి, చ్ఛాలా మందిని మోసం చేస్తారు.

## రైలు ఎక్కేటప్పుడు మీరు తప్పులు చేస్తే

# జరిమానా, జైలు శిక్ష!

రవాణా వ్యవస్థలో భారతీయ రైల్వేలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ప్రతిరోజు లక్షలాది మంది ప్రయాణికులు రైలులో ప్రయాణిస్తున్నారు. మన ఇండియన్ రైల్వేలో ఎన్నో నియమ నిబంధనలు ఉన్నాయి. వాటిని ఉల్లంఘించిన ప్రయాణికులపై భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశాలు ఉంటాయి. అవేంటో చూద్దాం.. భారతీయ రైల్వేలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు కొన్ని పొరపాట్లు చేస్తుంటారు. కానీ ఈ తప్పులు సమస్యలుగా మారే అవకాశం ఉంది. దీని కారణంగా అతనికి జరిమానా విధించబడుతుంది. భారతీయ రైల్వేలు అన్ని నియమ నిబంధనలు అమలు చేస్తుంటాయి. ప్రయాణికులెవరైనా రైలెక్కేటప్పుడు కొన్ని పొరపాట్లు చేస్తుంటారు. వారికి భారతీయ రైల్వేలు కూడా భారీగా జరిమానా విధిస్తుంటాయి. అంతేకాదు కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష పడే అవకాశం కూడా ఉంటుంది. భారతీయ రైల్వేలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు కొన్ని పొరపాట్లు చేస్తుంటారు. కానీ ఈ తప్పులు సమస్యలుగా మారే అవకాశం ఉంది. దీని కారణంగా అతనికి జరిమానా విధించబడుతుంది. భారతీయ రైల్వేలు అన్ని నియమ నిబంధనలు అమలు చేస్తుంటాయి. ప్రయాణికులెవరైనా రైలెక్కేటప్పుడు కొన్ని పొరపాట్లు చేస్తుంటారు. వారికి భారతీయ రైల్వేలు కూడా భారీగా జరిమానా విధిస్తుంటాయి. అంతేకాదు కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష పడే అవకాశం



కూడా ఉంటుంది.

రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు చెత్తాచెదారం వేస్తారు. ఇదిలా ఉండగా, రైల్వే స్టేషన్‌లోని అధికారులు, రైల్వే సెక్యూరిటీ ఫోర్స్‌తో కలిసి చెత్తవేసే వారిపై నిఘా ఉంచారు. అక్కడికక్కడే పట్టుబడితే రూ.500 జరిమానా విధిస్తారు. అందుకే రైల్వే స్టేషన్‌లలో జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. స్టేషన్‌లో ప్రతిరోజు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో రైల్వే స్టేషన్లు, రైళ్లు, ప్లాట్‌ఫారమ్‌లపై చెత్త వేయవద్దని సూచిస్తుంటారు అధికారులు.

అలాగే రైల్వే లైన్ దాటుతూ పట్టుబడితే లేదా రైల్వే ప్రాంగణంలో గొడవలకు దిగినా రైల్వే అధికారులు పరిశీలిస్తుంటారు. మీరు వీటిలో ఏదైనా చేస్తూ పట్టుబడితే, మీరు భారీ జరిమానా చెల్లించవలసి ఉంటుంది. కారణం లేకుండా ట్రైన్‌లో చైన్ లాగి రైలును ఆపితే అది కూడా నేరమే. మీరు జైలుకు కూడా వెళ్లవచ్చు. అంతే కాకుండా రైలులో బిగ్గరగా మాట్లాడటం, గొడవలు చేయడం, ఇతర ప్రయాణికుల పట్ల దురుసుగా ప్రవర్తించినా కూడా శిక్షార్హులే. ఇది మాత్రమే కాదు, రైలులోట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ (%ఖజు%) చెకింగ్ కోసం వచ్చినప్పుడు ఇష్టానుసారంగా మాట్లాడటం, దురుసుగా ప్రవర్తించినట్లయితే, భారతీయ రైల్వే మీపై కూడా చర్య తీసుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో ప్రయాణికులు ప్లాట్‌ఫారమ్ అంచున నిలబడటం, మీరు పసుపు గీతను దాటడం చేస్తుంటారు. అలా చేసిన పొరపాటే. ఎందుకంటే అలా చేయడం వలన రైలు వచ్చే సమయంలో ఎల్లో లైన్‌కు వెలుపల నిలబడాలి. ఈ నిర్లక్ష్యానికి మీరు రైల్వే చట్టంలోని సెక్షన్ 147 ప్రకారం రూ. 500 చెల్లించవలసి ఉంటుంది. కొన్నిసార్లు రైలు రద్దీగా ఉన్నప్పుడు పురుషులు, మహిళలు వారి కోచ్‌లో కాకుండా ఇతర కోచ్‌లలో ఎక్కుతారు. లేదా వికలాంగుల కోచ్‌లో కూర్చుఉంటారు. అలా చేసిన తప్పే. జరిమానాతో పాటు జైలు శిక్ష విధించవచ్చు.

# థాయిలాండ్‌కు పర్యాటకుల క్యూ..

## 2024లో ఎంతమంది సందర్శించారంటే..?

ఉరుకులు, పరుగుల జీవితంలో పడి కొట్టుమిట్టాడుతున్న వారందరూ ఏ మాత్రం ఖాళీ దొరికినా పక్షుల్లా ఎగిరిపోవాలనుకుంటారు. ముఖ్యంగా విదేశాల్లో పర్యటించడానికి ఆసక్తి చూపుతారు. అక్కడి అడవులు, బీచ్ లు, ఇతర చారిత్రక ప్రదేశాల్లో విహరించాలనుకుంటున్నారు. ఇలాంటి వారందరికీ థాయిలాండ్ ఘన స్వాగతం పలుకుతోంది. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ఆ దేశానికి వెళ్లడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2024లో దాదాపు 35 మిలియన్ల అంతర్జాతీయ పర్యాటకులు థాయిలాండ్ వెళ్లారు. థాయిలాండ్ కు ప్రధాన ఆదాయ వనరు పర్యాటకమే. కోవిడ్ మహమ్మారి రాక ముందు అనేక లక్షల మంది పర్యాటకులు ఆ దేశానికి వెళ్లేవారు. అక్కడి బీచ్ లు, అందమైన ప్రదేశాల్లో సందడి చేసేవారు. దాదాపు ఏడాది పొడవునా సందర్శకులతో కిటకిటలాడేది. 2019లో సుమారు 39 మిలియన్ల అంతర్జాతీయ పర్యాటకులు విచ్చేశారు. అనంతరం కోవిడ్ రావడం, ప్రయాణాలకు ఆంక్షలు పెరగడంతో పర్యాటకం బోల్తా పడింది. కోవిడ్ అనంతరం ఆంక్షలను తొలగించినా పుంజుకోలేదు. ఇప్పుడు 2024లో 35 మిలియన్లకు చేరడంతో కొత్త ఉత్సాహం వచ్చింది. వచ్చే సంవత్సరం మరింత పెరుగుతుందని ఆశిస్తున్నారు. థాయిలాండ్ కు వచ్చే అంతర్జాతీయ పర్యాటకుల్లో భారతీయులు ఎక్కువ మంది ఉండడం విశేషం. మొదటి స్థానంలో మలేషియా, రెండో స్థానంలో ఇండియా, మూడో



స్థానంలో చైనా కొనసాగుతున్నాయి. పర్యాటకులను ఆకర్షించడానికి థాయిలాండ్ అనేక చర్యలు చేపడుతోంది. వీసా నిబంధనల సడలింపు, స్వలింగ సంపర్కులకు చట్టబద్ధత కల్పించడం వంటి అంశాలు అనుకూలంగా మారాయి. అంతర్జాతీయ రాకపోకలు పెంచడానికి భారత్, చైనాతో పాటు అనేక దేశాల ప్రయాణికులకు ఉచిత వీసాలు అందిస్తోంది. పర్యాటకంగా వచ్చే ఏడాది మరిన్ని లక్ష్యాలను థాయ్ ప్రభుత్వం నిర్దేశించుకుంది. 2025లో సుమారు 39 మిలియన్ల ప్రయాణికులను స్వాగతించాలని భావిస్తోంది. కరోనా పూర్వం ఉన్న స్థితికి రావాలని చర్యలు చేపడుతోంది. భారతీయ ప్రయాణికులకు థాయ్ ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోంది. వీసా రహిత విధానాన్ని ప్రవేశపెట్టింది. వీసా అవసరం లేకుండానే సుమారు 60 రోజుల పాటు ఆ దేశంలో ఉండే వీలుంటుంది. దీని ద్వారా ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించుకుంది. భారతీయులు 60 రోజుల పాటు వీసా లేకుండా ఆ దేశంలో పర్యటించవచ్చు. దాని కన్నా ఎక్కువ రోజులు థాయిలాండ్ లో ఉండాలనుకునేవారు రాయల్ థాయ్ ఎంబసీ లేదా కాన్సులేట్ ద్వారా వీసాను పొందాలి.

పర్యాటకులు సంఖ్య విపరీతంగా పెరగడానికి థాయిలాండ్ వ్యూహాత్మక విధానాలే కారణమని తెలుస్తోంది. 2024 డిసెంబర్ 7 నాటికే ఆ దేశం తన వార్షిక లక్ష్యాన్నిఅధిగమించి, 35,047,501 మంది సందర్శకులను అనుమతించింది. 93 దేశాల పౌరులకు వీసా మినహాయింపులు, 60 రోజుల పాటు వీసా రహితంగా పర్యటించే అవకాశం, కీలకమైన ఆరు సరిహద్దుల వద్ద టీఎం.16 ఇమ్మిగ్రేషన్ ఫారాలను తొలగించడం వంటి వాటి కారణాలు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించాయి.

## 3 రోజులు త్రాగునీటి సరఫరా నిలిపివేత...

- ఈ.ఈ.మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్
- జనవరి 7 నుంచి జనవరి 9 వరకు నీటి సరఫరా బంద్

**పెద్దపల్లి,జనవరి-07,(నినాదం న్యూస్)**
పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి పట్టణం, పెద్దపల్లి మండలం, శ్రీరాంపూర్ మండలం,ఓదెల మండలంలోని కొన్ని గ్రామాల లో మూడు రోజులపాటు త్రాగు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ.ఈ.మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి లోని శాంతి నగర్ వద్ద వేసిన పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు చేసేందుకు జనవరి 7 నుంచి జనవరి 9 వరకు త్రాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని,దీనివల్ల పెద్దపల్లి మున్సిపాలిటీ,పెద్దపల్లి శ్రీరాంపూర్ మండలాలు,ఓదెల మండలంలోని కొంత భాగానికి త్రాగునీటి సరఫరా ఆగిపోతుందని,ప్రజలు దీనిని గమనించాలని తెలిపారు.

## మానవత్వం మంట కలిసిన వేళ

### -అమ్మా నేనేమీ తప్పుచేసాను



**పెద్దపల్లి,జనవరి07(నినాదం న్యూస్):**
అమ్మా నేనేమీ తప్పు చేసానమ్మా.. నేను మూడు నెలల పసి గుడ్డును అనే కనికరం లేకుండా నన్ను వీధుల్లో పడేసి ఎలా వదిలించు కోవడానికి నీకు మనసేలా వచ్చిందమ్మా... వివ రాలలోకి వెళితే.మంగళవారం ఉద యం పసి గుడ్డు ను వదిలించుకో వడానికి జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్ లోగల రైలు పట్టాల సమీపంలో పడి వేసిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. రైలు పట్టాల వద్ద పడి ఉన్న పసికందు విషయాన్ని స్థానికులు రైల్వే సీ.ఐ.చైల్డ్ కోఆర్డినే టర్ ఉమాదేవి,కె.కనకరాజు కి తెలపడంతో ఆయన హుటా హుటన వెళ్లిన సిబ్బంది రైల్వే పట్టాల పక్కన పడి ఉన్న పసికందు ను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై దాడి

### -పెద్దపల్లిలో రాస్తారోకో



**పెద్దపల్లి,జనవరి 07 (నినాదం న్యూస్):**
బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడికి నిరసనగా పెద్దపల్లి లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు,పెద్దపల్లిలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ, అధికార మదంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీధి రౌడీల్లా రెచ్చిపోతున్నారని,నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతామన్నారు.సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిల్లి బిత్తిరి వేషాలు పనిచేయవన్నారు.పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్,ఒల్లె తిరుపతి, వేల్పుల రమేష్,పేజర్ల రాకేష్,ముంజ రాజేంద్రప్రసాద్,పడాల శ్రీధర్,గుడ్ల సతీష్,కుమార్,మామిడి ఉమేష్, ఆడెపు రమేష్,గాదాసి సతీష్, బొడ్డుపల్లి సంపత్,అంజి,బిజెపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధగమించాలి

**మంథని టౌన్ జనవరి 07 (నినాదం న్యూస్ ):**



మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియెట్ విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం టెలి మానస్' ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష సూచనల మేరకు విద్యార్థులకు టెలి మానస్ కౌన్సిలర్లు డా.ఓర్సు రాయలింగు, ఇనుములపల్లి జ్యోతి విద్యార్తులకు పరీక్షల పట్ల భయంపోగట్టడం,మానసిక ఒత్తిడిని జయించడం ఎలాగోచెప్పారు. విద్యార్థులను ఉద్దేశించి టెలి మానస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ రానున్న పరీక్షలలో భయాన్ని విడిచి ఆత్మస్థైర్యంతో ముందుకు ఎలా వెళ్ళాలి,మానసికఒత్తిడినిఎలాజయించాలి,పట్టుదలతో చదివితే విద్యార్థులు విజయంసాధిస్తారని,ఖచ్చితమైన ప్రణాళిక వేసుకొనిచదివితేతప్పకుండా పరీక్షలలో ఉత్తీర్ణులౌతారని తెలిపారు.విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండి అధ్యాపకులు చెప్పినపాఠ్యాంశాలనుఎప్పటికప్పుడు చదువుతూ,రాస్తూ ఉంటే తప్పకుండా పరీక్షలలో విజయం పొందుతారని కౌన్సిలర్ ఇనుములపల్లి జ్యోతి తెలిపారు.అలాగే కళాశాల ప్రధానాచార్యులు కోట ఉష మాట్లాడుతూ విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండి,చదువును శ్రద్ధగా చదివితే తప్పకుండా పాస్అవుతారని,విద్యార్థులు మనుసు పెట్టి పట్టుదలతో కష్టపడి చదివితే ఎటువంటి భయాలు లేకుండా ఉంటుందని అన్నారు.ఈకార్యక్రమంలోఅధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలందించాలి

- వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్ష
- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష




**పెద్దపల్లి,జనవరి07(నినాదం న్యూస్):**
జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగు లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు.మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం,ఎన్.సి.డి సర్వే, డయాగ్నొస్టిక్,హబ్,ఎం.ఎల్.హెచ్.పి పని తీరు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ,మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా పర్యవేక్షణ జరగాలని,ప్రసవానికి దగ్గరగా ఉన్న గర్భిణీ మహిళలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, గర్భిణీ మహిళలకు రెగ్యులర్ గా చెక్ అప్ సకాలంలో జరగాలని,ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం కావాలన్నారు.జిల్లాలో ఎన్.సి.డి సర్వే బాగా జరుగుతుందని,ఇప్పటి వరకు 92 శాతం సర్వే పూర్తయిందని, జనవరి నెలాఖరు వరకు మిగిలిన సర్వే పూర్తి చేసి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని,అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 5 గంటల 20 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆర్.బి.ఎస్.కే బృందాల ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు రెగ్యులర్ గా నిర్వహించాలని,ఎదుగుదలలో సమస్యలు,ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, పిల్లలకు ఉన్న సమస్యలు గుర్తించడంతో పాటు వాటికి చికిత్స అందించడం కూడా చాలా కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పని చేసే మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, ఎం.ఎల్.హెచ్.పి. మరింత మెరుగ్గా సేవలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

# రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వ లేకనే ధర్నాలు

- కేటీఆర్ మాటలకు చేతలకు పొంతన లేదు
- కేటీఆర్ విచారణకు హాజరై నిజాయితీ నిరూపించుకో
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి,జనవరి 07(నినాదం న్యూస్):**
రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు,ఆందోళనలు చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆరోపించారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్.కే.గార్డెన్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ లీడర్లు రొడ్లెక్కి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణమాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు.కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.నియోజకవర్గంలో రూ.239 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని,సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు.సన్న వడ్లకు రూ.59.20 కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని,కొద్ది రోజుల్లోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని అన్నారు.రైతులకు ఇలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సంక్షేమ పథకాలు చేపడుతుంటే 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ రైతులకు ఏం చేసిందని ఆయన నిలదీశారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారని,బిఆర్ఎస్ చేస్తున్న ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఈ రేస్ ఫార్ములా కేసులో కేటీఆర్ ప్రజలకు చెప్పేదొకటి చేతల్లో చేసేది మరొకటి గా ఉందన్నారు. ఒకవైపు విచారణ కు హాజరవుతా అవసరమైతే జైలుకు వెళ్తా అని ప్రగల్భాలు పలికిన కేటీఆర్ తిరిగి అరెస్టు భయంతో హైకోర్టులో క్వాట్ పిటీషన్ వేశారని అన్నారు.హైకోర్టు తాజాగా ఆయన పిటిషన్ కొట్టి వేసిందన్నారు.ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాలంటే ఏసీబీ విచారణకు హాజరు కావాలని విజయరమణ రావు హితవు పలికారు.చట్టం ఎవరికి చుట్టం కాదని, చట్టం తన పని తను చేసుకోపోతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప,మినూపల ప్రకాష్ రావు,పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య,భుతగడ్డ సంపత్,బండారి రామ్మూర్తి,సందనవేమీ రాజేందర్, తూముల సుభాష్,అశ్రాఫ్,సయ్యద మస్రత్,బొడ్డుపల్లి శ్రీనివాస్,కుమార్, గాజుల రాజమల్లు,సామ రాజేశ్వర్ రెడ్డి,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,శ్రీగిరి శ్రీనివాస్,అల్ల సుమన్ రెడ్డి,దుగ్యాల సంతోష్ రావు,సర్వర్,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,మార్కెట్ డైరెక్టర్లు,పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు హత్యను ఖండించిన టీ.పీ.ఎఫ్

- జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి
- జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ప్రభుత్వ హత్యే
- తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీపిఎఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్



**పెద్దపల్లి,జనవరి 07(నినాదం న్యూస్):**
దేశంలో నానాటికి పత్రిక స్వేచ్ఛ దిగజారుతున్నదని నిజాన్ని నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు,హత్యలు జరుగుతున్నాయని దీంట్లో భాగంగానే ముఖేష్ చంద్రకర్ హత్య జరిగిందని, తెలంగాణ ప్రజా ఫ్రంట్ కన్వీనర్ గుమ్మడి కొమురయ్య,గాండ్ల మల్లేష్ లు ఆరోపించారు.ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బస్తర్లో ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ బస్తర్ జంక్షన్ పేరిట యూట్యూబ్ ఛానల్ ద్వారా అక్కడి ఆదివాసి ప్రజలపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మారణకాండను, అభివృద్ధి పేరుతో రాష్ట్రంలోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న విధానాన్ని తన వార్తల ద్వారా సమాజానికి తెలియజేస్తున్నాడనే అక్కసుతో హత్య చేయించారని అన్నారు.ఆదివాసుల పైన దళితుల పైన,మైనార్టీల పైన మిషనరీలపైన జరుగుతున్న దాడులను వార్తల రూపంలో చూపిస్తున్నాడని,రూ.120 కోట్ల రహదారి నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసినందుకే అతన్ని ప్రభుత్వం హత్య చేసిందని,ఇందులో కుటుంబ సభ్యుల ప్రమేయం ఏమి లేదని,సదరు కాంట్రాక్టర్ అక్కడి బి.జె.పి. ప్రభుత్వమే ఈ హత్యకు బాధ్యత వహించాలన్నారు.గత ఏడాది ఫ్రాన్స్ కు చెందిన రిపోర్టర్ విత్అవుట్ బోర్డర్స్ సంస్థ విడుదల చేసిన వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ లో 180 దేశాలకు గాను భారతదేశం 159 స్థానంలో ఉన్నదని,పత్రికా స్వేచ్ఛ తీవ్ర ఆందోళనకరంగా ఉన్న 31 దేశాల్లో భారత్ కూడా ఉండడం,అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే భారత్ లో ఈ పరిస్థితులు ఇబ్బందికరమని ఆరోపించారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పత్రిక స్వేచ్ఛ కోసం ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూది హిందూ ఎడిటర్ రామ్,హక్కుల నాయకులు ప్రశాంత్ భూషన్ లు సుప్రీంకోర్టుకు వెళ్లిన విషయాన్ని మరవరాదని గుర్తు చేశారు.ప్రభుత్వ విధానాలు ప్రశ్నించినందుకు గతంలో కల్బుర్గి,గౌరీ లంకేష్ మొదలుకొని ఇప్పుడు చంద్రకర్ వరకు ఎందరో జర్నలిస్టులు అసువులు బాసారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గుజరాత్ మారణహోమం గురించి ప్రసారాలు చేసినందుకు బీబీసీ యాజమాన్యంపై ఐ.టి. దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసారని, ది హిందూ, ది వైర్, న్యూస్ క్లిక్ మీడియాలకు విదేశాల నుండి నిధులు వస్తున్నాయని తప్పులు కేసులతో అనేక ఆంక్షాలు విధించారని మండిపడ్డారు.ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పైన జరుగుతున్న దాడులను,హత్యలను అరికట్టాలని,జర్నలిస్టుల భద్రత కోసం కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావాలని,ఫ్రీలాన్స్ జర్నలిస్టు చంద్రకర్ హత్య కేసు నిందుతులను కఠినంగా శిక్షించాలని, మృతుడు కుటుంబానికి రూ.10 కోట్ల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పట్టణానికి రింగ్ రోడ్డు సౌకర్యం
- 24 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని జనవరి 7 (నినాదం న్యూస్):**
అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం మంథని లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి మంత్రి పర్యటించిచారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 24 కోట్ల 5 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 30 కోట్లతో రోడ్లు, డ్రైయిన్ నిర్మాణం చేపట్టామని నేడు పురపాలక కార్యాలయం, డంపింగ్ యార్డ్ నందు సేగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్ షెడ్, ఆఫీసు రూమ్ సెక్యూరిటీ రూమ్ ,టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జ్ పెద్దపల్లి, గోదావరిఖని, కాటారం నుండి మంథని పట్టణానికి వచ్చే రొడ్డు ప్రారంభంలో ఆర్చిలను 9 కోట్ల 20 లక్షలతో చేపట్టామని తెలిపారు. ఆర్టీసీ బస్సు డిపో శ్రీరామ్ నగర్ నుంచి మాత శిశువు హాస్పిటల్ , పోచమ్మ వాడ నుండి గోదావరిఖని క్రాస్ రోడ్ , లైన్ గడ్డ, గంగాపురి క్రాస్ రోడ్, గిట్ల రమణారెడ్డి విగ్రహం, కూచి రాజు పల్లి క్రాస్ రోడ్ వద్ద 6 కోట్ల 71 లక్షలతో సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సమీకృత వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణం, వివిధ వార్డులలో సిసి రోడ్లు, సైడ్ డ్రైయిన్ నిర్మాణ పనులను 8 కోట్ల 14 లక్షలతో మంజూరు చేసి పనులు ప్రారంభించామని అన్నారు. 6 నెలల కాలంలో మున్సిపల్ కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలని మంత్రి అధికారులకు సూచించారు. గత 10 సంవత్సరాలలో మంథని ప్రాంతం ఆశించిన అభివృద్ధి జరగలేదని, ముఖ్యమంత్రి సహచర మంత్రుల సహకారంతో మంథని నుంచి మంచిర్యాలను కనెక్ట్ చేస్తూ 140 కోట్లతో గోదావరి నదిపై బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని, అదే విధంగా మంథని పట్టణానికి రింగ్ రొడ్డు నిర్మాణం వల్ల పట్టణ విస్తరణ పెరుగుతుందన్నారు.మంథని పట్టణ విస్తరణ జరుగడం వల్ల దేశ విదేశాలలో ఇతర ప్రాంతాలలో స్థిర పడిన ప్రజలు సొంత గ్రామాలలో ఇండ్లు నిర్మించుకునేందుకు, ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్ల అభివృద్ధి ద్వారా వాణిజ్య సదుపాయాలు మెరుగవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతుల ప్రభుత్వా%శీ% అని అన్నారు. ప్రభుత్వ నుండి అనేక సంక్షేమ పథకాలు అందుకొని కూడా రోడ్లపై ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, పెట్టుబడి సహాయం, రైతులు వివరాలు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కేబుల్ ఛానల్ లో సామాజిక మీడియా ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. అనంతరం మంత్రి ఆలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ రాజయ్య , ఈ ఈ సంపత్ , ఏ. ఈ. మౌనిక , సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి మరమ్మతు పనుల పట్ల సంతృప్తి




**మంథని జనవరి 7 (నినాదం న్యూస్):**
మంథని పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతి పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంతృప్తి వ్యక్తం చేశారు.మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతిని పరిశీలించారు. ఆసుపత్రి మరమ్మత్తు పనుల కోసం కలెక్టరేట్ నిధుల నుంచి ఆసుపత్రికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారు. ఆ నిధులను వినియోగిస్తూ జిల్లా ఆసుపత్రిలో 3 వార్డులలో మరమ్మత్తు పనులు చేపట్టగా 2 వార్డులలో పనులు పూర్తి అయ్యాయని, 3వ వార్డులో పెయింటింగ్ పని జరుగుతుందని, 5 రోజులలో ఆ పనులు సైతం పూర్తి చేయాలని ఆయన అధికారులకు తెలిపారు. అనంతరం రామగిరి మండలం ప్రజా పరిషత్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ఉపాధి హామీ పథకానికి సంబంధించి ప్రతిరోజు ఎంతమంది లేబర్ వస్తున్నారు, గ్రామాలలోని నర్సరీలలో బ్యాక్ ఫీలింగ్ ఎంతవరకు పూర్తయింది, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతి సంబంధిత అంశాలను ఆరా తీసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఆయన వెంట మెడికల్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గణపతి, రామగిరి ఎంపీడీవో శైలజా రాణి, సుపరెండెంట్ ఉమేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిక పట్ల హర్షం



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 07, నినాదం న్యూస్ :**
నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంథని పట్టణానికి చెందిన పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నల్లమాచు ప్రభాకర్ ను ఎన్నుకున్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ రావు నియామక పత్రమును హైదరాబాదులోని కార్యాలయంలో అందజేశారు నియామకం పట్ల 8 ఇంక్లైన్ కాలనీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అనంతుల రాజు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వాసవి మాత ఆశీస్సులతో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## గిరిజనులకు దుప్పట్ల పంపిణీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 07 (నినాదం న్యూస్):**
కొమురం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ రేంజ్ లో గిరిజనులకు మంగళవారం అటవీ శాఖ అధికారులు దుప్పట్లు పంపిణీ చేశారు. సిర్పూర్ రేంజ్ పరిధిలోని పూసుగూడ, రావన్పల్లి, మేడిపల్లి గ్రామాల్లో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాగజ్నగర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సుశాంత్ సుఖ్ దేవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులతోనే మానవుల మనుగడ ముడిపడి ఉందని, అడవులకు నిప్పు పెట్టవద్దని, వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టవద్దన్నారు. వన్యప్రాణులతో కూడిన అడవులను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్, సెక్షన్ ఆఫీసర్లు వందన, తిరుపతి, మోహన్ రావు, మోతిలాల్, సుబాన్ గౌరి, బీట్ ఆఫీసర్లు వాచర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 07 (నినాదం న్యూస్) :**
ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అందించాలని కౌటాల ఇంచార్జ్ ఎంఈఓ జి. హనుమంతు అన్నారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి గావుడే హన్మంతు చేతుల మీదుగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్-2025 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణతో నాణ్యమైన బోధన అందిస్తూ, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. కౌటాల మండల విద్యాభివృద్ధికి మీ వంతు కృషి చేయాలనీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూనే హక్కుల కోసం పోరాడా లని ఆయన సూచించారు. ఒక సామాజిక స్పృహ కలిగిన సంఘముగా నూతన సంవత్సరంలో నవ ఉత్తేజంతో పనిచేయాలని కోరారు.రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల తిరుపతి, మండల అధ్యక్షులు మడావిపోచని, ప్రధాన కార్యదర్శి పెందుర్ అశోక్, ఉపాధ్యాయులు కొమురం అంతయ్య, ఆత్రం దేవయ్య, శ్యామ్ రావు, మడే రాములు, ఎర్మ జలపతి, సోయం సంతోష్, పోరెతే ప్రదీప్, నైతం ఆనంద్ రావు, మడావి రవీందర్ పాల్గొన్నారు.

# అడుగులు.. గుట్టలను వినియోగిస్తూ ఏకో టూరిజం అభివృద్ధి

- ఇండియా టూరిజం మ్యాపులో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం
- మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు
- ఎర్రుపాలెం మండలంలో పర్యటించి జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క





**ఖమ్మం, జనవరి7 (నినాదం న్యూస్):** ఇండియా టూరిజం మ్యాపులో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా పర్యాటకంగా మండలాన్ని అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు తయారు చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, చాలా సంవత్సరాల నుంచి జమలాపురం దేవాలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజలు ఆకాంక్షించారని, దీనిని దృష్టిలో ఉంచుకొని గతంలో జమలాపురం చెరువు ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసుకున్నామని, చెరువు కట్ట మీద రోడ్డు వెడల్పు చేసుకుని, గుట్ట మధ్య నుంచి రేమిడిచెర్ల వరకు రోడ్డు వేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే జమలాపురం చెరువు, పక్కన కాటేజ్ కోసం పర్యాటక శాఖచే ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. అటవీ శాఖ పరిధిలో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. అడవులను ధ్వంసం చేయకుండా, దానిని ఆస్వాదిస్తూ బతికేందుకు అవసరమైన కాటేజి అభివృద్ధి చేస్తే టూరిజం పెరుగు తుందని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఆదాయం మెరుగు అవుతుందని అన్నారు. టూరిజం అభివృద్ధి కావడం వల్ల ఇక్కడ వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. 6 నెలల్లో అటవీ పార్క్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. బుచ్చిరెడ్డి పాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఇద్రీనమ్మ చెరువు దగ్గర కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తూ, నాగార్జునసాగర్ నుంచి లింక్ చేసి అక్కడ ఎప్పుడూ నీళ్ళు ఉండే విధంగా, కాటేజ్, పార్క్, భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అంతర్జాలం ద్వారా ప్రచారం చేస్తే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఆహ్లాదకరంగా ఇక్కడ గడుపుతారని అన్నారు. గతంలో త్రాగునీటి సరఫరా పనులు చేసే సమయంలోనే ఐదు ఎకరాలు అధికంగా స్థలం సేకరించామని, ప్రస్తుతం ఆ స్థలం పార్క్ పర్యాటక ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. లక్ష్మీపురం నుంచి వచ్చే ప్రజలకు అక్కడ రింగ్ రోడ్డు మాదిరి ఉండేలా చేస్తున్నామని అన్నారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లాలో మారుమూల మండలం ఎర్రుపాలెం అని, ఇక్కడ అధికంగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు అడవి ఉంది కాబట్టి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఉద్యోగాలు, సంపద వస్తాయని అన్నారు. మన మండలానికి వచ్చే పర్యాటకులు అతిధులతో సమానమని, వారిని గౌరవంగా చూసుకుంటే మన ప్రాంతం అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, ఇక్కడికి వస్తే బాగా చూసుకుంటారు అనే పేరు రావాలని అన్నారు. మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి అని వీటిని మనం సంరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ డిజైన్ నుంచి తుది అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన వరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా, జమలా పురం ఆలయానికి వచ్చే భక్తులు ఆహ్లాదంగా గడిపేలా ఉపముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి చాలా రోజుల నుంచి అధికారులు పడిన శ్రమ ఫలితమని అన్నారు. ఖమ్మం నగరంలో వారానికి దాదాపు 5 వేల మంది ప్రజలు వెలుగు మట్ల అర్బన్ పార్క్ కు వచ్చి సరదాగా గడుపుతున్నారని అన్నారు. ప్రకృతిని కాపాడటం మన సంస్కృతిలో భాగమని, ప్రకృతితో కలిసి, మెలిసి అభివృద్ధి సాధించాలని అన్నారు. తొలత చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్ మాట్లాడుతూ,లి అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు అర్బన్ పార్క్ కార్యాచరణ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ పార్క్ ఉండే విధంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డివో మంజుల, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# నినాదం వార్త ప్రజా చర్చకు వేదికవుతోంది

- భవిష్యత్‌లో మరింతగా పత్రిక ఫరిడవిల్లాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని, జనవరి7 (నినాదం) :** నినాదం దినపత్రికలో వచ్చిన వార్తలు అధికారయంత్రాంగంలో కదలికతో పాటు, ప్రజల్లోనూ తీవ్ర చర్చను రేకెత్తిస్తున్నాయని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలో నినాదం దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండరును ఆయన ఆవిష్కరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రధాన పత్రికలను మరిపించే విధంగా నాన్యమైన వార్తలను పాఠకుల ముందుంచుతోందన్నారు. పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని సూచించారు. నినాదం పత్రికలో ఓ వార్త ప్రచురిస్తే దానిపై ప్రజలు చర్చించుకునే విధంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పత్రిక యజమాన్యానికి మంత్రి తన ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతన సంవత్సర శు భాకాంక్షలు సైతం తెలుపుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ ఇదే ఒరవడి కొనసాగించి మంచి కథనాలు అందించాలని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, నినాదం మంథని ఆర్సి ఇంచార్జి హరీష్ రాజిరెడ్డి,రిపోర్టర్ సద్వల్ తదితరులు పాల్గొన్నారు.




## మానవతప్పిదాల వల్లే
# రోడ్డు ప్రమాదాలు

- ప్రయాణికుల భద్రతే లక్ష్యం కావాలి
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- రోడ్డు భద్రత మాసోత్సవాల్లో
- జిల్లా రవాణాశాఖాధికారి శ్రీనివాస్

**(నినాదం బ్యూరో) :** ఓవర్ స్పీడ్, నిర్లక్ష్య డ్రైవింగ్ మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను జగిత్యాల ఆర్టీసీ, రవాణా శాఖ సంయుక్తంగా మంగళవారం జగిత్యాల కొత్త బస్టాండ్ లో డిపో మేనేజర్ సునీత అధ్యక్షతన నిర్వహించారు. డిటిఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరు కాగా , జగిత్యాల పట్టణ సీ ఐ వేణుగోపాల్, ఎంవిఐ లు రామారావు, అభిలాష్, ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, కవిత రెడ్డి, ఆర్టీసీ, రవాణా శాఖ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఉగ్రవాదం, భూకంపాల కంటే ప్రమాదమని వీటివల్లే మరణిస్తున్నారని అన్నారు. చిన్న నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడుతుందని, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని, ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా వాహనాలు నడుపాలన్నారు. ట్యాక్సీ, ఆటో, కార్లు, ఇతర పెద్ద వాహనాల డ్రైవర్లకు సూచించారు. దేశంలో ప్రమాదాలు 2 శాతం జరిగితే మృతులు ఎక్కువగా 11 శాతం ఉంటున్నారని, భద్రత నిజాజీవితంలో ముఖ్యమని పేర్కొన్నారు. మైనర్లు డ్రైవింగ్ లో ప్రమాదం జరిగితే 199ఏ ప్రకారం మైనర్, వాహనం రిజిస్ట్రేషన్ దారునికి శిక్ష పడుతుందని శ్రీనివాస్ తెలిపారు. 25 నుండి 30 ఏళ్ల యువత దేశానికి ముఖ్యమని చెబుతూ యువత ప్రమాదలా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.స్పీడులో ఏమరుపాటు పనికి రాధని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదలను నివారించవ చ్చున్నారు. ప్రయానికులను సురక్షితంగా గమ్యం చేర్చుతుందని ఆర్టీసీ సంస్థకు మంచి పేరుందని దాన్ని కాపాడుకోవాలని సూచించారు. జగిత్యాల పట్టణ సీఐ ఎస్. వేణుగోపాల్ మాట్లాడుతూ నిర్లక్ష్యం, దూకుడుతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని, తాగి డ్రైవింగ్ చేయరాదని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్, అర్సీ బుక్, ఇన్సూరెన్స్ కలిగి ఉంటే ప్రమాదం జరిగితే భీమా వర్తిస్తుందని చెబుతూ హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. భారత దేశంలో రోగాల ద్వారా కాకుండా రోడ్డు ప్రమాదలా వల్లనే ఎక్కువగా చనిపోతున్నారని సీఐ ఆందోళన వ్యక్తం చేశారు. జరిమానాలు కడుతున్నారు కానీ ట్రిపుల్ రైడ్, సెల్ ఫోన్ మాట్లాఫుతూ, లైసెన్స్ లేకుండా, రోడ్ సేఫ్టీ పాటించకుండా, మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారని పోలీస్ శాఖ ఉపేక్షించదని సీఐ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత మాట్లాడుతూ రోడ్డు ప్రమదాలు జరుగకుండా, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడుపాలన్నారు. మైనర్లకు వెహికిల్స్ ఇవ్వవద్దని పేరెంట్స్ కు ఆమె సూచించారు. హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించి డ్రైవింగ్ చేయాలన్నారు. డిపో మేనేజర్ సునీత కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఘనంగా సన్మానించారు.

# గేమ్ ఛేంజర్ నుంచి మరో సాంగ్ రిలీజ్




మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ గేమ్ ఛేంజర్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. దిగ్గజ దర్శకుడు శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి మెలోడి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. "అలికి పూసిన అరుగు మీద కలికి సుందరినై కూసుంటే పలకరించేదెవడి ఓ దొర. చిలక ముక్కు చిన్ని నా దొరా". అంటూ ఈ మెలోడి ఉండగా.. రామ్ చరణ్ అంజలిపై ఈ పాటను చిత్రీకరించినట్లు తెలుస్తుంది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. థమన్, ఎస్ రోషిని జేకెవీ కలిసి పాడారు. థమన్ సంగీతం అందించాడు. ఇప్పటికే జరగండి.. జరగండి, ధోప్, రా మచ్చా సాంగ్‌లతో దూసుకుపోతున్న ఈ చిత్రంకి మెలోడి జత కావడంతో సూపర్ హిట్ కాయం అంటున్నారు అభిమానులు.

# థాయ్‌లాండ్‌కు పయనమైన రజనీకాంత్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. కాగా మంగళవారం తలైవా థాయ్‌లాండ్‌కు పయనమయ్యాడు. ఈ సందర్భంగా చెన్నై ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు తలైవా. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని చెప్పాడు. అంతేకాదు నెక్ట్స్ షెడ్యూల్ జనవరి 13న మొదలు కానుందని.. ఈ షెడ్యూల్ జనవరి 28 వరకు కొనసాగుతుందన్నాడు. ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలోఅమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించినట్టు వార్తలు వచ్చాయని తెలిసిందే. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ఆంధ్రాకు సినిమాలంటే..
## తెలంగాణకు కల్లు, మటన్ అంటే ప్రాణం : దిల్‌రాజ్



టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ హీరోగా నటిస్తున్న చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను లాంచ్ చేయగా మంచి స్పందన వస్తోంది. ఈ ఈవెంట్‌లో దిల్ రాజు చేసిన కామెంట్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. తెలుగు రాష్ట్రాల్లో సినీ జనాలు సినిమాలను ఏ స్థాయిలో ఆదరిస్తారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రత్యేకించి తెలంగాణలో భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా టాలెంట్ ఉన్న ప్రతీ నటీనటులు, టెక్నీషియన్లకు ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారు. అయితే ఈవెంట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ.. 'మావోళ్లకు సినిమా కంటే.. మన దగ్గర సినిమాలు తక్కువ కాబట్టి మీ దగ్గర నుంచి రియాక్షన్ తక్కువ వస్తుందని మా డైరెక్టర్‌కు చెప్పా. ఆంధ్రాకు వెళ్తే సినిమాకు ఒక వైబ్ ఇస్తరు. మన దగ్గర అయితే తెల్ల కల్లు, మటన్‌కు వైబ్ ఇస్తమని (నవ్వుతూ)' అన్నారు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.



# ఈఫిల్ టవర్ ముందు అడివిశేష్

టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచి పోతుంది టైటిల్ రోల్ పోషించిన గూఢచారి. ఈ ఫ్రాంఛైజీలో జీ2 కూడా వస్తుందని తెలిసిందే. మేజర్ చిత్రానికి ఎడిటర్‌గా పనిచేసిన వినయ్ కుమార్ సిరిగినీడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా గన్స్ యాక్షన్ మూడ్‌లోకి దిగితే.. అంటూ ఇప్పటికే సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. తాజాగా ఈ చిత్ర టీంలోకి బేబిజాన్ నటి వామికా గబ్బి వచ్చేసింది. మిషన్‌లో భాగంగా సూట్‌లో ఉన్న అడివిశేష్, వామికా ఈఫిల్ టవర్ ముందు కనిపిస్తుండటం తాజా లుక్‌లో చూడొచ్చు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన జీ2 ఫస్ట్ లుక్ పోస్టర్‌తోపాటు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది. అడివి శేష్‌ను సీక్వెల్‌లో స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో చూపిపించబోతున్నట్టు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియోతో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు. జీ2 తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ విడుదల కానుంది.

# శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అర్జున్



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడిన బాలుడు శ్రీతేజ్‌ను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పరామర్శించారు. సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్‌కు చేరుకున్న బన్ని.. అక్కడ చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అల్లు అర్జున్‌తోపాటు తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు కూడా ఉన్నారు. కాగా, అల్లు అర్జున్ హాస్పిటల్ రావడంతో కిమ్స్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు.

# ఆ నోటీసులు అవాస్తవం
## ప్రకటన విడుదల చేసిన చంద్రముఖి నిర్మాణ సంస్థ



లేడీ సూపర్ స్టార్ నయనతారకు చెందిన డాక్యుమెంటరీ వివాదంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. చంద్రముఖి నిర్మాతలు నయన్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారంటూ నిన్నటి నుంచి తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'చంద్రముఖి' చిత్రంలోని కొన్ని సన్నివేశాలను వాడుకున్నందుకు నయన్ సహా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు రూ.5 కోట్లు చెల్లించాలంటూ లీగల్ నోటీసులు జారీ చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ వార్తలపై 'చంద్రముఖి' సినీ నిర్మాణ సంస్థ శివాజీ ప్రొడక్షన్స్ తాజాగా స్పందించింది. నయన్‌కు తాము ఎలాంటి నోటీసులూ ఇవ్వలేదని సదరు నిర్మాణ సంస్థ క్లారిటీ ఇచ్చింది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాలోని సన్నివేశాలను తమ పర్మిషన్ తీసుకొనే వినియోగించుకున్నారని స్పష్టం చేసింది. మొత్తం 17 సెకన్ల సన్నివేశాలను రౌడీ పిక్చర్స్ సంస్థ వాడుకోవచ్చని, దీనిపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ మేరకు గతేడాది నవంబర్‌లో జారీ చేసిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను మీడియాకు విడుదల చేసింది. ఈ ఎన్‌వోసీని మనోబాల విజయబాలన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.



# 'స్క్విడ్ గేమ్'లో స్టార్ హీరోలు
## వీడియో వైరల్

ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్క్విడ్ గేమ్'. ఈ కొరియన్ వెబ్‌సిరీస్ ఇప్పటికే రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హ్వాంగ్ డాగ్ హ్యూక్ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్‌లో డబ్బు కోసం సగటు మనిషి ఆడే నెత్తుటి ఆటను ఆసక్తికరంగా చూపించారు. ఆటలు ఆడేందుకు వచ్చిన 456 మందిని ఒక దీవికి తీసుకువెళ్లి అక్కడ చిన్నపిల్లలు ఆడుకునే రెడ్‌లైట్, గ్రీన్‌లైట్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహిస్తారు. అక్కడ వారంతా ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు అనే కథాంశం ఆధారంగా వచ్చిన ఈ సిరీస్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే, ఈ 'స్క్విడ్ గేమ్'లో ఇండియన్ సినీ స్టార్స్ పాల్గొంటే ఎలా ఉంటుంది..? ఈ ఆలోచనతోనే ఓ నెటిజన్ ఏఐ సాయంతో వీడియోను రూపొందించారు. స్టార్ నటులు జూనియర్ ఎన్టీఆర్, దళపతి విజయ్, రజినీకాంత్, కమల్‌హాసన్, చిరంజీవి, మోహన్‌లాల్, నాగార్జున, నాగచైతన్య, సూర్య, మహేశ్‌బాబు, ధనుష్, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్, ప్రభాస్, పవన్ కల్యాణ్, అజిత్, యష్, రామ్ చరణ్, దుల్కర్ సల్మాన్, రానా, హృతిక్ రోషణ్ తదితరులు 'స్క్విడ్ గేమ్' సిరీస్‌లోని ఆటగాళ్ల దుస్తుల్లో కనిపించారు. 'స్క్విడ్ గేమ్ ఇండియా' పేరుతో విడుదల చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741